
సాక్షి 24|7

మంచిర్యాల


గురువారం 24-8-2017



Further vide reference 2nd cited the Tahsildar Mancherial has enquired into the matter and verified the relevant revenue records and during the enquiry it is revealed that as per sethwer the total extent of the Survey No. 324 of Mancherial village is 117.04 Acers. Further it is to submit that, as per web land pahani the total extent of Sy.No.324 is 180-33 Acres and an excess extent Ac.70-29 Gts were erroneously entered in web land by Sri. K. Dattatri , the then Tahsildar,Mancherial, who has retired from service, hence necessary action has been initiated to remove the excess land of Ac.70-29 Gts including the land of 57.04 Acres which was recorded in the name of Sri. N. Laxman rao who is neither in possession over the land nor shown any valid title in support of the entry before the Revenue authorities.

తహసీల్దార్ దత్తాత్రి తప్పిదం కారణంగా వెబ్ పహాణిలో 57.04 ఎకరాల భూమి లక్ష్మణ్‌రావు పేరు మీద తప్పుగా నమోదైందని తెలుపుతూ కలెక్టర్‌కు నివేదిక ఇచ్చిన ఆర్డీవో లేఖ

రెవెన్యూ శాఖ
పిల్లిమొగ్గలు



that as per sethwer the total extent of the Survey No. 324 of Mancherial village is 117.04 Acers. Further it is to submit that, as per web land pahani the total extent of Sy.No.324 is 180-33 Acres and an excess extent Ac.70-29 Gts were erroneously entered in web land by Sri. K. Dattatri , the then Tahsildar,Mancherial, who has retired from service, hence necessary action has been initiated to remove the excess land of Ac.70-29 Gts including the land of 57.04 Acres which was recorded in the name of Sri. N. Laxman rao who is neither in possession over the land nor shown any valid title in support of the entry before the Revenue authorities.

Further it is also to submit that as per the instructions of Govt, purification of land records with reference to RSR has been taken up in all the Villages of Mancherial District and necessary corrections are being taken up by the Tahsildars from past (2) months and a part of purification process, the extent correction has already been made in Sy.No 324 of Mancherial Village and Mandal. Accordingly the erroneous entry in Sy.No 324 to an extent of 57.04 Acres recorded in the name of Nadipally Laxman rao has been verified and deleted from Web land records as the individual is not is possession over the said land and not claimed the said land by him.

- వెబ్ రికార్డుల్లో నడిపెల్లి లక్ష్మణ్‌రావు పేరిట 57.04 ఎకరాల భూమి చేరడంపై తడబాటు
- భూమి సేత్వార్‌లో 117.04 ఎకరాలుంటే.. వెబ్ పహాణిలో 180.33 ఎకరాలు ఉన్నట్లు స్పష్టీకరణ
- దత్తాత్రి తహసీల్దార్‌గా ఉన్నప్పుడు తప్పు జరిగిందని వివరణ
- 70.29 ఎకరాలను వెబ్ పహాణిల నుంచి తొలగిస్తున్నట్లు పేర్కొన్న ఆర్డీవో
- భూమిలేని చోట లక్ష్మణ్‌రావు పేరిట పహాణిలోకి ఎలా చేరిందనే ప్రశ్నించిన 'సాక్షి'
- తప్పు కప్పిపుచ్చుకునేందుకు వార్త తప్పంటూ కలెక్టర్‌కు నివేదిక

సాక్షి, మంచిర్యాల:

ఒక తప్పును కప్పిపుచ్చుకునేందుకు మరో తప్పు చేస్తారనేది నానుడి. మంచిర్యాల రెవెన్యూ అధికారుల తీరు దానికి అతికినట్లు సరిపోతుంది. మంచిర్యాల పట్టణంలో భూదందాలపై వస్తున్న వరుస కథనాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రెవెన్యూ యంత్రాంగం తమ తప్పేం లేదని చెప్పుకునేందుకు పిల్లిమొగ్గలు వేస్తోంది. ఆదిలాబాద్ జిల్లా పరిషత్ సమావేశంలో మంత్రి ఐకేరెడ్డి సాక్షిగా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ మంచిర్యాలలోని భూవివాదాల గురించి ప్రస్తావించారు. 'భూముల రికార్డులు పరిశీలిస్తుంటే ఒక వ్యక్తి పేరు మీద 57 ఎకరాలు ఉన్నట్లు తేలింది' అని ఆయన వ్యాఖ్యానించారు. దీనిపై 'సాక్షి' స్పందించి వాస్తవాలను వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేసింది. ఈ నేపథ్యంలో రెవెన్యూ గ్రామ పహాణిలో '324 అ' సర్వే నెంబర్ కింద 57.04 ఎకరాలు నడిపెల్లి లక్ష్మణ్‌రావు పేరు మీద 2012 నుంచి ఉన్నట్లు తేలింది. అదే విషయాన్ని 'సాక్షి' పాఠకులకు తెలియజేసింది. సర్వే నెంబర్ ప్రకారం భూమిలేని చోట 57.04 ఎకరాలు లక్ష్మణ్‌రావు పేరు మీదకి ఎలా వచ్చిందనే విషయాన్ని ప్రస్తావించింది.

324 సర్వే నెంబర్ లెక్కలివీ..!

వివాదాస్పదమైన 324 సర్వే నెంబర్‌లో 117.04 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ సర్వే నెంబర్‌లోని మొత్తం

- మిగతా 2లో▸

మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించండి..
సెల్ఫీ తీసి పంపండి



రసాయన పదార్థాలతో తయారు చేస్తున్న వినాయక విగ్రహాలు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ఈ వినాయక చవితికి మీ వీధిలో లేదా మీ ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించండి.మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి పంపండి.మీ పేరు, చిరునామా కూడా పంపండి.

ఎంపిక చేసిన ఫొటోలను ప్రచురిస్తాం

వాట్సాప్ చేయాల్సిన నంబర్:

99483 93391

సత్వర సేవలకు ఈ-లర్నింగ్

-8లో



మంచిర్యాల డిగ్రీ, పీజీ కళాశాల

కేయూ నుంచి ఎస్‌యూలోకి..

- మారనున్న డిగ్రీ, పీజీ కళాశాలల పరిధి..
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలులోకి..
- రాష్ట్ర ఉన్నత విద్యామండలి పచ్చజెండా
- విద్యార్థులకు తగ్గనున్న దూరభారం
- ఫలితాలు త్వరగా వెల్లడయ్యే అవకాశం
- మంచిర్యాల, కుమురం భీం జిల్లాలకు మేలు

మంచిర్యాలసిటీ: రాష్ట్ర ఉన్నత విద్యామండలి తీసుకున్న నిర్ణయంతో మంచిర్యాల, కుమురం భీం జిల్లాల పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలలు కరీంనగర్ జిల్లాలోని శాతావాహన యూనివర్సిటీ పరిధిలోకి రానున్నాయి. 2018–19 విద్యాసంవత్సరం నుంచి ఈ నిర్ణయం అమలులోకి రానుంది. సమస్యల పరిష్కారం కోసం ఇన్నాళ్లు వరంగల్‌లోని కాకతీయ

- మిగతా 2లో▸

ఫుడ్‌ఇన్‌స్పెక్టర్ ఇళ్లపై
ఏసీబీ సోదాలు

- వివరాలు మెయిన్‌లో..

- ఆదిలాబాద్, హైదరాబాద్, వరంగల్ జిల్లాల్లో తనిఖీలు
- పలు కీలక రిజిష్టరు స్వాధీనం



ఆదిలాబాద్ కార్యాలయంలో సోదాలు నిర్వహిస్తున్న అధికారులు

కేయూ నుంచి ఎస్‌యూలోకి..

▶మొదటిపేజీ తరువాయి

యూనివర్సిటీకి వెళ్లిన సహాయక ప్రొఫెసర్, విద్యార్థులకు దూరభారం తగ్గనుంది. డిగ్రీ, పీజీ పరీక్ష ఫలితాలు కూడా నెల వ్యవధిలో వెల్లడి కానున్నాయి. ఉన్నత విద్యామండలి తీసుకున్న తాజా నిర్ణయంతో మంచిర్యాల, కుమురంభీం జిల్లాల్లోని సుమారు 40వేల మంది విద్యార్థులకు మేలు జరగనుంది. కాకతీయ యూనివర్సిటీ ఇప్పటివరకు న్యాక్ ఏ గ్రేడ్ ఇస్తుండగా, శాతవాహన యూనివర్సిటీకి నేటికీ ఎలాంటి న్యాక్ గ్రేడ్ ఇవ్వలేదు. దీంతో దీని పరిధిలోకి వచ్చే డిగ్రీ కళాశాలల ప్రొఫెసర్‌లు, విద్యార్థులకు పరిశోధనలకు అవకాశం ఉండదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఆయా జిల్లాల్లోని కళాశాలలు.. విద్యార్థులు

మంచిర్యాల జిల్లాలో ఐదు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలున్నాయి. వీటిలో 1200మంది విద్యార్థులు చదువుతున్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఒక ప్రభుత్వ పీజీ కళాశాల ఉండగా, ఇందులో 80మంది విద్యార్థులున్నారు. ఇదే జిల్లాలో 26 ప్రైవేట్ డిగ్రీ, ఏడు పీజీ కళాశాలలుండగా, వీటిలో 32వేల మంది డిగ్రీ, 2,300 మంది పీజీ విద్యార్థులు చదువుతున్నారు. కుమురం భీం జిల్లాలో 10 ప్రైవేట్, ఒక ఎయిడెడ్ డిగ్రీ కళాశాల ఉండగా, వీటిలో 4,600 మంది చదువుతున్నారు.

అనుకూలతలు..

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఇప్పటివరకు పరీక్ష ఫలితాలు వెల్లడించేందుకు రెండు నుంచి మూడు నెలల సమయం పట్టగా.. ఇప్పుడు నెలలోపే ఫలితాలు వెల్లడయ్యే అవకాశముంది. తద్వారా విద్యార్థులు ఉన్నత విద్యకు వెళ్లడానికి ఇబ్బందులు తప్పనున్నాయి. రీ వాల్యేషన్, మెమోలో తప్పుల సవరణ, కాన్వకేషన్, మైగ్రేషన్ సర్టిఫికెట్ల కోసం కరీంనగర్‌లోని యూనివర్సిటీకి వెళ్లాల్సి ఉండగా విద్యార్థులకు దూరం తగ్గింది. డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఫలితాలు వచ్చిన కొద్ది రోజులకే సర్టిఫికెట్లు కూడా చేతికందనున్నాయి. సహాయక ప్రొఫెసర్ల వ్యక్తిగత పనులు, అపరిష్కృత సమస్యలు కూడా తొందరగా పూర్తి చేసుకోవడానికి అవకాశం ఉంది. కళాశాలల నిధులు, ప్రభుత్వ ఉత్తర్వులకు సంబంధించిన పనులు కూడా వేగవంతంగా పూర్తవుతాయి.

ప్రతికూలతలు..

కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో 16మంది పీహెచ్‌డీ ప్రొఫెసర్‌లు మాత్రమే ఉన్నారు. దీనికి అనుబంధంగా కొనసాగుతున్న గోదావరిఖని యూనివర్సిటీలో ఆరుగురే ఉన్నారు. కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో పీజీలో 12 గ్రూపులు మాత్రమే ఉన్నాయి. ఈ యూనివర్సిటీ పరిధిలో చదివిన విద్యార్థులు ఆశించిన మేరకు ఉన్నత చదువులకు గ్రూపులు లేకపోవడం కొంత ఇబ్బందికరమే. యూనివర్సిటీకి ఇప్పటివరకు న్యాక్ గ్రేడ్ లేదు. దీంతో పరిశోధనలకు అవకాశం ఉండదు. శాతవాహన యూనివర్సిటీ పరిధిలో కొత్తగా చేరిన డిగ్రీ కళాశాలల సహాయక ప్రొఫెసర్‌లు పరిశోధనలు చేయడానికి అవకాశాలు తక్కువ. అలాగే ఈ ప్రాంత విద్యార్థులు పీహెచ్‌డీ చేయాలంటే కూడా సరిపడా గైడ్‌లు లేరు. పరిశోధనలకు వెళ్లే ఈ ప్రాంత విద్యార్థులకు ఇబ్బందులుంటాయి. యూనివర్సిటీ పరిధిలో శిక్షణ, అవగాహన సదస్సులు నిర్వహించడానికి సరిపడా నిష్ణాతులైన సీనియర్ ప్రొఫెసర్‌ల లోటు స్పష్టంగా ఉంది.

మంచి నిర్ణయమే..



రాష్ట్ర ఉన్నత విద్యామండలి తీసుకున్న నిర్ణయం మంచిదే. విద్యార్థులు, ప్రొఫెసర్‌ల ఇబ్బందులు తొలగనున్నాయి. శాతవాహన యూనివర్సిటీలో మరిన్ని కొత్త కోర్సులు రావాలి. పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం, ఫలితాలు, సర్టిఫికెట్ల పంపిణీ లాంటి పనులు వేగవంతం కానున్నాయి. దీంతో విద్యార్థులకు మేలు జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రొఫెసర్‌లకు కూడా పనిభారం తగ్గనుంది.

– జైకిషన్ ఓజా, ప్రిన్సిపాల్, మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల

డీఐజీ ఆకస్మిక తనిఖీ

మందమర్రి(చెన్నూర్): వరంగల్ రేంజ్ డీఐజీ రవివర్మ బుధవారం మందమర్రి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లోని కేసులు, రికార్డులను పరిశీలించారు. స్టేషన్ ఆవరణలోని పచ్చదనాన్ని, హరితహారం సందర్భంగా నాటిన మొక్కల్ని చూసి సిబ్బందిని అభినందించారు. పోలీస్‌స్టేషన్ పనితీరు సైతం బాగుందని రవివర్మ ప్రశంసించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అలర్టుగా ఉండాలని సూచించారు. మంచిర్యాల రామగుండం కమిషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్, డీసీపీ జాన్‌వెస్లీ ఇన్‌చార్జి ఏసీపీ చెన్నయ్య, సీఐ రాంచందర్‌రావు, దేవాపూర్ ఎస్‌ఐ శ్రీకాంత్ ఆయన వెంట ఉన్నారు.



మందమర్రి పోలీస్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న డీఐజీ రవివర్మ

రెవెన్యూ శాఖ పిల్లిమొగ్గలు

▶మొదటిపేజీ తరువాయి

భూమిలో తొలుత 60 ఎకరాలను ఏసీసీకి, సుమారు 26 ఎకరాలను తొమ్మిది మందికి కేటాయించినట్లు రికార్డుల్లో ఉంది. ఇవి పోగా మిగిలిన 22.29 ఎకరాల నుంచి ఇటీవలే 10.25 ఎకరాల ఏసీసీ (ప్రస్తుత ఎంసీసీ)కి దారాదత్తం చేశారు. ఇవన్నీ పోగా ప్రస్తుతం అక్కడ 12.04 ఎకరాలు మాత్రమే మిగిలి ఉందని అధికారులు చెపుతున్నారు. దీనిలో కూడా కొంత భూమిని ఓ వ్యక్తి అనుభవిస్తున్నట్లుగా పహాణిలో ఉంది. ఈ పరిస్థితుల్లో 2003లోనే చనిపోయిన నడిపెల్లి లక్ష్మణ్‌రావు పేరిట 57 ఎకరాలు ఎలా వెబ్ పహాణిలోకి ఎక్కిందనే ప్రశ్నను లేవనెత్తుతూ ఈనెల 21న 'సాక్షి' కథనం ప్రచురించింది. ఈ వార్తతో రెవెన్యూ అధికారులు గత కొన్నేళ్లుగా మంచిర్యాలలో నడిపిన భూబాగోతాలన్నీ ఒక్కసారిగా తెరపైకి వచ్చాయి. 324 సర్వే నెంబర్‌లో జరిగిన తప్పుడు రిజిస్ట్రేషన్ల కారణంగా మంచిర్యాల మండలం తహసీల్దార్, వీఆర్‌ఓ కూడా గతంలో సస్పెండ్ అయ్యారు. తన తండ్రి పేరిట 57 ఎకరాలు రికార్డుల్లో చేరడానికి రెవెన్యూ సిబ్బందే కారణమని, వారిని సస్పెండ్ చేయాలని ఎమ్మెల్యే దివాకర్‌రావు కూడా డిమాండ్ చేస్తూ భూపరిపాలన శాఖ జాయింట్ కమిషనర్‌కు, కలెక్టర్‌కు లేఖలు కూడా పంపారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ కర్ణన్ 'సాక్షి' కథనంపై విచారణ చేయాలని ఆర్‌డీవో శ్యామలాదేవిని ఆదేశించగా, మంగళవారం ఆమె నివేదిక అందజేశారు. ఈ నివేదికలో మాన్యువల్ పహాణికి, వెబ్ పహాణికి మధ్య 70.29 ఎకరాలు తేడా ఉందని చెపుతూనే... పత్రికలో వచ్చిన కథనం తప్పని పేర్కొనడం గమనార్హం.

70.29ఎకరాలు అదనంగా చేరిందని..

'మంచిర్యాల గ్రామం పరిధిలోని సర్వే నెంబర్ 324లో సేత్వార్ రికార్డుల ప్రకారం 117.04 ఎకరాల భూమి ఉంది. వెబ్ లాండ్ పహాణి కింద 180.33 ఎకరాల భూమి ఉన్నట్లు నమోదైంది. 70.29 ఎకరాలను అప్పటి తహసీల్దార్ కె. దత్తాత్రి తప్పుగా వెబ్ రికార్డుల్లో నమోదు చేశారు. ఆయన ప్రస్తుతం పదవీ విరమణ పొందారు. ఎన్.లక్ష్మణ్‌రావు పేరిట ఉన్న 57.04 ఎకరాలతో పాటు అదనంగా రికార్డుల్లోకి ఎక్కిన మొత్తం 70.29 ఎకరాలను తొలగించేందుకు చర్యలు చేపట్టాం' అని ఆర్డీవో శ్యామలాదేవి కలెక్టర్ కర్ణన్‌కు సమర్పించిన నివేదికలో స్పష్టం చేశారు. 324 సర్వే నెంబర్‌లో నడిపెల్లి లక్ష్మణ్‌రావు పేరిట రికార్డయిన 57.04 ఎకరాలలో ఎవరూ లేనందున, ఆ స్థలం తమదని ఎవరూ క్లెయిమ్ చేసుకోనందున వెబ్ రికార్డుల నుంచి తొలగించినట్లు ఆర్డీవో పేర్కొన్నారు.

'సాక్షి' చెప్పింది కూడా అదే..!

రెవెన్యూ రికార్డుల్లో జరుగుతున్న అవకతవకలను 'సాక్షి' ఈనెల 21న ప్రచురితమైన కథనంలో ఎత్తి చూపింది. పంపకాలు, భూకబ్జాలు జరిగిపోగా 22 ఎకరాలు కూడా మిగలని 324 సర్వే నెంబర్‌లో లక్ష్మణ్‌రావు పేరిట 57 ఎకరాలు ఎలా నమోదయిందనే విషయాన్ని పాఠకులకు తెలిపింది. మంచిర్యాల తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్ అసైన్డ్ భూములను ఎకరాల కొద్దీ వెబ్ రికార్డుల్లోకి వేరే వ్యక్తుల పేర్ల మీద ఎక్కించి దొరికిపోయిన విషయాన్ని ఆధారాలతో సహా వివరించింది. నడిపెల్లి లక్ష్మణ్‌రావు పేరిట 57.04 ఎకరాల భూమిని కంప్యూటర్ ఆపరేటర్ ద్వారానో, రెవెన్యూ సిబ్బంది ద్వారానో రికార్డుల్లోకి ఎక్కిందేమోననే అనుమానాలను సైతం 'సాక్షి' వ్యక్తం చేసింది. పహాణిలో ఉన్న వాస్తవాలను ప్రజలకు చేరవేస్తే ఆర్డీవో తప్పుడు నివేదిక ఇవ్వడం వెనుక గల కారణమేమిటో తెలియదు. తమ రెవెన్యూ సిబ్బంది తప్పును కప్పి పుచ్చుకునే విధంగా నివేదికలు ఇవ్వడం శోచనీయం. కాగా వెబ్ పహాణి రికార్డుల్లో 324 సర్వే నెంబర్‌లో 187.33 ఎకరాల భూమి ఉన్నట్లు నమోదయిందని మంగళవారం మీడియాకు తెలిపిన ఆర్‌డీవో తన నివేదికలో 180.33గా పేర్కొనడం గమనార్హం. 9మందికి కేటాయించిన భూమిని కొందరు అక్రమ పద్ధతుల్లో కొనుగోలు చేసి, ప్లాట్లుగా చేసి విక్రయించినా అధికారులు పట్టించుకోలేదు. పహాణిలో ఉన్న పేర్ల మీద వాస్తవంగా భూములు లేకపోవడం 324 సర్వే నెంబర్‌లో స్పష్టంగా కనిపిస్తోంది.

మెనూ పాటించకుంటే చర్యలు

- ఉమ్మడి జిల్లా ఆర్‌సీవో వెంకటలక్ష్మి
- బాలికల గురుకుల పాఠశాల తనిఖీ

చెన్నూర్: విద్యార్థులకు మెనూ ప్రకారం వడ్డించాలని, మెనూ పాటించని వారిపై చర్యలు తప్పవని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలల ఉమ్మడి జిల్లా ఆర్‌సీవో డి.వెంకటలక్ష్మి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలు చెన్నూర్, మందమర్రిలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను ఎలా బోధిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్లిప్ టెస్ట్‌లు పెడుతున్నారా, హోంవర్క్ సక్రమంగా ఇస్తున్నారా అని అడిగారు. అనంతరం భోజనశాలను పరిశీలించారు. బుధవారం మెనూ ప్రకారం విద్యార్థులకు చికెన్ పెట్టాల్సి ఉండగా చికెన్ వండకపోవడంతో చెన్నూర్, మందమర్రి ప్రిన్సిపాల్స్ స్వరూపారాణి, శ్రీనివాస్, సూపరింటెండెంట్ కృష్ణమూర్తిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చికెన్ సరఫరా చేసే వ్యక్తి వద్ద ఈ రోజు చికెన్ అందుబాటులో లేదని గురువారం చికెన్ పెడుతామని వారు సమాధానం ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో మూడు డిగ్రీ కళాశాలలు, 22 పాఠశాలు ఉన్నాయని ఉన్నాయని తెలిపారు. ఏడుగురు మాత్రమే రెగ్యులర్ ప్రిన్సిపాల్స్ ఉండగా, 18 మంది ఇన్‌చార్జీలు ఉన్నారని పేర్కొన్నారు. రెగ్యులర్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు వచ్చేంత సమస్యలు పరిష్కారం కావన్నారు. ఈ విషయాన్ని శాఖ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. చెన్నూర్‌లో కొత్తగా ప్రారంభించిన గురకులంలో కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

మారథాన్ రన్‌లో పతకం..

చెన్నూర్: హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన మారథాన్ రన్‌లో చైతన్య కళాశాల ఇంటర్ విద్యార్థి అంజన్‌కుమార్ రజిత పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ నాగరాజు తెలిపారు. అతడిని బుధవారం అభినందించారు.



12 మంది ఎస్సైలు బదిలీ

మంచిర్యాలక్రైం: కరీంనగర్ రేంజ్ పరిధిలో పనిచేస్తున్న 12మంది ఎస్సైలను బదిలీ చేస్తూ రామగుండం పోలీస్ కమిషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌కు అటాచ్‌గా ఉన్న పర్ష రమేశ్‌ను మంచిర్యాల జిల్లా జైపూర్‌కు బదిలీ చేశారు. రామగుండం సీఎస్‌బీకి అటాచ్‌గా ఉన్న బి.ఓంకార్‌యాదవ్‌ను పొత్కపల్లికి, జైపూర్‌కు అటాచ్‌గా ఉన్న సంజీవ్‌ను రామగుండం ఎస్‌బీకి బదిలీ చేశారు. రామగుండం సీఆర్‌బీకి అటాచ్‌గా ఉన్న జానీపాషాను కాల్వ శ్రీరాంపూర్‌కు, కాల్వ శ్రీరాంపూర్‌లో పనిచేస్తున్న ఉమాసాగర్‌ను ఎస్‌బీ రామగుండంకు, కోటపల్లి పోలీస్‌స్టేషన్, రామగుండం సీసీఆర్‌బీకి అటాచ్‌గా ఉన్న వినోద్‌కుమార్‌ను మందమర్రి పీసీఆర్‌కు, రామగుండం కమిషనరేట్, కోటపల్లికి అటాచ్‌గా ఉన్న బి.వెంకన్నను కోటపల్లికి, జన్నారంలో పనిచేస్తున్న జి.ప్రసాద్‌ను రామగుండం కమిషనరేట్‌కు, నెన్నెల పోలీస్‌స్టేషన్‌కు అటాచ్‌గా ఉన్న ఎన్.రమేశ్‌ను జన్నారంనకు, మందమర్రి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న జి.వేణుగోపాల్‌రావును సీసీఆర్‌బీ రామగుండంకు, మందమర్రి పోలీస్‌స్టేషన్‌కు అటాచ్‌గా ఉన్న ప్రదీప్‌కుమార్‌కు రెగ్యులర్ బాధ్యతలు అప్పగించారు. చెన్నూర్ స్టేషన్‌కు అటాచ్‌గా ఉన్న బి.చందర్‌ను నెన్నెలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఏబీవీపీ జిల్లా మహిళా కన్వీనర్‌గా స్వప్న

మంచిర్యాలసిటీ: ఏబీవీపీ మహిళా విభాగం జిల్లా కన్వీనర్‌గా రామకృష్ణాపూర్‌కు చెందిన ఏనుక స్వప్న, కో కన్వీనర్‌గా సోమగూడెంకు చెందిన దొంతమల్ల లక్ష్మి నియమితులయ్యారు. బుధవారం బెల్లంపల్లిలో వారిని నియమించారు.

గెలుపు ఓటములు సహజం

మంచిర్యాలస్పోర్ట్స్: క్రీడాకారులకు పోటీల్లో గెలుపు, ఓటములు సహజమేనని మంచిర్యాల సీఐ సుధాకర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా స్థాయి అండర్ 14, 17 విభాగం ఫుట్‌బాల్ పోటీలను బాల, బాలికలకు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారిని ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసింది. కార్యక్రమంలో ఎంవీఐ వివేకానందరెడ్డి, డీవైఎస్‌వో శ్రీకాంత్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రాజయ్య, డీటీవో గంగారాం, ఫుట్‌బాల్ అసోషియేషన్ నాయకులు, వివిధ పాఠశాలలకు చెందిన పీఈటీలు పాల్గొన్నారు.

ఇబ్బందులు : ఫుట్‌బాల్ పోటీలకు అనుకూలంగా లేని మైదానంలో పోటీలు నిర్వహించడంతో క్రీడాకారులు ఇబ్బందులు పడ్డారు. మైదానంలో ఎత్తుపల్లాలు, గుంతలు క్రీడాకారులను ఇబ్బందులకు గురిచేశాయి. మైదానంలో ఇటీవల కురిసిన వర్షాలకు తడిగా మారిన నేలపైనే విద్యార్థులను కూర్చొబెట్టారు. పోటీల సమయంలో అంబులెన్స్, స్ట్రెచర్, వైద్య బృందం తప్పనిసరిగా ఉండాలి. అవేమీ ఏర్పాటు చేయలేదు తాగునీటి సౌకర్యం మైదానంలో ఒకే చోట మాత్రమే ఏర్పాటు చేశారు.



పోటీలను ప్రారంభిస్తున్న ఎంవీఐ వివేకానందరెడ్డి

పేగుబంధం తెగింది..

- రోడ్డు ప్రమాద మృతులకు కన్నీటి వీడ్కోలు
- తండోపతండాలుగా తరలివచ్చిన జనం
- నీమ్‌గూడ, అగుర్‌వాడ, ఝరిలో విషాదచాయలు



అంబారావు అంతిమయాత్ర



విలపిస్తున్న తిరుపతి భార్య భారతి, పక్కన ఇద్దరు కూతుళ్లు



న్యానేశ్వర్ మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లి, బంధువులు



విలపిస్తున్న అంబారావు అమ్మమ్మ తుర్పబాయి

పెద్దోడివై మమ్మల్ని సాకుతావనుకుంటే మాకంటే ముందే వెళ్లిపోయావా కొడుకా... గుండెలవిసేలా తల్లిదండ్రుల రోదన.. దేవుడా ఎంత ఘోరం చేశావురా.. ఉన్న ఒక్కగానొక్క ఆసరాను కూడా లాక్కున్నావా.. ఓ అమ్మమ్మ ఆవేదన.. తొందరగా తిరిగివస్తా... ప్రసాదం తీసుకవస్తా.. పిల్లల్ని బాగా చూసుకో అంటూ వెళ్లిన నీవు.. మమ్మల్ని ఎందుకు వదిలావయ్యా.. ఓ భార్య కన్నీటిఘోష.. వారిని ఓదార్చడం ఎవరితరమూ కాలేదు. కన్నవారు, కట్టుకున్నవారు, కుటుంబసభ్యులు, బంధువులు మృతదేహాలపై పడి బోరున విలపించిన తీరు చూపరులను కంట తడిపెట్టింది.

కెరమెరి(ఆసిఫాబాద్): మంగళవారం వాంకిడి మండలం బెండర గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాద మృతులకు బుధవారం మండలంలోని నీమ్‌గూడ, అగుర్‌వాడ, ఝరి గ్రామాల్లో అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు జరిగాయి. వేకువజామునే నీమ్‌గూడలో ఆదే తిరుపతి(22), మొహర్లే సంతోష్(18) మృతదేహాలను వారి పొలంలో ఖననం చేయగా, ఆగుర్‌వాడలో వెద్మ అంబారావు(25), మొహర్లే న్యానేశ్వర్(18) మృతదేహాలకు వారి పొలాల్లో అంత్యక్రియలు చేశారు. నీమ్‌గూడకు చెందిన ఇగరపు నవీన్(15) అంత్యక్రియలు మృతుని చిన్నాన గ్రామమైన ఆసిఫాబాద్ మండలం తుంపెల్లిలో జరిగాయి. లేండుగురే రమేశ్(14) అంత్యక్రియలు ఝరిలో చేశారు. మృతుల్లో తిరుపతి మినహా అందరూ అవివాహితులే కావడంతో మృతదేహాలను ఖననం చేశారు. నీమ్‌గూడ, ఆగుర్‌వాడ గ్రామాలు పక్కపక్కనే కావడంతో బంధువులు, స్నేహితులు భారీగా తరలివచ్చారు. కన్నవారు, కుటుంబీకుల రోదనలతో ఆ గ్రామాలు దద్దరిల్లాయి. కడసారి చూపుకోసం సమీప ప్రజలందరు తండోపతండాలుగా వీరి అంత్యక్రియలకు తరలివచ్చారు. ఇంత పెద్ద ప్రమాదం జరగడం, అందులో ఒకే మండలానికి చెందిన ఆరుగురు మృతి చెందడం ఇదే ప్రథమం!

మృతులంతా పేద కుటుంబాల వారే...

- మృతులంతా వ్యవసాయం, కూలి పనులు చేసుకునే పేద కుటుంబాలకు చెందిన వారే. రమేశ్ ఝరి ప్రాథమికోన్నత పాఠశాలల్లో 7వ తరగతి చదువుతుండగా మిగిలిన నలుగురు కూలీ పనులు చేసేవారు.
- నీమ్‌గూడకు చెందిన ఆదే విట్టు, పద్మబాకి నలుగురు సంతానం. అందులో ఇద్దరు అమ్మాయిలు కాగా, ఇద్దరు అబ్బాయిలు. వారిలో తిరుపతి(28) రెండోవాడు. ఈయనకు భార్య భారతి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ప్రస్తుతం భార్య గర్భవతి.
- మొహర్లే సంతోష్‌కు తండ్రి సాంబ, తల్లి లచ్చుంబాయి, అక్కాచెల్లెళ్లు గౌరుబాయి, విమలాబాయి, కమలాబాయి, తమ్ముడు తుకారాం ఉన్నారు.
- ఇగరపు పుల్లు, లింగమ్మలకు నలుగురు సంతానంలో ఇగరపు నవీన్ రెండోవాడు. ఇతనికి అక్క కల్యాణి, తమ్ముళ్లు నరేష్, నగేష్ ఉన్నారు.
- అగుర్‌వాడ గ్రామానికి చెందిన వెద్మ బొజ్జు, జంగుబాయిల సంతానం అంబారావు. తల్లి మృతి చెందడంతో తండ్రి మరో వివాహం చేసుకున్నాడు. దీంతో అంబారావు అమ్మమ్మ తుర్పబాయి వద్ద ఉంటున్నాడు.
- మోహర్లే ఆబాజీ, సుగుణబాయి దంపతుల ఆరుగురు సంతానంలో న్యానేశ్వర్ నాలుగోవాడు. ఇతనికి అక్కలు ప్రేమల, నిర్మల, కవిత, చెల్లి అరుణ, తమ్ముడు దేవేందర్ తమ్ముడు ఉన్నారు.
- ఝరికి చెందిన రమేశ్ అదే గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుకుంటున్నాడు. ఇతనికి తల్లిదండ్రులు శారద, బాపు, అక్క మాలన్ ఉన్నారు.

ఓదార్పు కరువు..

భారీ ప్రమాదం.. గుండెలు పిండే విషాదం.. పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబసభ్యులకు ప్రజాప్రతినిధులు, అధికారుల నుంచి కనీస ఓదార్పు కరువైంది. ఒకే సంఘటనలో పేద కుటుంబాలకు చెందిన ఆరుగురు మృతి చెందితే ప్రజాప్రతినిధులు, అధికారులు తగు రీతిలో స్పందించలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వం తరఫున ఆదుకుంటామన్న హామీ కూడా అందలేదు. మృతుల కుటుంబాలను వారి గ్రామాల్లో జెడ్పీటీసీ అబ్దుల్‌కలాం, టీఆర్‌ఎస్ నాయకుడు ఉత్తంనాయక్ మినహా ఎవ్వరూ పరామర్శించకపోవడం గమనార్హం.

అసలేం జరిగింది..?

మండలంలోని సాంగ్వి గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ చంద్రయ్య, నీమ్‌గూడకు చెందిన ఆదే తిరుపతి బడగ రోజు భవానీదేవి వద్దకి వెళ్లాలని ముందే నిర్ణయించుకున్నారు. మంగళవారం తిరుపతి తన ఇంటికి చంద్రయ్యను పిలిపించుకుని ఇంట్లోనే విందు చేసుకున్నారు. అదే గ్రామానికి చెందిన సంతోష్, మరో నలుగురితోపాటు ఆగుర్‌వాడకు చెందిన న్యానేశ్వర్, అంబారావులను ఆటోలో ఎక్కించుకుని ఉదయం 9.30 గంటలకు బయలుదేరారు. కెరమెరి మీదుగా ఝరికి వచ్చారు. అక్కడున్న తిరుపతి అల్లుడు రమేశ్, రవీందర్‌ను ఎక్కించుకున్నారు. అప్పటికే వారిద్దరు వేరే ఆటోలో ఉంటే తన ఆటోలో ఎక్కించుకుని బయలుదేరారు. భవానీమాతను దర్శించుకుని అక్కడినుంచి కాగజ్‌నగర్‌కు వెళ్లి సినిమా చూసి వద్దామని వారంతా బయలుదేరారు. బెండార క్రాస్ రోడ్డు వద్ద ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేసేందుకు ఆటోను కాస్త పక్కకు తీసుకోగా ఎదురుగా వేగంగా వచ్చి లారీ ఢీకొట్టడంతో ఆరుగురు మృతి చెందారు.

నవీన్‌ను పిలిచిన మృత్యువు

నీమ్‌గూడకు చెందిన ఇగరపు నవీన్ ఉదయం సుర్దాపూర్ వరకు కాలినడకన వచ్చాడు. సుర్దాపూర్ మెయిన్ రోడ్డుకు రాగానే నేరుగా భవానీమాత ఆలయానికి వెళ్లే జీపు దొరికింది. ఆ జీపులోనే ఆలయానికి చేరుకున్నాడు. అక్కడే నీమ్‌గూడ, ఆగుర్‌వాడ నుంచి వెళ్లిన మిత్రులు కలిశారు. నవీన్‌ను కూడా తమ ఆటోలోనే రావాలని వారు కోరారు. దీంతో నవీన్ ఆటోలో వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.

రిపోర్టులు సమర్పిస్తే ఆర్థిక సహాయం..

పోలీసులు, వైద్యాధికారుల ద్వారా వచ్చిన రిపోర్టులు తహసీల్దార్ రాజేశ్వరికి సమర్పిస్తే అర్హతను బట్టి మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందిస్తామని జాయింట్ కలెక్టర్ అశోక్ అన్నారు. మండలంలోని కేస్లాగూడలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన వచ్చారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించే విషయమైన 'సాక్షి' జాయింట్ కలెక్టర్ వద్ద ప్రస్తావించింది. దీంతో ఆయన పై విధంగా స్పందించారు. సంఘటన జరిగినప్పుడు వాంకిడి తహసీల్దార్ వెంటనే అక్కడికి వెళ్లారన్నారు. తర్వాత కూడా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూనే ఉన్నామన్నారు.

చెరువులో పడి మహిళ మృతి



మృతిచెందిన వసంత

సారంగాపూర్(నిర్మల్): మతిస్థిమితం లేని మహిళ చెరువులో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని జామ్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కరిపె వసంత(38) కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయింది. గతంలోనూ పలుమార్లు ఇంటినుంచి బయటకు వెళ్లి ఎక్కడో ఓ చోట ఉండేదని ఆమె భర్త శంకర్ తెలిపారు. ఈక్రమంలో మంగళవారం సైతం బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ కోసం వెదుకుతుండగా నాగమ్మ చెరువు సమీపంలో వసంత చెప్పులు కనిపించాయి. దీంతో చెరువులో గాలింపు చేపట్టగా ఆమె మృతదేహం బయటపడింది. మృతురాలికి ఐదేళ్ల కూతురు వైభవ ఉంది. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీందర్ తెలిపారు.

కుంటలో మునిగి ఇద్దరు బాలురు మృతి

బోథ్: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం సాకెర గ్రామానికి చెందిన ఇద్దరు బాలురు కుంటలో మునిగి మృతి చెందారు. గ్రామానికి చెందిన జాధవ్ చంపక్–అనసూయల కుమారుడు ధర్మేందర్ (14), జాధవ్ దేవిదాస్–జయశ్రీల కుమారుడు హరికృష్ణ (13)లు వారి స్నేహితుడు సురేశ్‌తో కలిసి టివిటి గ్రామ సమీపంలోకి బుధవారం మేకలను మేపేందుకు వెళ్లారు. అక్కడే ఉన్న కుంటలోకి స్నానం చేసేందుకు దిగారు. లోతు ఎక్కువగా ఉండడంతో సురేశ్ బయటకు రాగా, లోతు తెలియని ధర్మేందర్, హరికృష్ణ అందులో మునిగి ఊపిరాడక మృతిచెందారు. గ్రామస్తులు మృతదేహాలను వెలికితీశారు. దీంతో మృతుల కుటుంబసభ్యులు రోదనలు మిన్నంటాయి.



మృతులు ధర్మేందర్, హరికృష్ణ

ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై బుక శ్రీనివాస్ తెలిపారు.

డయేరియాతో బాలిక మృతి

ఇంద్రవెల్లి(ఖానాపూర్): మండలంలోని దస్నాపూర్ గ్రామపంచాయతీ పరిధి ధర్మగూడ గ్రామానికి చెందిన మడావి శ్రీదేవి(16) డయేరియాతో బుధవారం మృతి చెందింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం.. మంగళవారం అర్ధరాత్రి రెండు సార్లు వాంతులు, విరేచనలు అయ్యాయి. చికిత్స నిమిత్తం ధర్మగూడ నుంచి పిట్టబొంగారం వరకు ఎడ్ల బండి సాయంతో తీసుకొచ్చి అక్కడి నుంచి 108లో రిమ్స్‌కు తరలించేందుకు యత్నిస్తుండగా మృతి చెందినట్లు పేర్కొన్నారు.

కోడలు ఆత్మహత్యకు కారణమైన అత్తకు జైలు

బెల్లంపల్లి: కోడలు ఆత్మహత్య చేసుకోవడానికి కారకురాలైన అత్తకు న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. బెల్లంపల్లి రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్ కథనం ప్రకారం.. బెల్లంపల్లి మండలం తాళ్లగురిజాల గ్రామానికి చెందిన రంగు రాజశేఖర్‌తో ఉమ (24)కు వివాహం జరిగింది. పెళ్లైన తర్వాత ఉమను అదనపు కట్నం తీసుకురావాలని అత్త శ్యామల వేధించేది. ఆ పోరు భరించలేక ఉమ 2010 సంవత్సరంలో అత్తారింట్లో ఒంటిపై కిరోసిన్ పోసుకుని బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను కోర్టుకు పంపారు. ఏడేళ్లకు కోర్టులో కేసు విచారణకు రాగా అత్త శ్యామల పెట్టిన వేధింపులతోనే కోడలు ఉమ ఆత్మహత్య చేసుకున్నట్లు పీపీ శ్యాంరావు సాక్ష్యులను ప్రవేశపెట్టి నేరం రుజువు చేశారు. ఈమేరకు నిందితురాలు శ్యామలకు పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ ఆసిఫాబాద్ ఫాస్ట్ ట్రాక్ (సెషన్)కోర్టు న్యాయమూర్తి తీర్పు చెప్పినట్లు సీఐ తెలిపారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దేశ పశ్చిమ తీరం వెంబడి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం

ఆదిలాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

35.2°/23.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.7	28.5
కోల్‌కతా	31.8	26.8
బెంగళూరు	28.6	20.6
ముంబై	31.6	26.4
చెన్నై	35.9	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	36.9/28.4	శ్రీకాకుళం	34.4/25.5
అనంతపురం	35.4/24.2	విజయనగరం	34.4/25.5
చిత్తూరు	35.3/26.0	విజయవాడ	34.3/25.2
తిరుపతి	35.3/26.0	ఖమ్మం	34.2/21.6
కడప	35.2/27.5	వరంగల్	32.9/25.0
గుంటూరు	35.2/23.8	విశాఖపట్నం	32.7/26.5
కర్నూలు	35.1/25.0	హైదరాబాద్	32.7/23.8
ఏలూరు	34.8/26.3	రంగారెడ్డి	32.7/23.8
రాజమండ్రి	34.8/26.3	మహబూబ్‌నగర్	32.7/23.0
తాడేపల్లిగూడెం	34.8/26.3	కరీంనగర్	31.8/25.6
ఒంగోలు	34.7/26.1	మెదక్	31.4/21.2
కాకినాడ	34.6/26.0	నిజామాబాద్	30.5/23.8
నల్లగొండ	34.5/24.0	ఆదిలాబాద్	29.8/22.1

బుల్లితెర www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బొమ్మ బొట బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

తిరుమల సమాచారం

తిరుమలలో బు'దవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాం.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :


గదుల వివరాలు:

ఉచిత గదులు	–	3 ఖాళీ ఉన్నాం
రూ.50 గదులు	–	7 ఖాళీ ఉన్నాం
రూ.100 గదులు	–	15 ఖాళీ ఉన్నాం
రూ.500 గదులు	–	5 ఖాళీ ఉన్నాం

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	250 ఖాళీ ఉన్నాం
వసంతోత్సవం	–	150 ఖాళీ ఉన్నాం
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	200 ఖాళీ ఉన్నాం

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ



బాసర ఆలయ సమాచారం

బాసర: అన్నదానం.. రోజూ 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు, దర్శనవేళలు:

ఉదయం: 4గంటలకు ఆలయ ద్వారం తెరుచుట, 4.05 నుంచి 4.15 వరకు మేలుకొల్పు (గర్బాలయం శుభ్రంచేయడం), అభిషేకపూజ సామగ్రి, వాయిద్యాములతో గర్భలాయంలోనికి తీసుకరావడం, 4.15కు భక్తులకు అమ్మవారి ముఖమండప ప్రవేశం, 4.30కు అభిషేకం, తదుపరి అమ్మవారి మూలవిగ్రహదర్శనం, జలప్రాక్షణ, 6.30కు అమ్మవారికి ప్రాతఃకాల మహాహారతి, 7.30 నుంచి ఆర్జిత సేవలు.

మధ్యాహ్నం: 12.05 నుంచి 12.30 వరకు అమ్మవారికి నైవేద్య ఆరాధన, ఒంటిగంటకు ద్వార బంధనం, 2కు ద్వారం తెరుచుట, 2నుంచి సాయంత్రం 6వరకు సర్వదర్శనం, ఆర్జితసేవలు, 6.30కు అమ్మవారి ప్రదోశకాల పూజ నిర్వహించబడును.

రాత్రి: 7.05 నుంచి 7.25 వరకు అమ్మవారికి పూజలు... 7.30కు మహాహారతి, మంత్రపుష్పం, వేదస్వస్తి, 8.20కు అమ్మవారికి ఏకాంత సేవపూజ, 8.30కు ద్వారబంధనం.

ఫోన్ నంబర్లు

గదుల విచారణ	08752 255550
ఈవో	94910 00656
సూపరింటెండెంట్	94411 29737
వైశ్యసత్రం	08752 255521
బ్రాహ్మణసత్రం	08752 255522



Padi-Panta



జున్నుపాలతో దూడలకు ఆరోగ్యం

కోటపల్లి (చెన్నూర్): పశు పోషకులు దూడల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలి. పుట్టాక 3 నుంచి 5రోజుల వరకు తాగే పాలను జున్నుపాలు అంటారు. లేగ దూడలకు వ్యాధి నిరోధకశక్తి అధికంగా లభిస్తుంది. దూడల పోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కోటపల్లి మండల పశువైద్యాధికారి పవన్‌కుమార్ వివరించారు.



ముర్రుపాలు..

వీటిలో మాంసకృత్తులు మాములు పాలలోకంటే ఏడు రెట్లు ఘన పదార్థాలు రెండు రెట్లు అధికం

- జున్నుపాలు తాగించడంతో సాధారణంగా వైరల్ బ్యాక్టీరియల్, పరాన్నజీవుల నుంచి రక్షణ లభిస్తుంది.
- చిన్న పేగుల్లోని సూక్ష్మజీవులను నశింపజేస్తుంది. అధిక విరేచనాలు, డీ హైడ్రేషన్ నుంచి కాపాడతాయి. పుష్కలంగా జున్నుపాలు తాగిన దూడలు అరోగ్యంగా ఉండి త్వరగా పెరుగుతాయి.
- జున్నుపాల లోపం వల్ల వివిధ వ్యాధులకు గురై బక్కిచిక్కి, పారుకుని మరణిస్తాయి. అప్పుడే పుట్టిన దూడల్లోని పేగులు జున్నుపాలను బాగా జీర్ణించుకునే శక్తి కలిగి పోషకాలు రక్తంలోకి వేంటనే చేరతాయి.

అరగంటలోనే పట్టించాలి..

- దూడ పుట్టిన ఆరగంటలోపు ముర్రుపాలు లేగ దూడకు తాగిస్తే ఆత్యధికంగా 8గంటల తర్వాత 40శాతం, 20గంటల తర్వాత 12శాతం, 36 గంటల తర్వాత అతి తక్కువ పీల్చుకునే శక్తి ఉంటుంది.
- దూడ పుట్టిన ఆరగంట నుంచి ఐదు గంటల లోపు జున్ను పాలను శ్రద్ధగా తాగిస్తే శరీరానికి ఉపయోగపడతాయి. దూడ శరీరం బరువులో 10శాతం రోజుకు 3సార్లు జున్ను పాలు అందించాలి. అంటే రోజుకు రెండు నుంచి రెండున్నర లీటర్ల వరకు జున్నుపాలు అందించాలి.

ఉపయోగాలు..

దూడలకు విరేచనకారిగా పనిచేస్తూ దూడల పేగుల్లో మలిన పదార్థాలను(మ్యూకొనియం) విసర్జింపజేసి హృదయ స్పందనలను వేగిరపరిచి జీర్ణకోశ వ్యవస్థను సక్రమంగా ఉంచడంలో తోడ్పడుతాయి.

అపోహలు..

ఈనిన పాడిపశువులు మాయ(ప్లాసెంటా) వేయలేదని జున్నుపాలు అజీర్తి, వాతం, మలబద్ధకం కలిగిస్తాయనే దురభిప్రాయం రైతుల్లో ఉంది. రైతులు జున్నుపాలు తాగించేందుకు వెనకాడుతారు. మాయ వేయని సందర్భంలో సైతం పశువు పొదుగును శుభ్రం చేసి దూడకు జున్నుపాలు తాగించాలి.

వర్షాలతో ఆందోళన చెందవద్దు

- డీఏవో గంగారాం

నిర్మల్‌టౌన్: మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డీఏవో గంగారాం తెలిపారు. పత్తి, మొక్కజొన్న, వరి, అపరాలు వంటి పంటలకు మేలు జరిగినప్పటికీ, అక్కడక్కడా ముఖ్యంగా బరువైన నేలల్లో పత్తి వడలిపోతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. తేమ శాతం ఎక్కువగా ఉండి గాలి ప్రసరణ లేకపోవడం, పోషకాల లభ్యత కొరవడటం వల్లే తాత్కాలికంగా పత్తి వడలినట్లు కనిపిస్తోందని పేర్కొన్నారు. వర్షాలు తగ్గగానే నేల ఆరిన వెంటనే తిరిగి మాములు స్థితికి వస్తుందని, దీన్ని తెగులుగా భావించి రైతులు ఆందోళన చెంది వివిధ రకాల మందులను పిచికారీ చేయవద్దని కోరారు. తేమ నేలకు సంబంధించిన సమస్య కాబట్టి ఎండ వచ్చేవరకు ఆగితే సరిపోతుందని పేర్కొన్నారు. మొక్క బలహీన పడకుండా ఉండేందుకు లీటర్ నీటికి 10 గ్రాముల 19:19:19, 3 గ్రాముల అగ్రోమీన్ మాక్స్, 1 గ్రాము కర్బొండిజిమ్ కలిపి మొక్కలపై పిచికారీ చేయాలని కోరారు. అక్కడక్కడా పత్తి మొక్కలు వడలినట్ల కనిపిస్తే లీటరు నీటికి ఒక గ్రాము కర్బొండిజిమ్ కలిపి మొక్క మొదట్లో పోస్తే సరిపోతుందని తెలిపారు.




చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	120	140

భవిష్యం

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు



హలో సాక్షి..

మంచిర్యాల టౌన్(ఆర్సీ)	9010204423
మంచిర్యాల సిటీ	9603505050
మంచిర్యాల క్రైం	7396097175
మంచిర్యాల అర్బన్	9866342353
మంచిర్యాల అగ్రికల్చర్	9985600781
హాజీపూర్	9849248188
శ్రీరాంపూర్	9063117769
నస్పూర్	9177778751
లక్సెట్టిపేట	9849954456
దండేపల్లి	9963306884
జన్నారం	9492132722

మున్సిపల్‌లో నీటి కష్టాలు

- 15 రోజులుగా నిలిచిన నీటి సరఫరా
- గౌతమినగర్‌లో ఎండిన బోర్లు

మంచిర్యాలటౌన్: గ్రేడ్ 1 మున్సిపాలిటీగా పేరుపొంది, ప్రస్తుతం జిల్లా కేంద్రంగా మారిన మంచిర్యాల పురపాలక సంఘంలోని ప్రజలకు గుక్కెడు తాగునీరు అందడం లేదు. తలాపునే గోదావరి ఉన్నా, ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి నిల్వ పెరిగినా, వర్షాలు కురుస్తున్నా ప్రజలకు తాగునీటిని అందించలేక పోతున్నారు. వారం పది రోజులకు ఒకసారి పైపులు ఏదో ఒకచోట పగిలి పోవడంతో రెండు మూడు రోజులకు ఒక్కసారి కూడా నీటి సరఫరాను అందించలేక పోతున్నారు. ప్రస్తుతం మిషన్ భగీరథ పనులు జరుగుతుండగా, పైప్‌లైన్ వేసేందుకు రోడ్డు పక్కన తవ్వకాలు జరుపుతున్నారు. ఇదే సమయంలో మంచిర్యాల మున్సిపాలిటీకి తాగునీటిని అందించే పైప్‌లైన్ పైపులు పగిలిపోయాయి. వీటిని సరిచేసేందుకు సరిపడా సిబ్బంది లేక, ఉన్న సిబ్బందితో పనులను రోజుల తరబడి చేయిస్తున్నారు. దీంతో పట్టణ ప్రజలకు గత 15 రోజులుగా తాగునీరు అందడం లేదు. కనీసం తాగునీరు అందని ప్రాంతాలకు తాత్కాలికంగా నీటిని అందించాల్సిన అధికారులు, పాలకవర్గం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఫలితంగా పట్టణంలోని పలు కాలనీ ప్రజలు తాగునీటి కోసం వాటర్ ట్యాంక్ ఏరియాకు క్యాన్లను తీసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

పనికిరాని 24 గంటల నీటిపథకం

24 గంటలు తాగునీటిని అందించేందుకు హాజీపూర్ మండలంలోని గుడిపేట్ ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద రూ. 29.5 కోట్లతో తాగునీటి పథకం నిర్మించారు. ఈ పథకంను ప్రజారోగ్యశాఖ చేపట్టి పూర్తిచేసినా, మున్సిపాలిటీకి అప్పగించడంలో చేసిన ఆలస్యం, పథకం పైప్‌లైన్ల నిర్మాణంలో నాణ్యత లేకుండా వేసిన పైప్‌లు లీకేజీతో తాగునీటి సరఫరాకు గత ఏడాదిన్నరగా తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. నిత్యం ఏదో ఒక చోట పైప్‌లైన్ పగిలిపోవడం, తాగునీరు కలుషితం కావడం, మరమ్మతుల కోసం నీటి సరఫరాను నిలిపివేయడం వల్ల పట్టణంలోని 6 వార్డుల్లోని ప్రజలకు నాలుగైదు రోజులకు ఒకసారి తాగునీరు అందుతోంది. 15 రోజులుగా కాలేజీరోడ్డులోని వాటర్ ట్యాంక్ ఏరియా పరిధిలోని రాంనగర్, గర్మిళ్ల, ఎన్టీఆర్‌నగర్, గర్మిళ్ల, హైటెక్ సిటీ కాలనీలోని వాటర్ ట్యాంక్ ఏరియా పరిధిలోని ఏసీసీ, హైటెక్‌సిటీ కాలనీ, గొల్లవాడ, మారుతీనగర్, గౌతమినగర్, లక్ష్మీనగర్ కాలనీ వాసులకు తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. మిషన్ భగీరథ పనులు చేస్తుండగా ముల్కల్ల వద్ద కాలేజీరోడ్డు, హైటెక్‌సిటీ కాలనీ వాటర్‌ట్యాంకులకు నీటిని సరఫరా చేసే పైప్‌లైన్ ఈ నెల 8న పగిలిపోయింది. మరమ్మతు పనులను చేయడంలో అధికారులు పదిహేను రోజుల సమయం తీసుకున్నారు. ఇక నీటి సరఫరాకు ఢోకా లేదనుకున్న సమయంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ముల్కల్ల పంప్‌హౌజ్‌కు అందించే రా వాటర్ పైప్‌లైన్ సైతం మిషన్ భగీరథ పనుల్లో రెండు రోజుల క్రితం పగిలిపోయింది. ఇక అధికారులు మరో పది నుంచి పదిహేను రోజుల పాటు ఆ పైప్‌లైన్‌ను మరమ్మతుకు సమయం తీసుకోనుండడంతో పట్టణంలోని పలు కాలనీ ప్రజలు మరో పది రోజులకు పైగా తాగునీటికి అల్లాడాల్సిందే. ఇక గౌతమినగర్‌లో తాగునీటి ఎద్దడే కాదు, బోర్లు ఎండిపోయాయి. వర్షాలు సరిగ్గా కురవక పోవడంతో బోర్లలో సైతం నీరు లేక, తాగునీటి సరఫరా లేక కనీస అవస



కాలేజీరోడ్డులోని తాగునీటి ట్యాంకు



ముల్కల్ల వద్ద పగిలిన తాగునీటి పైప్‌లైన్

పొంచిఉన్న ప్రమాదం



పైన విరిగిన విద్యుత్ స్తంభం

దండేపల్లి: మండలంలోని మాదాపూర్‌లో ఓ విద్యుత్ స్తంభం పైన విరిగి ప్రమాదకరంగా మారింది. ఏకొంచెం బలమైన గాలి వీచినా స్తంభం విరిగి తీగలు తెగిపడే ప్రమాదం ఉంది. ట్రాన్స్‌కో అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదం జరక్కముందే కొత్త విద్యుత్ స్తంభం వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010204423

న్యూస్ బాక్స్

పారిశ్రామిక సంబంధాలు నెలకొల్పాలి

శ్రీరాంపూర్(మంచిర్యాల): కంపెనీలో మంచి పారిశ్రామిక సంబంధాలు నెలకొల్పడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జీఎం(పర్సనల్) మహమ్మద్ ముజాహిద్ తెలిపారు. బుధవారం ఆయన సీసీసీలోని సింగరేణి కాన్ఫరెన్స్ హాల్‌లో పర్సనల్ డిపార్టుమెంట్ అధికారులు, సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించారు. డీజీఎం దీక్షితులు, పీఎం రమేశ్, శ్రీరాంపూర్ ఏరియా ఇంచార్జీ డీజీఎం కిరణ్‌కుమార్, డీవైపీఎం తుకారాం, అనిల్‌కుమార్, రాజేశ్వర్‌రావులు పాల్గొన్నారు.

విద్యుత్ అనుమతి పొందాలి

లక్సెట్టిపేట: గణపతి నవరాత్రులను పురస్కరించుకుని మండలంలోని వినాయక మండపాల నిర్వాహకులు స్థానిక విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ అనుమతి పత్రాన్ని పొందాలని విద్యుత్ శాఖ ఏడీ వెంకటేశ్వర్లు ఏఈ కలీం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వసతిగృహాల్లో వైద్యపరీక్షలు చేయించాలి

జన్నారం: మండలంలోని వసతి గృహాల్లో వైద్యపరీక్షలు చేయించాలని కోరుతూ బుధవారం ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో తహసీల్దార్ మనోహర్‌రావుకు వినతిపత్రం ఇచ్చారు. అన్ని వసతి గృహాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయించి, విద్యార్థులకు పరీక్షలు జరుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్, వెంకటేశ్, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

హరితహారంపై కళాజాత

దండేపల్లి: మండలంలోని గుడిరేవు, తాళ్లపేట, ఉన్నతపాఠశాలలో సాంస్కృతిక సారథి కళాకారులు బుధవారం హరితహారంపై కళాజాత ప్రదర్శన నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఏవిధంగా దోహదపడతాయి.. మొక్కలు నాటితే చేకూరే ప్రయోజనాలను కళాకారులు పాటల రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజుబార్గవి, తాళ్లపేట ఉన్నత పాఠశాల హెచ్ఎం మల్లయ్య, కళారులు మురళీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



కళాజాత ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభలు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలోని హాజీపూర్, రాపల్లి, నర్సింగాపూర్, ముల్కల్ల, వేంపల్లి, గఢ్‌పూర్ గ్రామాల్లో 2017–18 ఆర్థిక సంవత్సరానికి గాను షెడ్యూల్డ్ కులాల సంక్షేమ పథకాల రాయితీ రుణాలకు అందించేందుకు గాను లబ్ధిదారుల ఎంపిక కోసం బుధవారం గ్రామసభలు నిర్వహించారు. వైస్ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్, మంచిర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాగి వెంకటేశ్వర్‌రావు, సర్పంచులు ఆకుతోట సత్తమ్మ సీపెల్లి లక్ష్మి, మేసు యేసుమణి, డేగ బాపు, నాయికిని శంకరమ్మ, కోవ రాజు, ఎంపీటీసీలు మడావి సంధ్యారాణి, కొట్టె మంగ, రాసమల్ల కమల, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, సమ్మిరెడ్డి, ఎంపీపీ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రమేశ్‌రెడ్డి, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ వినోద్‌కుమార్, కారోబార్ ప్రభాకర్, నాయకులు నాయికిని రాజయ్య, ఆకుతోట సత్తయ్య పాల్గొన్నారు.

ఓడీఎఫ్‌పై వ్యాసరచన పోటీలు

మంచిర్యాలటౌన్ : మంచిర్యాల మున్సిపాలిటీని ఈ నెల 26వ తేదీ నుంచి బహిరంగ మలవిసర్జన రహిత పట్టణంగా ప్రకటిస్తూ నిర్ణయం తీసుకోవడంతో, స్వచ్ఛ భారత్ అంశాలపై బుధవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు.

మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

దండేపల్లి: సీపీఎస్ రద్దు, ఓపీఎస్ సాధనకై సెప్టెంబరు1న హైదరాబాద్ ఉప్పల్‌లో సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం ఆధర్యంలో నిర్వహించనున్న మహాధర్నా పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఎంఈవో రాజయ్య, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు అన్నం సత్యనారాయణ, టీయూటీఎఫ్ మండల అధ్యక్షుడు చంద్రమౌళి, నాయకులు గట్ల శ్రీనివాస్, బిక్షపతి, ఉపాధ్యాయులు రమేష్, సంతోష్, గోపాల్, రాజయ్య, పున్నం, వరలక్ష్మి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

దోమల మందు పంపిణీ

లక్సెట్టిపేట: మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న దోమల మందు బైలార్వా పిచికారి మందును ఈవోపీఆర్డీ సత్యనారాయణ బుధవారం జీపీలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి క్రిష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

బీమా చెక్కులు అందజేత

జన్నారం: ఆంధ్రాబ్యాంకులో ఇన్సూరెన్స్ అకౌంటు పొంది, అనారోగ్యంతో మృతి చెందిన ఇద్దరికి మంజూరైన చెక్కులను బుధవారం బ్యాంకు మేనేజర్ సైదయ్య బాధిత కుటుంబాలకు అందజేశారు. కలమడుగుకు చెందిన చిట్యాల మల్లయ్య, దస్తురాబాద్ మండలం రేవోజిపేట్‌కు చెందిన లింగయ్య సాధారణ మరణం పొందగా వారికి మంజూరైన రూ.1 లక్ష రుపాయల చెక్కులను చిట్యాల స్వప్న, తాటికొండ భూమక్కలను అందజేసినట్లు మేనేజర్ తెలిపారు.

పుట్టగానే.. పుట్టెడు దుఃఖం

మక్క పెరట్లో పసికందు లభ్యం



పెరటిలో లభించిన పసికందు

బెజ్జూర్/సిర్పూర్: నవ మాసాలు మోసి.. నరక యాతన సైతం అనుభవించి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి ఆ పసికందును మక్క పెరట్లో పారేసి పోయింది. బెజ్జూర్ మండలంలో ఈ ఘటన సంచలనం సృష్టించింది. ఎస్సై శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సులుగుపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని మహిళ మగ బిడ్డకు జన్మించి సులుగుపల్లి గ్రామానికి చెందిన మాడే పోచయ్య ఇంటి వెనుక మక్క పెరటిలోని గడ్డి వాముల పక్కన పారేసింది. బుధవారం ఉదయం వారు గమనించి గ్రామస్తులకు, పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్సై శివప్రసాద్, తహసీల్దార్ రఘునాథ్, గ్రామ పోలీసు గణేశ్, ఎంపీడీవో తోటాజీ అక్కడికి వెళ్లి అంగన్‌వాడీ కవిత, ఆయా శకుంతలతో పసికందును వైద్యపరీక్షల కోసం సిర్పూర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యచికిత్సలు నిర్వహించి శిశువు ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉండటంతో వైద్యసిబ్బంది, గ్రామస్తులు ఐసీడీఎస్ పీడీ సావిత్రి, సీడీపీవో వనజకు అందజేశారు. ఆదిలాబాద్‌లోని శిశుగృహకు శిశువును అప్పగించినట్లు వారు తెలిపారు.

రక్తహీనత నివారణకు పౌష్టికాహారం

- తొలిసారిగా రాష్ట్రంలో ప్రారంభం
- ఉమ్మడి జిల్లాలోని మూడు మండలాలు ఎంపిక
- కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ గోడం నగేశ్



గర్భిణికి పౌష్టికాహారం ప్యాకెట్లు అందజేస్తున్న ఎంపీ నగేశ్

ఉట్నూర్(ఖానాపూర్): రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో రక్తహీనతతో బాధపడుతున్న కిశోరబాలికలు, బాలింతలు, గర్భిణులు, 2–5 సంవత్సరాల పిల్లలకు ప్రభుత్వం ప్రత్యేక పౌష్టికాహారం అందిస్తుందని ఎంపీ గోడం నగేశ్ తెలిపారు. బుధవారం కేబీ కాంప్లెక్స్‌లోని సమావేశమందిరంలో నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో ఇక్రిశాట్ సంస్థ అధికారులు తయారు చేసిన ప్రత్యేక పౌష్టికాహార ప్యాకెట్లను ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్, ఐటీడీఏ పీవో ఆర్వీకర్ణన్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రక్తహీనతతో ఏటా గిరిజనులు మరణిస్తుండడంతో ఇక్రిశాట్ ఈ పౌష్టికాహారాన్ని తయారు చేసిందన్నారు. ఇది ఎంతో విలువైనదని, దీన్ని తీసుకోవడం ద్వారా రక్తం పెరగడమే కాకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఐటీడీఏ పీవో ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ. రక్తహీనతను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రత్యేక పౌష్టికాహారం అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్, కాసీపేట, తిర్యాణి మండలాల్లో కార్యక్రమం ప్రారంభించామన్నారు. ఇక్రిశాట్ సంస్థ చీఫ్‌ఆపరేటింగ్ అధికారి ఎస్.అరవాజీ వారు తయారు చేసిన పౌష్టికాహార పదార్థాల గురించి వివరించారు. ఉప్మా మిక్స్, కిచిడీ మిక్స్, బిస్కెట్స్, పోషకాహారలతో కూడిన పేస్ట్ ఈ నాలుగు రకాల ప్యాకెట్లు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పౌష్టికాహార యాప్‌ను ప్రారంభించారు. అనంతరం గర్భిణులకు పౌష్టికాహార కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఏటీడబ్ల్యూఏసీ చైర్మన్ కనక లక్కేరావు, ఆర్డీవో విద్యాసాగర్, ఎంపీపీ విమల, జెడ్పీఈటీసీ జగ్జీవన్, సర్పంచ్ బొంత ఆశారెడ్డి, ఏపీవో జనరల్ కుమ్ర నాగోరావు, అడిషనల్ డీఎంహెచ్‌వో కుమ్ర బాలు, డిప్యూటీ డీఎంహెచ్ఓ వసంత్‌రావు, ఇక్రిశాట్ సంస్థ అధికారులు సైకత్ దత్త, మజుమ్‌దార్, సైంటిఫిక్ అధికారి ప్రియాంక, హర్షవర్ధన్ మానె, ఐకేపీ ఏపీఎం అనిల్, ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వాసికి గుండె మార్పిడి

- ఆరోగ్య శ్రీద్వారా ఉచితంగా చేసిన గ్లోబల్ ఆస్పత్రి వైద్యులు
- రాష్ట్రంలోనే మొదటి కేసుగా గుర్తింపు



మాట్లాడుతున్న ఆస్పత్రి వైద్యులు (చిత్రంలో గుండెమార్పిడి చేసుకున్న మహిళ)

ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లా చరిత్రలోనే మొదటిసారిగా ఓ మహిళకు గుండె మార్పిడిని విజయవంతంగా పూర్తి చేసి ఆమెకు ప్రాణం పోశారు గ్లెనీగల్స్ గ్లోబల్ హాస్పిటల్ వైద్యులు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రింట్‌మీడియా ప్రెస్‌క్లబ్‌లో వివరాలు వెల్లడించారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన సుశీల పవార్‌కు గత రెండు నెలల క్రితం హైదరాబాద్‌లోని గ్లోబల్ ఆస్పత్రిలో గుండెమార్పిడి జరిగింది. తెలంగాణాలోనే ఆరోగ్య శ్రీ కింద మొదటి కేసు ఇదేనని ఆస్పత్రి సీఓ శరత్‌చంద్రన్ తెలిపారు. ఆరోగ్య శ్రీ ద్వారా గుండె మార్పిడి చేశామన్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం కుదురుగానే ఉన్నట్లు తెలిపారు. ప్రైవేట్‌గా ఈ గుండె మార్పిడికి సుమారు రూ.70 లక్షల వరకు ఖర్చవుతుందన్నారు. ఇప్పటి వరకు ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి తమ ఆస్పత్రిలో 500 ఆంజీయోగ్రామ్, 200 ఆంజియోప్లాస్టిక్, 50 సర్జరీ కేసులు చేశామన్నారు. ఆదిలాబాద్‌కు చెందిన మహిళకు గుండె మార్పిడి చేయడం ఎంతో సంతోషంగా ఉందని, ఈమెకు సంవత్సరంపాటు ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. సమావేశంలో ఆస్పత్రి కార్డియాలజిస్టు రాజీవ్‌గార్గ్, ఆస్పత్రి డెవలప్‌మెన్ గిరియాదవ్ తోపాటు గుండె మార్పిడి చేయించుకున్న మహిళ సుశీలపవార్ ఉన్నారు.

రైతు ఉద్యమాలు ఉధృతం చేద్దాం

- ఏఐకేఎంఎస్ ప్రధాన కార్యదర్శి కె.రంగన్న
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం



మాట్లాడుతున్న రంగన్న

భైంసా(ముథోల్): రైతాంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు ఉధృతం చేద్దామని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రంగన్న పిలుపునిచ్చారు. బుధవారం అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో భైంసాలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. దేశానికి అన్నంపెట్టే రైతు నేడు ఆత్మహత్యలు చేసుకుంటున్నాడన్నారు. రైతు, రైతు కుటుంబం అర్ధాకలితో జీవిస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధాలు రైతాంగాన్ని దోపిడీచేసే విధంగా ఉన్నాయన్నారు. సంస్కరణల పేరుతో బడాదోపిడీదారులకు వ్యవసాయాన్ని అప్పజెపుతున్నారని మల్టీనేషనల్ కార్పొరేషన్‌లకు వ్యవసాయంలో అనుమతి ఇచ్చి చిన్న వ్యవసాయదారులను దూరంచేసే కుట్రపన్నుతున్నారని ఆరోపించారు. రైతులు పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధరలు దక్కడంలేదన్నారు. స్వామినాథన్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం పెట్టుబడిపై 50శాతం అదనంగా పంటలకు గిట్టుబాటు ధరలను నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులు పూరిచేసి సాగుభూములకు నీరందించాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు నందిరామయ్య, ఉపాధ్యక్షులు జే.రాజు, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, నిర్మల్ జిల్లా కార్యదర్శి రాజన్న, సహాకార్యదర్శి శంకర్, కోశాధికారి తిరుపతి, అంకుశ్‌రావు, లక్ష్మణ్, భీంరావు, ప్రభాకర్, లాల్‌కుమార్, అశోక్ పాల్గొన్నారు.

విషమైన వర్షం

నల్లబడ్డ పత్తి పంట



నల్లబడ్డ పత్తి పంటను పరిశీలిస్తున్న రైతు షకీల్

కెరమెరి(ఆసిఫాబాద్): మండలంలో ఇటీవల కురిసిన వర్షం విషమైంది. ఫలితంగా పత్తిపంట నల్లబడి పనికి రాకుండా పోయింది. మండలంలోని సుల్తాన్‌గూడకు చెందిన శేక్ షకీల్ 10 ఎకరాల్లో పత్తి వేశాడు. ఇటీవల రెండు రోజులు కురిసిన వర్షానికి తనకున్న పొలంలో రెండు ఎకరాల్లో ఉన్న పత్తి పంట పూర్తిగా నల్లబడింది. దీంతో సుమారు రూ.60 వేల వరకు నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపాడు. 2015లో కూడా ఇలాగే వర్షం కురవడంతో అప్పుడు ఐదెకరాల పంట నష్టమైనట్లు రైతు తెలిపాడు. అధికారులు ఆదుకోవాలని ఆయన కోరుతున్నాడు.

కిట్టు.. హిట్టు..!


వనపర్తి నుంచి సిలివేరు యాదగిరి:

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి ప్రారంభించిన అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకం సత్ఫలితాలను ఇస్తున్నది. ఎన్నడూ ప్రభుత్వ ఆస్పత్రి గడప తొక్కని వారు కూడా ఈ పథకం ప్రవేశపెడుతున్నారని తెలిసినప్పటి నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి రావడం మొదలుపెట్టారు. ఫలితంగా ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ ప్రసవాల సంఖ్య పెరిగింది.

> ప్రతి ఏడాది తెలంగాణ రాష్ట్రంలో సుమారు 6.28 లక్షల ప్రసవాలు జరుగుతున్నాయి.

> మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది.


రాష్ట్ర వ్యాప్తంగా అమ్మఒడి.. కేసీఆర్ కిట్టుకు స్పందన



ఆరు నెలల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో 22 నుంచి 33 శాతం జరిగిన ప్రసవాలు ప్రస్తుతం 41 నుంచి 45 శాతానికి చేరుకున్నాయి.

జనవరి 2017లో 33 శాతం, ఫిబ్రవరిలో 30 శాతం, మార్చిలో 35 శాతం, ఏప్రిల్‌లో 39 శాతం, మేలో 40 శాతం ప్రసవాలు జరిగాయి.

ఇక జూన్‌లో 41 శాతం, జులైలో 42 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగాయి.



జూన్ 2 నుంచి ఆగస్టు 16 వరకు అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు వల్ల లబ్ధి పొందిన వారు.
తొమ్మిది కొత్త జిల్లాల్లో పథకం తీరు

	పరీక్షలు చేయించుకున్న గర్భిణులు	మొత్తం ప్రసవాలు	అమ్మఒడి, కేసీఆర్ కిట్టు లబ్ధిదారులు
ఆదిలాబాద్	1,582	1,121	1,010
కరీంనగర్	831	952	873
ఖమ్మం	1,489	1,251	1,193
మహబూబ్‌నగర్	3,031	2,251	1,909
మెదక్	1,564	817	769
నల్లగొండ	1,929	1,335	1237
నిజామాబాద్	4,365	1,990	1,800
రంగారెడ్డి	3,744	1,158	1,045
వరంగల్ అర్బన్	1,918	2,839	2,806

నాలుగు విడతలుగా నగదు..

గర్భవతిగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పేరు నమోదు చేసుకుని పరీక్షలు చేయించుకుని ఐఎఫ్‌ఏ మాత్రలు, టీబీ ఇంజక్షన్ తీసుకున్నప్పుడు మొదటి విడతగా రూ.3 వేలు అకౌంట్‌లో జమ చేస్తారు.


- *రెండో విడత ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కాన్పు జరిగి బిడ్డకు బీసీజీ, ఓపీవీ, హెపటైటిస్ బీ వ్యాక్సిన్ ఇప్పించినప్పుడు ఆడ శిశువైతే రూ.5 వేలు, మగ శిశువైతే రూ.4 వేలు నగదుతోపాటు 15 వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్టు అందజేస్తున్నారు.*
- *బిడ్డకు ఓపీవీ 1, 2, 3, ఐపీబీ 1,2 డోస్ ఇప్పించి పెంటావాలెంట్ 1, 2, 3 డోస్‌లు మూడున్నర నెలలలోపు ఇప్పించినప్పుడు మూడో విడతగా రూ.2 వేలు ఇస్తారు.*
- *నాలుగో విడతగా బిడ్డకు 9 నెలలు నిండాక మీజిల్స్, విటమిన్ ఏ, జేఈ1 డోస్ వ్యాక్సిన్లు ఇప్పించాక రూ.3 వేలు అందజేయనున్నారు.*

అమ్మఒడి, కేసీఆర్ కిట్టుకు ఆదరణ.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెరిగిన ప్రసవాలు

మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో కలిపి 58 శాతం సిజేరియన్లు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో 40.6 శాతం కాన్పులు సిజేరియన్లు జరుగుతున్నట్లు ఈ సర్వే పేర్కొంది. అనవసర సిజేరియన్లను తగ్గించాలంటే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావించి అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకాన్ని ప్రవేశపెట్టింది. గర్భంతో ఉన్నప్పుడు, బిడ్డకు పాలిస్తున్నప్పుడు తల్లి పోషకాహార లోపంతో బాధపడకుండా ఉండాలని ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు జరిగే విధంగా ప్రోత్సహించాలని తల్లి బిడ్డ ఆరోగ్యం, సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు బిడ్డకు ఇప్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.



వనపర్తి జిల్లా ఆస్పత్రిలో ప్రసవానంతరం చికిత్స పొందుతున్న బాలింతలు



జీఎస్టీలోకి మారలేదా?

- నమోదైన వ్యాపారులు : 1,95,411
- ఇంకా మారాల్సింది: 5, 639
- అక్టోబర్1లోగా మారాలంటున్న అధికారులు
- చర్యలకు సిద్ధమంటున్న అధికారులు



వరంగల్ రూరల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు:

ఒకే దేశం ఒకే పన్ను నినాదంతో కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి తీసుకొచ్చిన వస్తు సేవల పన్ను (జీఎస్టీటీ) అమలుపై వ్యాపారులు అంతగా శ్రద్ధ చూపడం లేదు. గతంలో వ్యాట్ (విలువ ఆధారిత పన్ను), టీవోటీ (టర్నోవర్ ట్యాక్స్), సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్‌లు ప్రభుత్వాలు పన్నులు వసులు చేసేది. ఈ పన్నులన్నీ రద్దు చేసి వస్తు సేవ పన్ను(జీఎస్టీ)ని అమలులోకి తీసుకొచ్చింది. ఈ పన్ను విధానాన్ని ఐదు స్లాబ్‌లుగా విభజించారు. 5, 8, 12, 28, 40 శాతం విభాగాలుగా చేశారు. జీఎస్టీ విధానంతో వ్యాపారాల్లో మార్పులు వస్తున్నాయి. ప్రతి డీలర్ ఆన్‌లైన్‌లో అన్నీ నమోదు చేయాల్సి ఉంటుంది. వ్యాపారంలో పారదర్శకత పెరుగుతుంది. జీఎస్టీ అమలుతో జీరో దందాకు చెక్ పడుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి ఆదాయం పెరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ప్రధాన ఆదాయ వనరుగా వాణిజ్య పన్నుల శాఖ నిలుస్తోంది.

2,18 లక్షల మందికి ఐడీలు..

వ్యాట్, టీఓటీ వ్యాపారులు జీఎస్టీగా మారేందుకు ఐడీలను జారీ చేశారు. రాష్ట్రం మొత్తం నమోదైఉన్న వ్యాపారులు 2,18,567 ఉండగా అందులో 2,12,928 మంది వ్యాపారులకు ఐడీలు జారీ చేశారు. ఇక 1,95,411 మంది వ్యాపారులు జీఎస్టీలోకి మారారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,639 వ్యాపారులు జీఎస్టీలోకి మారాల్సి ఉంది.

అక్టోబర్1లోగా మారాల్సిందే..

జీఎస్టీలోకి మారని వ్యాపారులపై చర్యలు తప్పేలా లేవు. జూలై 1 నుంచి 90 రోజుల గడువును వాణిజ్య పన్నుల శాఖ అధికారులు విధించారు. జీఎస్టీ పరిధిలోకి వచ్చే వ్యాపారులు అందరూ అక్టోబర్ 1లోగా మారాల్సి ఉంది. జీఎస్టీలోకి మారకుండానే వ్యాపారాలు చేస్తున్న వారిపై సుమోటోగా పన్ను విధించి చర్యలు తీసుకోనున్నారు.

డివిజన్	మొత్తం డీలర్లు	ఐడీలు జారీ	జీఎస్‌టీగా మారిన డీలర్లు
అబిడ్స్	12,016	11,524	10,549
ఆదిలాబాద్	9,660	9,567	9,048
బేగంపేట	10,278	10,132	9,433
చార్మినార్	16,766	16,282	15,311
హైదరాబాద్ రూరల్	29,241	28,129	25,637
కరీంనగర్	15,704	15,402	14,363
నల్లగొండ	18,798	18,530	17,533
నిజామాబాద్	17,367	16,766	15,515
పంజగుట్ట	13,647	13,332	12,078
సరూర్‌నగర్	29,039	28,550	25,695
సికింద్రాబాద్	18,290	17,932	16,096
వరంగల్	27,761	26,782	24,153
మొత్తం	2,18,567	2,12,928	1,95,411

కుటుంబమంతా డాక్టర్లే..!

- ప్రతీ గురువారం భైంసాలో ఉచిత సేవలు
- గ్రామాల్లోనూ వైద్య శిబిరాలు

భైంసా(ముథోల్): నిర్మల్‌కు చెందిన డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డికి భైంసా మండలం కామోల్ గ్రామానికి చెందిన అనసూయతో వివాహం జరిగింది. ఈ దంపతులకు శివప్రసాద్‌రెడ్డి, రఘునందన్‌రెడ్డి ఇద్దరు కుమారులు. మల్లికార్జున్‌రెడ్డి నిర్మల్‌లో విజయ నర్సింగ్‌హోంలో హోమియోపతి వైద్యుడిగా సేవలందిస్తున్నాడు. హైస్కూల్ చదువుల్లో ఉండగానే శివప్రసాద్‌రెడ్డి తండ్రిలాగే వైద్య సేవలందించాలని అనుకున్నాడు. తండ్రిని స్ఫూర్తిగా తీసుకుని చదువు కొనసాగించాడు. ఎంసెట్‌లో సీటు సాధించి వైద్యుడిగా సేవలు అందిస్తున్నాడు. రఘునందన్‌రెడ్డి సైతం తండ్రి, అన్నను స్ఫూర్తిగా తీసుకుని వైద్య విద్యను అభ్యసించాడు. ప్రస్తుతం ఆర్థోపెడిక్‌గా సేవలు అందిస్తున్నాడు.

సంతోషంగా ఉంది

ఇద్దరు కొడుకులు, ఇద్దరు కోడళ్లు వైద్యవృత్తిలో కొనసాగడం సంతోషంగా ఉంది. వైద్యవృత్తిలో పేదలకు సేవలు అందించడం ఎంతో సంతృప్తిని ఇస్తోంది. నిర్మల్‌తోపాటు భైంసా పట్టణంలోనూ మా కుటుంబీకులు వైద్య సేవలు అందిస్తున్నారు. దీంతో పాటు ఇద్దరు కొడుకులు, కోడళ్లు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందించదగ్గ విషయం.

- డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, భైంసా




శివప్రసాద్‌రెడ్డి


శ్రీజ


రఘునందన్‌రెడ్డి


నళిని

వైద్యులనే భాగస్వాములుగా ఎంచుకుని..

భైంసాలో ఆదర్శ నర్సింగ్‌హోంలో సేవలు అందిస్తున్న డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి వైద్యవృత్తిలో ఉన్న శ్రీజను వివాహం చేసుకున్నాడు. శివప్రసాద్‌రెడ్డి భైంసాలో జనరల్ సర్జన్‌గా సేవలు అందిస్తున్నాడు. ఆయన సతీమణి శ్రీజ గైనకాలజిస్టుగా పనిచేస్తోంది. రఘునందన్‌రెడ్డి ఆర్థోపెడిక్ సేవలందిస్తుండగా ఆయన సతీమణి నళిని అనస్తీషియా వైద్యురాలిగా పనిచేస్తోంది. ఒకే కుటుంబంలో తండ్రి, ఇద్దరు కుమారులు, ఇద్దరు కోడళ్లు వైద్యవృత్తిలో కొనసాగుతున్నారు.

ప్రతీ వారం ఉచిత సేవలు..

డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి సతీమణి అనసూయ రొమ్ముక్యాన్సర్‌తో బాధపడేవారు. అనసూయకు గతంలో గురువారం శస్త్రచికిత్స జరిగింది. రొమ్ముక్యాన్సర్‌తో బాధపడుతున్న అనసూయను చూసి కుటుంబీకులు తీవ్ర ఆవేదనకు లోనయ్యేవారు. ఆపరేషన్ అయ్యాక పెద్ద కుమారుడు డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి ఆయన సతీమణి శ్రీజ ప్రతీ గురువారం ఉచిత సేవలు అందించాలని నిర్ణయించుకున్నారు. భైంసాలోని తమ నర్సింగ్‌హోంలో ప్రతీ గురువారం ఉచిత సేవలు అందిస్తున్నారు. ఇక తమ నర్సింగ్‌హోంకు వచ్చే క్యాన్సర్ బాధితులకు ఎలాంటి రుసుము తీసుకోకుండా వైద్యమందిస్తున్నారు. ఈ ప్రాంతంలో పలు వైద్య శిబిరాలు నిర్వహించి సేవలను విస్తరించారు. తక్కువ కాలంలోనే అందరికీ సేవలు అందిస్తూ ఈ కుటుంబం మెప్పు పొందుతోంది.



సత్వర సేవలకు ఈ-లర్నిం

- ఇకపై ప్రభుత్వశాఖల ద్వారా మెరు

15 అంశాలపై..

ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలకు సత్వర సేవలను అందించేందుకు అంశాల్లో శిక్షణ అందజేశారు. లక్ష్య నిర్దేశం, పర్సనల్ ఆర్గనైజింగ్ వ్యాల్యూస్, సమయపాలన, ఒత్తిడిని జయించడం, నాయకత్వం, బృందం ఏర్పాటు, ప్రాబ్లం సాల్వేషన్, డిసిజన్ మేకింగ్, కమ్యూనికేషన్, కాంప్లెక్స్ మేనేజ్‌మెంట్, ఎమోషన్ ఇంటిలిజెన్స్, పర్సనల్, ప్రొఫెషనల్ ఎఫిక్టివ్‌నెస్, మోటివేషన్, రైట్ టూ ఇన్‌ఫర్మేషన్, ఆఫీస్ ప్రొసీజర్స్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ నిర్వహణ అంశాలపై శిక్షణ ఇచ్చారు.

శిక్షణలో మెలకువలు..

ఆధునికత, మారుతున్న పరిస్థితులకు అనుగు
ప్రజలకు సత్వర సేవలను అందించేందుకు నే
ట్రెనింగ్ పాలసీ కింద ఈ-లర్నింగ్ ద్వారా 15
లపై శిక్షణ ఇచ్చారు. ఇందులో వివిధ ప్రభుత్
అధిపతులు, ఉద్యోగులు అనుసరించాల్సిన వి
తదితర అంశాలున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభు
ఇటీవలి కాలంలో టెక్నాలజీని ఎక్కువగా ఉప
గిస్తున్నాయి. అన్ని ప్రాంతాల్లో టెక్నాలజీ ద్వా
రత్రా సేవలను ప్రజలకు చేరవేసేందుకు పలు
మాలకు రూపకల్పన చేస్తున్నాయి. ప్రభుత్వ
ద్వారా ప్రజలకు అందించే సేవల్లో పారదర్శక

అధికారులకు ఉపయోగకరం..



ఈ-లర్నింగ్ విధానం ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగులకు, అధికారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీనివల్ల ఉద్యోగులు ప్రజలకు సత్వర సేవలను అందిస్తారు. పారదర్శకంగా పనిచేసేందుకు వీలుంటుంది. 15 అంశాలపై ఇచ్చిన శిక్షణలో ఉద్యోగులు విధుల్లో చేపట్టాల్సిన అంశాలపై మంచి పట్టు లభిస్తుంది. ఈ-లర్నింగ్ శిక్షణ ప్రతి ఉద్యోగికి అందించేలా జిల్లాలోని 350 మందికి శిక్షణ ఇచ్చాం.

– సత్యనారాయణరెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి

శిక్షణలో వె

ప్రస్తుతం ప్రతీ
ఈ-లర్నింగ్ వి
గాహన ఉండా
స్థాయిలో ఈ-
ఇచ్చారు. అం
చేసుకున్న నేను
లకు 17వ తేదీ

టెక్నాలజీ అవసరం తప్పనిసరి..



టెక్నాలజీతో పరుగులు పెట్టే కాలంలో ఉన్నాం. ప్రస్తుతం అందరికీ టెక్నాలజీతో పాటు, ఉద్యోగ విధుల్లో మెలకువలను నేర్చుకోవడం అవసరమే. ఈ-లెర్నింగ్ విధానం వల్ల టెక్నాలజీ విషయంతో పాటు, మరో 12 అంశాల్లో ఇచ్చిన శిక్షణ అందరికీ ఉపయోగకరంగా ఉంది.

– అనిత, డిప్యూటీ డీఎంహెచ్‌వో

మరింత బాధ్యత పెరిగింది



నిత్యం విధుల్లో అలసిపోయే ఉద్యోగులకు, నూతన పద్ధతులు, టెక్నాలజీపై అవగాహన పెంచుకునేందుకు సమయం ఉండదు. ప్రభుత్వం ఈ-లర్నింగ్ విధానంలో 15 అంశాలపై ఇచ్చిన శిక్షణతో ఉద్యోగుల్లో మరింత బాధ్యత పెరిగింది. విధులను నిర్వర్తించడంలో మెలకువలను నేర్చుకునేందుకు అవకాశం లభించింది.

– ప్రత్యూష, ఏఎంవీఐ, మంచిర్యా


ఈ-లర్నింగ్‌పై శిక్షణ ఇస్తున్న జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణరెడ్డి, పాల్గొన్న జిల్లా అధికారులు

...కు ...ంగ్

మంచిర్యాలటౌన్: ప్రజలకు సత్వర సేవలు అందించడంతో పాటు, పారదర్శకతతో కూడిన సేవలను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ-లర్నింగ్ విధానంపై ఉమ్మడి జిల్లాలోని అధికారులకు శిక్షణను అందజేసింది. మారుతున్న కాలానికి అనుగుణంగా అధికారులకు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు, నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు వ్యూహరచన, సమస్యల పరిష్కారం, ఒత్తిడిని జయించడం తదితర 15 అంశాలపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ ట్రైనింగ్ పాలసీ కింద దేశంలోని ఆరు రాష్ట్రాలను ఈ శిక్షణకు ఎంపిక చేసింది. పైలెట్ ప్రాజెక్టు కింద తెలంగాణతో పాటు అస్సాం, హర్యానా, మహారాష్ట్ర, తమిళనాడు, వెస్ట్‌బెంగాల్ రాష్ట్రాలను ఎంపిక చేసి, ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగులందరికీ ఈ-లర్నింగ్‌పై శిక్షణ అందించారు. ఇందుకు ముందుగానే జిల్లా నుంచి ముగ్గురు అధికారులకు రాష్ట్రస్థాయిలో ఈ నెల 12, 13 తేదీల్లో శిక్షణ ఇచ్చారు. అనంతరం ఈ నెల 17 నుంచి విడతల వారీగా ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులకు శిక్షణ ఇస్తున్నారు.

...గైన సేవలు • మంచిర్యాలలో 350 మందికి శిక్షణ

...ణంగా ...షనల్ ...అంశా ...శాఖల ...ధానం ...త్వాలు ...యో ...రా, ఇత ...కార్యక్ర ...శాఖల ...త

కోసం, వేగాన్ని పెంచేందుకు ఈ లర్నింగ్ శిక్షణ ఉపయోగపడుతుంది. సత్వర సేవలు, మారుతున్న టెక్నాలజీ నేపథ్యంలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు వ్యూహరచన, ఉద్యోగులకు విధుల్లో ఏర్పడే సమస్యలకు పరిష్కారం, ఒత్తిడిని జయించడం, అధికారి ఏర్పాటు చేసుకున్న బృందాన్ని ఉత్తేజ పరిచేలా శిక్షణలో మెలకువలు నేర్పించారు. ఆయా శాఖలకు సంబంధించిన లావాదేవీల నిర్వహణ వంటి అంశాలను నేర్పించిన అనంతరం శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆన్‌లైన్‌లో అవగాహన పెంచుకునేందుకు ఒక యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌ను సైతం కేటాయించారు.

అన్ని మండలాల అధికారులకు..

మంచిర్యాల జిల్లాలో మొదట 300ల మంది అధికారులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినా ఆ తర్వాత మరో 50 మందిని శిక్షణకు ఎంపిక చేశారు. అన్ని మండలాల్లోని ముఖ్యమైన అధికారులతో పాటు, డీఆర్వోలు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంఈవోలు, ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పలు శాఖల్లోని ద్వితీయశ్రేణి అధికారులకు శిక్షణను అందించారు. వీరు మండల పరిధిలోని సంబంధిత శాఖల్లో పనిచేస్తున్న మిగిలిన ఉద్యోగులకు రెండు రోజుల పాటు ఈ-లర్నింగ్‌పై శిక్షణ ఇవ్వనున్నారు.

...మెలకువలు నేర్పించాం



...ప్రభుత్వ ఉద్యోగికి ...విధానంపై తప్పనిసరిగా అవ...లి. జిల్లాలోని ముగ్గురికి రాష్ట్ర ...లర్నింగ్ విధానంపై శిక్షణ ...మలో భాగంగా శిక్షణ పూర్తి ... ఇక్కడ జిల్లాలోని అధికారు... నుంచి శిక్షణ ఇచ్చాం.

– సునిల్, మంచిర్యాల ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్

సద్వినియోగం చేసుకోవాలి



హైదరాబాద్‌లో జిల్లా నుంచి ఈ-లెర్నింగ్‌పై శిక్షణ తీసుకుని, మన జిల్లాలోని ఉద్యోగులకు ఇవ్వడం జరిగింది. ఉద్యోగుల నుంచి ఈ-లెర్నింగ్ శిక్షణకు మంచి స్పందన లభించింది. 15 అంశాల్లో శిక్షణ పొందిన ఉద్యోగుల పనితీరు మరింత మెరుగుపడేందుకు అవకాశం లభించింది.

– భూమయ్య, స్కూల్ అసిస్టెంట్, ఆకెనపల్లి, బెల్లంపల్లి

అందరికీ అవసరమే..



వ్యవసాయశాఖలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రస్తుతం ఈ-వ్యవసాయం వంటి అంశాలు, కొత్తగా వచ్చే పద్ధతులను నేర్చుకునేందుకు, తెలుసుకునేందుకు టెక్నాలజీ అవసరం ఎంతో ఉంది. ఈ-లర్నింగ్‌లో టెక్నాలజీకి సంబంధించిన అంశాలే కాకుండా, ఉద్యోగులు చేయాల్సిన విధులు, నేర్చుకోవాల్సిన పలు అంశాలను పొందుపర్చడం వల్ల చాలా ఉపయోగకరంగా ఉంది. ఇవి ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి అవసరమే.

– వీరయ్య, ఏడీఏ, మంచిర్యాల

పనితీరు మెరుగుపడుతుంది



ఈ-లర్నింగ్ విధానంలో ఇచ్చిన శిక్షణలో ఉద్యోగుల్లో ఒత్తిడిని జయించేందుకు, స్కిల్స్ డెవలప్‌మెంట్ చేసుకునేందుకు, కిందిస్థాయి ఉద్యోగులతో ఏవిధంగా పనిచేయించుకోవాలనే అంశాలపై మంచి అవగాహన లభించింది. దీంతో అధికారులు, ఉద్యోగుల పనితీరు మెరుగుపడుతుంది.

– జి. వీరన్న, బెల్లంపల్లి ఆర్డీవో


చెన్నూర్‌లో వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహిస్తున్న రంజిత్, రాజబాబు


జేడీ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న రంజిత్

మనోధైర్యం నూరిపోస్తూ..

- ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత వ్యక్తిత్వ వికాస తరగతులు
- విద్యార్థులు మనో ధైర్యంతో పరీక్షలు రాయడమే వారి లక్ష్యం
- జిల్లా వ్యాప్తంగా తరగతులు..


వాళ్లు హీరోలు కావాలనుకోలేదు.. వెనకుండి హీరోలను నడిపించాలనుకున్నారు. అందుకు పేద ఆణిముత్యాలుండే సర్కారు బడులను ఎంచుకున్నారు. విద్యార్థులకు ఉచితంగా వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహిస్తూ వారిలో మనోధైర్యం నూరిపోస్తున్నారు. 'మాకు ఏం రాదు.. మేం పేదవాళ్లం' అని నిరుత్సాహపడే వారిని ప్రోత్సహిస్తూ 'మేం హీరోలం.. మేం తలచుకుంటే ఏదైనా సాధిస్తాం' అనేలా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపుతున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు పదును పెడుతున్న ఆ యువ కెరటాలపై 'సాక్షి' కథనం..

చెన్నూర్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏదైనా చేయాలనే సంకల్పంతో ముందడుగేశారు పెగుడ రంజిత్, రాంటెంకి రాజబాబు. నిరుపేద కుటుంబాలకు చెందిన ఇద్దరు మిత్రుల లక్ష్యం ఒక్కటైంది. తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చేందుకు వారు బీఈడీ పూర్తి చేశారు. ఉద్యోగం కోసం పోటీపరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఖాళీ సమయంలో నిరుపేద విద్యార్థులకు సేవ చేయాలనే సంకల్పంతో హైదరాబాద్‌లోని 'ఇంపాక్ట్ ఫౌండేషన్'లో వ్యక్తిత్వ వికాసం శిక్షణ కేంద్రంలో చేరారు. శిక్షణ పూర్తి చేసి సర్టిఫికెట్లను పొందారు. అనంతరం 'రే ఆఫ్ నాలెడ్జ్ మోటివేషనల్ క్యాంప్స్' ఆర్కేఎంసీ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది జూలై నుంచి జిల్లా వ్యాప్తంగా ఉచితంగా వ్యక్తిత్వ వికాసం తరగతులను ఏర్పాటు చేసి ప్రశంసలు అందుకుంటున్నారు.

పేద కుటుంబం నుంచి..

చెన్నూర్ మండలం కమ్మరిపల్లి గ్రామానికి చెందిన పెగుడ గట్టయ్య, లక్ష్మీ కుమారుడు రంజిత్, కోటపల్లి మండలం అలుగామ గ్రామానికి చెందిన రాంటెంకి పెద్దరాజం, మల్లక్క దంపతుల కుమారుడు రాంటెంకి రాజబాబు ఇరువురు పేదరికంతోనే చదువులు పూర్తి చేశారు. రంజిత్ తండ్రి గట్టయ్య చిన్నప్పుడే మృతి చెందాడు. తల్లి లక్ష్మీ అన్నీ తానై చదివించింది. రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబాలకు చెందిన రంజిత్, రాజబాపు మంచిర్యాలలో డిగ్రీ చదువుతున్నప్పుడు స్నేహితులయ్యారు. ఆసమయంలోనే విద్యార్థులకు ఏదైనా చేయాలని సంకల్పించుకుని ముందడుగేశారు.

వ్యక్తిత్వ వికాసం..


హైదరాబాద్ ఇంపాక్ట్ ఫౌండేషన్‌లో రాంటెంకి రాజబాబు

ప్రయివేటు విద్యాసంస్థలు వేల రూపాయలు వెచ్చించి ర్యాంకుల కోసం తమ పాఠశాల విద్యార్థులకు మోటివేషనల్ క్లాసులు నిర్వహిస్తున్నాయి. ఈనేపథ్యంలో ప్రభుత్వ విద్యార్థుల సంగతేంటని రంజిత్, రాజబాబు ఆలోచించారు. ఆ ఆలోచన వారిని నిద్రపోనివ్వలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి వారిని అన్ని రంగాల్లో రాణించేలా చేయాలని రంజిత్, రాజబాబు సంకల్పించుకున్నారు. ఇందుకోసం వ్యక్తిత్వ వికాస తరగతుల ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటి వరకు చెన్నూర్, కోటపల్లి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. వార్షిక పరీక్షల నాటికి జిల్లా వ్యాప్తంగా ఉచిత తరగతులు నిర్వహించనున్నట్లు రంజిత్, రాజబాబు పేర్కొంటున్నారు.

మా ఇద్దరి లక్ష్యం ఒక్కటే...



మేం నిరుపేద కుటుంబాల్లో నుంచి వచ్చాం. పేద విద్యార్థులు పడే కష్టాలు మాకు తెలుసు. గవర్నమెంట్ పాఠశాలల విద్యార్థుల్లో మనో వికాసాన్ని నింపడమే మా ఇద్దరి లక్ష్యం. ఎలాంటి రుసుము లేకుండా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వ్యక్తిత్వ వికాస తరగతులను నిర్వహిస్తున్నాం. ఉద్యోగం వచ్చినా.. మా కార్యక్రమాలను కొనసాగిస్తాం. ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వచ్చే నెల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సెషన్స్ ప్రారంభమవుతున్నాయి. సెషన్స్‌కు హాజరవుతూనే జిల్లాలో ఉచిత తరగతులు నిర్వహిస్తాం.

– పెగుడ రంజిత్, రాంటెంకి రాజబాబు, ఆర్కేఎంసీ ఫౌండేషన్ రూపకర్తలు



న్యూస్ బాక్స్

కోడ్ ఆఫ్ డిసిప్లిన్ మార్చాకే ఎన్నికలు నిర్వహించాలి

రామకృష్ణాపూర్(చెన్నూర్): కోడ్ ఆఫ్ డిసిప్లిన్ను మార్చాకే సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. మందమర్రి ఏరియాలోని ఆర్కేపీ ఓపెన్కాస్టు గనిలో సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. డిపెండెంట్ ఎంప్లాయ్మెంట్ అమలు చేయకుండా, కోడ్ ఆఫ్ డిసిప్లన్ సవరించకుండా గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామన్నారు. అనంతరం గని అధికారికి వినతిపత్రం అందచేశారు. యూనియన్ బ్రాంచి కార్యదర్శి ఎస్. వెంకటస్వామి, సంకె రవి, అయిలయ్య, సంజీవ్, జైనులావుద్దీన్, శ్రీనివాస్, రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన బొగ్గునే ఉత్పత్తి చేయాలి

- జీఎం(క్వాలిటీ) నాగభూషణ్రెడ్డి

శ్రీరాంపూర్(మంచిర్యాల): వినియోగదారుల మన్ననలనూ చూరగొనాలంటే నాణ్యమైన బొగ్గునే ఉత్పత్తి చేయాలని జీఎం(క్వాలిటీ) నాగభూషణ్రెడ్డి తెలిపారు. సీసీసీలోని సింగరేణి గెస్టు హౌస్లో క్వాలిటీపై బుధవారం ఆయన ఏరియా అధికారులతో సమావేశమయ్యారు. నాణ్యమైన బొగ్గును అందిస్తేనే కంపెనీ పది కాలాలపాటు పదిలంగా ఉంటుందన్నారు. భూగర్భ గనుల్లో టబ్బుల్లో, ఓసీపీల్లో డంపర్లలో బొగ్గు నింపేటప్పుడు సేల్ ఇతర వ్యర్థాలను రాకుండా చూడాలన్నారు. బొగ్గు నాణ్యత కోసం థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక వారు నిర్ధారించిన బొగ్గు గ్రేడ్ ప్రకారమే అమ్మాల్సి ఉంటుందన్నారు. ఇంకా ఇతర క్వాలిటీ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఇంచార్జీ జీఎం వీవీ సత్యనారాయణ, డీజీఎం(క్వాలిటీ) శ్రీనివాస్రెడ్డి, ఓసీపీ పీఓ కవీంద్రుడు, ఐకే ఓసీపీ పీఓ రాజేశ్వర్రెడ్డి పాల్గొన్నారు.

'మందమర్రి' మణిదీపం

- రికార్డుల పరంపరలో ఆర్కేపీ సీఎస్పీ
- రేపటితో 40 వసంతాలు పూర్తి
- ఏటా నిర్దేశిత లక్ష్యాల అధిగమింపు
- ఈ ఏడాది ఇప్పటికే 10లక్షల టన్నుల బొగ్గు రవాణా
- మరో 25 లక్షల రవాణాకు ప్రణాళిక



రామకృష్ణాపూర్లోని సింగరేణి సీఎస్పీ

రామకృష్ణాపూర్(చెన్నూర్): రామకృష్ణాపూర్ సీఎస్పీ రికార్డుల పరంపర కొనసాగిస్తూనే ఉంది. యేటా నిర్దేశిత లక్ష్యాలను అధిగమిస్తున్న ఈ సీఎస్పీ రేపటితో 40 వసంతాలు పూర్తి చేసుకోనుంది. సింగరేణి చరిత్రలో ఇది చిరస్థాయిగా మిగిలిపోనుంది. రోజు, నెలవారి లక్ష్యాలను చేరుకుంటూనే వరుస రికార్డులు సృష్టిస్తోంది. సిబ్బంది కొరత ఉన్నా అధిగమించి లక్ష్యాలను చేరుకోవడం ఈ సీఎస్పీ ఘనత. ఓ రకంగా చెప్పాలంటే మందమర్రి ఏరియాకే ఇది మణిదీపం. సుదీర్ఘకాలంగా సింగరేణికి సేవలందిస్తూ వరుస రికార్డులను నెలకొల్పుతున్న ఆర్కేపీ సీఎస్పీపై 'సాక్షి' ప్రత్యేక కథనం.

ఏర్పాటు ఇలా..

రామకృష్ణాపూర్ సీఎస్పీని 26.08.1977లో ఏర్పాటు చేశారు. నాటి నుంచి బొగ్గు రవాణా భారం సింగరేణి మీద ఏనాడూ పడలేదు. ప్రత్యేకంగా రైలుమార్గం ఉండడంతో ఆశించిన విధంగా బొగ్గు రవాణా సాగుతోంది. ఈ-11 గ్రేడ్ బొగ్గును అధికారులు ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. బొగ్గు రవాణాలో నిరాటంకంగా ఈ సీఎస్పీ తన సేవల్ని అందిస్తోంది.

ఇది రికార్డుల పరంపర..

ఈ సీఎస్పీ గడిచిన మూడేళ్లుగా లక్ష్యాలను అధిగమిస్తోంది. 2016–17 ఆర్థిక సంవత్సరంలో 31.02 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం విశేషం. అలాగే 2015–16లో 30.37 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అయ్యిందని సింగరేణి రికార్డులు వెల్లడిస్తున్నాయి. కాగా రేక్ల పరం(రైలు వ్యాగన్లు)గా లెక్కిస్తే 2015–16 ఆర్థిక సంవత్సరంలో 705 రేక్ల బొగ్గు రవాణా చేస్తే 2016–17లో 761 రేక్ల బొగ్గు ఇక్కడి నుంచి రవాణా అయ్యింది. వార్షిక లక్ష్యాలతోపాటు వరుసగా రోజువారి, నెలవారి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అధిగమిస్తూనే ఉండడం గమనార్హం. 2017 జనవరి 11న 16,118 మెట్రిక్ టన్నుల బొగ్గు రవాణా ఈ సీఎస్పీ ద్వారా జరగడం విశేషం. 2016–17 మార్చి 24వరకు 30 లక్షల 45 వేల 601 టన్నులు రవాణా చేసి గతంలో ఉన్న 21లక్షల 2వేల 321 టన్నుల రికార్డును అధిగమించింది.

వ్యవస్థాపక వేడుకల్లో బహుమతులు

రామకృష్ణాపూర్ సీఎస్పీ ఏర్పడి 40 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకుని కార్మికులకు బహుమతులు ఇవ్వాలని యాజమాన్యం నిర్ణయించింది. ఒక్కో కార్మికుడికి రూ. 560 విలువైన బహుమతుల్ని వ్యవస్థాపక వేడుకల సందర్భంగా ఇవ్వనున్నారు. సీఎస్పీలో మొత్తం 160 మంది కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారు. రికార్డులతోపాటు ఈ సీఎస్పీకి మరో ఘనత ఉంది. ప్రతి దుర్గాష్టమి పురస్కరించుకుని సీఎస్పీ ఆవరణలో బతుకమ్మ, దసరా వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నారు. కార్మికులు, వారి కుటుంబసభ్యులు వేలాదిగా తరలివచ్చి వేడుకల్లో పాల్గొంటారు. ఈసారి 50ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేయనున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు.

సీఎస్పీ సాధించిన నెలవారీ రికార్డుస్థాయి బొగ్గురవాణా

సంవత్సరం	రేక్లు	బొగ్గు రవాణా (టన్నుల్లో)
2015 డిసెంబర్లో	75	2,93,881
2016 డిసెంబర్లో	77	3,03,365
2017 జనవరిలో	87	3,46,044
2017 మార్చిలో	93	3,63,692

ఇదే ఒరవడితో ముందుకు..



ప్రతి సంవత్సరం సీఎస్పీ ద్వారా లక్ష్యాలను దాటి బొగ్గు రవాణా చేస్తున్నం. ఇక మీదట కూడా ఇదే ఒరవడితో ముందుకు పోతాం. ఈ ఆర్థిక సంవత్సరంలో 15.06 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయాల్సి ఉంది. ఇప్పటికే అంటే ఆగస్టు నాటికే 10 లక్షల టన్నులు పూర్తి చేశాం. రానున్న రోజుల్లో కనీసం 25 నుంచి 30 లక్షల టన్నుల బొగ్గు అదనంగా రవాణా చేయాలని అనుకుంటున్నాం. కార్మికుల సహకారంతో తప్పకుండా సాధిస్తామన్న ధీమా ఉంది.

-సురేష్, ఎస్ఈ, సీఎస్పీ, రామకృష్ణాపూర్

సమష్టి కృషితోనే..



అటు సింగరేణి అధికారులు ఇటు కార్మికుల సహకారం.. సమష్టి కృషితోనే సీఎస్పీ నుంచి బొగ్గు రవాణా చేస్తున్నం. లక్ష్యాలకు అనుగుణంగా అందరం పని చేస్తున్నం. అందరి కృషి ఫలితంగానే ఇది సాధ్యం అవుతున్నది. కోల్ మూవ్మెంట్ ఈడీ ఆదేశాల మేరకు అందరం అనుకున్నట్లు పని చేస్తున్నం. మొత్తానికి సింగరేణి వ్యాప్తంగా ఈ సీఎస్పీని ఆదర్శంగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నం.

-జే.శ్రీనివాస్, పిట్ కార్యదర్శి, సీఎస్పీ, ఆర్కేపీ

లాభాల వాటా ప్రకటించాలి

- ఆర్కే 1ఏ గనిపై ఏఐటీయూసీ ధర్నా
- వాస్తవ లాభాల నుంచి 30శాతం ప్రకటించాలని డిమాండ్



ఆర్కే1ఏ గనిలో ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు


రామకృష్ణాపూర్(చెన్నూర్): సింగరేణికి గడిచిన (2016–17)ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాల నుంచి కార్మికులకు 30శాతం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టారు. మందమర్రి ఏరియా ఆర్కే1ఏ గనిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్ర కమిటీ కార్యదర్శి భానుదాస్, బ్రాంచి కార్యదర్శి అక్బర్అలీ మాట్లాడుతూ.. సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాల నుంచి కార్మికులకు 30శాతం వాటా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లాభాలను తక్కువగా చూపిస్తూ కార్మికులను మోసం చేయటం సరికాదన్నారు. గత ఆర్థిక సంవత్సరం(2015–16)లో 60 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తే రూ.వేయి కోట్ల లాభం రాగా, 2016–17 ఆర్థిక సంవత్సరంలో 63 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధిస్తే కేవలం రూ.395 కోట్ల లాభం వచ్చినట్లుగా యాజమాన్యం ప్రకటించడం ఏంటని ప్రశ్నించారు. వాస్తవ లాభాల నుంచి కార్మికులకు 30 శాతం వాటా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. అనంతరం గని అండర్మేనేజర్ పంకజ్కుమార్కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఇప్పకాయల లింగయ్య, గాజుల రాయమల్లు, సాంబయ్య, మొండి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్లో..

శ్రీరాంపూర్(మంచిర్యాల): కంపెనీ సాధించిన లాభాల నుంచి 30 శాతం వాటా చెల్లించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు యూనియన్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్లోని అన్ని గనులపై నిరసనలు చేపట్టారు. ఆయా గనుల మేనేజర్లకు మెమోరాండం సమర్పించారు. యూనియన్ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య, బ్రాంచి సెక్రెటరీలు కొట్టె కిషన్రావు, ల్యాగల శ్రీనివాస్, యూనియన్ ట్రేడ్స్మెన్ సెక్రెటరీ వేణుమాధవ్, నాయకులు మేక శ్రీనివాస్, భీంరాజు, ఇమ్మిడిశెట్టి రాంచందర్, డీకొండ మల్లయ్య, బియ్యాని శ్రీనివాస్, ప్రసాద్రెడ్డి, సాంబశివరావు, సకినాల నర్సయ్య పాల్గొన్నారు.

క్వార్టర్ల సమస్య పరిష్కరిస్తా..

- విశ్రాంత కార్మికులకు క్వార్టర్లు కేటాయించేందుకు కృషి
- మాదారంలో క్వార్టర్లను పరిశీలించిన ఎమ్మెల్యే చిన్నయ్య



ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చిన్నయ్య

తాండూర్(బెల్లంపల్లి): బెల్లంపల్లి ఏరియా మాదారం టౌన్షిప్లో ఖాళీగా ఉన్న క్వార్టర్లను రిటైర్డ్ కార్మికులకు, కార్మికుల పిల్లలకు, కార్మిక కుటుంబాలపై ఆధారపడి పని చేసే కుల వృత్తుల వారికి కేటాయించేలా సింగరేణి అధికారులతో మాట్లాడతానని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మాదారం టౌన్షిప్లో కొద్ది రోజులుగా నెలకొన్న క్వార్టర్ల సమస్యను పరిష్కరించేందుకు వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు బుధవారం ఆయన టీబీజీకేఎస్, టీఆర్ఎస్ నాయకులతో కలిసి టౌన్షిప్కు వచ్చి స్థానికులతో మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా సింగరేణిలో పని చేసి ఉద్యోగ విరమణ పొందిన తరువాత నిలువ నీడలేక క్వార్టర్లలోనే తలదాచుకుంటున్నామని, యాజమాన్యం కరెంట్ సరఫరా నిలిపివేసిందని, అద్దె ప్రాతిపదికన క్వార్టర్లు కేటాయించమన్నా పట్టించుకోవడం లేదని రిటైర్డ్ కార్మికులు ఎమ్మెల్యేకు మొర పెట్టుకున్నారు. సీఅండ్ఎండీతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంగపతి సురేష్బాబు, టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్రాజు శ్రీనివాస్రావు, ఏరి యా కార్యదర్శి దరావత్ మంగీలాల్, సింగిల్ విండో చైర్మన్ గట్టు మురళీధర్రావు తదితరులు పాల్గొన్నారు.



ఖనిలోని ఎస్‌సీఎంఎల్‌యూ కార్యాలయం

అంతర్గత వైరుధ్యం .. ఎన్నికలకు దూరం

అనివార్యంగా పోటీ చేయలేకపోతున్న పలు సంఘాలు

అంతర్గత వైరుధ్యాల కారణంగా సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో కొన్ని కార్మిక సంఘాలు పోటీ చేసే అవకాశాన్ని కోల్పోవాల్సి వచ్చింది. విభేదాల వల్ల కొన్ని యూనియన్లలో చీలికలు ఏర్పడ్డాయి. వేరు కుంపటిపెట్టుకున్న వాటిల్లో ఒక వర్గానికి మాత్రమే ఎన్నికల అధికారులు గుర్తింపు నివ్వడంతో.. మరో వర్గం పోటీకి దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

గోదావరిఖని:

ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఎస్‌సీఎంఎల్‌యూ) కొనసాగుతోంది. గతంలో ఈ యూనియన్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బి.వెంకట్రావు వ్యవహరించారు. వెంకట్రావు 2016 ఆగస్టు 7న ఆ యూనియన్‌కు అధ్యక్షుడుగా ఉన్న జి.సంజీవరెడ్డిని, ప్రధాన కార్యదర్శి ఎస్.నర్సింహారెడ్డిని ఆ పదవుల నుంచి తొలగించారు. అలాగే ఆగస్టు 15న జరిగిన మరో సమావేశంలో ఇక నుంచి ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా కాకుండా స్వతంత్రంగా పనిచేస్తుందని నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత 2016 ఆగస్టు 18న వెంకట్రావు ఎస్‌సీఎంఎల్‌యూను వీడి టీబీజీకేఎస్‌లో చేరారు. దీంతో ఎస్‌సీఎంఎల్ యూనియన్‌కు అధ్యక్షుడిగా పిచ్చేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా నాయిని మల్లేశ్‌ను ఎన్నుకున్నారు. కానీ ఈ కార్యవర్గం చెల్లదని ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా ఉన్న అసలైన యూనియన్ తమదేనని సంజీవరెడ్డి నాయకత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్.నర్సింహారెడ్డి పేర్కొంటూ 2016 ఆగస్టు 21న జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇదే సమావేశంలో యూనియన్‌కు వ్యతిరేకంగా వ్యవహరించిన ఐదుగురిని తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇలా సింగరేణిలో ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (రిజిస్టర్ నెంబర్: 2064) పేరుతో రెండు వర్గాలు పనిచేశాయి. ఇలా సాగుతున్న క్రమంలో ఈ నెల 21 సింగరేణి గుర్తింపు ఎన్నికల కోసం డిప్యూటీ సీఎల్‌సీ హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశానికి ఈ రెండు వర్గాలు హాజరయ్యాయి. కానీ ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా ఉంది తమ యూనియనే అని 1959 నుంచి పనిచేస్తున్నదని వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి డిప్యూటీ సీఎల్‌సీ శ్యాంసుందర్‌కు పత్రాలు సమర్పించారు. సీఎల్‌సీ వాటిని పరిశీలించి ఈ నెల 22న వారికి అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి సంజీవరెడ్డి నాయకత్వంలో ఉన్న ఎస్‌సీఎంఎల్‌యూకే అవకాశం ఉందని, మిగతా వర్గానికి లేదని ఆయన తేల్చి చెపుతూ లేఖను పంపించారు.

పోటీలో చందన్న వర్గం..

ఇఫ్టూకు అనుబంధంగా ఉన్న గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం (జీఎల్‌బీకేఎస్..రిజిస్టర్ నెంబర్: బీ–921)లోనూ ఇలాంటి పరిస్థితే నెలకొంది. 2013లో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాయల వర్గం, చంద్రన్న వర్గంగా విడిపోయింది. దీంతో దాని అనుబంధ సంఘం ఇఫ్టూలోనూ రెండు వర్గాలు ఏర్పడ్డాయి. కార్యాలయాల పంచాయతీ ఏర్పడగా.. రెండు వర్గాలు కోర్టును ఆశ్రయించాయి. కాగా ప్రస్తుత ఎన్నికల సమయంలో డిప్యూటీ సీఎల్‌సీ నుంచి చంద్రన్న వర్గానికి చెందిన జీఎల్‌బీకేఎస్ వర్గానికే లేఖలు అందాయి. దీంతో ఆ వర్గం నాయకులే సమావేశానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో మరో వర్గానికి ఎన్నికల్లో అనివార్యంగా పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. ఇలా పలు యూనియన్లు సింగరేణిలో కీలకంగా పనిచేస్తున్నప్పటికీ అంతర్గతంగా ఏర్పడిన వైరుధ్యాల కారణంగా ఎన్నికల్లో పోటీకి దూరంగా పరిస్థితి నెలకొంది.

ఐఎన్‌టీయూసీని ఆదరించండి

యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.జనక్‌ప్రసాద్


మాట్లాడుతున్న బి.జనక్‌ప్రసాద్

గోదావరిఖని: సింగరేణిలో 6వ సారి జరుగనున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్‌ను ఆదరించి గెలిపించాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.జనక్‌ప్రసాద్ కోరారు. బుధవారం ఆర్జీ–1 ఏరియా వర్క్‌షాప్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన అనేక సమస్యలు ప్రస్తుతం గుర్తింపు కార్మిక సంఘం అసమర్థతో అమలుకు నోచుకోలేదన్నారు. ముఖ్యంగా మైనింగ్ స్టాఫ్, క్లరికల్, ఈపీ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డ్స్, ట్రేడ్స్‌మెన్లు, పారామెడికల్ సంబంధిత కార్మికులకు క్యాడర్ స్కీం అమలు చేయించలేకపోయిందన్నారు. టీబీజీకేఎస్ అవగాహన లోపంతో పారామెడికల్ సిబ్బంది నష్టపోయారని తెలిపారు. ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి నాయకత్వంలో హక్కులు సాధించేందుకు రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించాలని కోరారు. అనంతరం యూనియన్‌లో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.నర్సింహారెడ్డి, ముఖ్య ఉపాధ్యక్షులు బడికెల రాజలింగం, ఆర్జీ రీజియన్ ప్రధాన కార్యదర్శి పి.ధర్మపురి పాల్గొన్నారు.

ఒప్పందం కాకుంటే సమ్మెకు దిగుతాం

హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

శ్రీరాంపూర్: బొగ్గుగని కార్మికుల వేతనాల పెరుగుదల కోసం గురువారం ఢిల్లీలో జరిగే వేజ్‌బోర్డు చర్చల్లో ఒప్పందం జరుగకుంటే సమ్మె చేస్తామని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ తెలిపారు. బుధవారం ఆయన శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల రాంచీలో జరిగిన వేజ్‌బోర్డు చర్చల్లో ఒప్పందం జరిగినట్లు కొందరు ప్రచారం చేస్తున్నారని అందులో పూర్తిగా తేలలేదన్నారు. గురువారం జరిగే చర్చలే ఎంతో ప్రధానమైనవన్నారు. ఇందులో వేతన పెరుగదల 21 శాతం తగ్గకుండా, స్పెషల్ అలవెన్సు 4 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా 12.5 శాతం అండర్ గ్రౌండ్ అలవెన్సును ఏమాత్రం తగ్గించినా ఊరుకోమన్నారు. అన్ని అలవెన్సుల్లో 21 శాతం పెరుగదల కనిపించాలని డిమాండ్ చేశారు. అలాగైతేనే ఒప్పందం చేసుకుంటామని లేకుంటే సమ్మెకు దిగుతామన్నారు. శ్రీరాంపూర్‌లో అధికారులు టీబీజీకేఎస్‌కు భయపడి పని చేస్తున్నారని ఆరోపించారు. వారసత్వ ఉద్యోగాలు పోవడానికి, గోల్డెన్‌హ్యాండ్ షేక్‌తో వేలాది మంది ఉద్యోగులను వదిలి వెళ్లడానికి, డిస్మిస్ కావడానికి ఏఐటీయూసీ యూనియన్ కారణం అన్నారు. ఆయూనియన్‌కు ఓటేస్తే ఓటు మురిగిపోతుందన్నారు. ఈ ఎన్నికలతో కార్మికుల జీవితాలు ముడిపడి ఉన్నాయన్నారు. ఈ సారి హెచ్‌ఎంఎస్‌ను ఆదరించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యూనియన్ బ్రాంచీ సెక్రెటరీ ఉపాధ్యక్షుడు పేరం రమేశ్, తిరుపతిగౌడ్, నాయకులు తిప్పారపు సారయ్య, కొండేటి శ్రీనివాస్, నర్సింగ్‌రావు, కాల్వ శ్రీనివాస్, అశోక్, మల్లయ్య, బానయ్యలు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ -ఐఎన్‌టీయూసీ దోస్తీ?

26న హైదరాబాద్‌లో రెండు సంఘాల నేతల భేటీ

గోదావరిఖని/కోల్‌బెల్ట్(భూపాలపల్లి): సింగరేణిలో అక్టోబర్ 5వ తేదీన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కార్మిక సంఘాలు పొత్తులపై దృష్టి సారించాయి. ఈ ఎన్నికల్లో కీలక సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ కలిసి పోటీ చేసేందుకు అంతర్గతంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అయితే పూర్తిస్థాయిలో ఒక అవగాహనకు వచ్చేందుకు ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లో ఈ రెండు సంఘాలకు చెందిన నాయకులు భేటీ కానున్నట్లు సమాచారం. సింగరేణిలో 1998లో మొదటి సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించింది. రెండో సారి, నాల్గవ సారి కూడా ఏఐటీయూసీ గెలుపొందింది. ఐదో దఫా 2012లో జరిగిన ఎన్నికల్లో టీబీజీకేఎస్ విషయం సాధించగా.. ఈ సారి ఎలాగైన విజయం సాధించాలనే లక్ష్యంతో ఏఐటీయూసీ ముందుకు సాగుతున్నది. అందులో భాగంగానే ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ యూనియన్లు ఒకే గొడుగు కిందకు వచ్చేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

స్టార్ గుర్తుపై పోటీ..

ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న జి.సంజీవరెడ్డి జాతీయ స్థాయిలో కీలకంగా పనిచేస్తున్నారు. కార్మికు సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ఇతర యూనియన్లను కలుపుకుని ముందుకు సాగుతున్నారు. ఈ తరుణంలో గతంలో సంజీవరెడ్డి సీపీఐకి చెందిన పార్లమెంట్ సభ్యుడు, ఏఐటీయూసీ జాతీయ నాయకులు గురుదాస్ దాస్‌గుప్తాతో ఐక్యంగా పనిచేసే విషయమై చర్చించినట్లు యూనియన్ శ్రేణులు చెబుతున్నాయి. దానికొనసాగింపుగా సింగరేణిలో కూడా ప్రస్తుత గుర్తింపు ఎన్నికల్లో ఈ రెండు కలిసి పోటీ చేస్తే మేలు జరుగుతుందనే అభిప్రాయానికి నాయకులు వచ్చినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ యూనియన్లకు చెందిన ముఖ్య నాయకులు భేటీ కానున్నట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో గెలిస్తే రెండు యూనియన్లు సగం సగం పదవులు తీసుకుంటారా ? లేక ఏఐటీయూసీకి 60 శాతం, ఐఎన్‌టీయూసీకి 40 శాతం పదవులు అప్పగిస్తారా? అనేది ఈ భేటీలో చర్చకు రానున్నట్లు తెలిసింది. అలాగే ఏఐటీయూసీకి చెందిన చుక్క (స్టార్) గుర్తుపై పోటీ చేయనుండగా....ఇందుకు ఐఎన్‌టీయూసీ నాయకత్వం కూడా సమ్మతించినట్లు సమాచారం. మొత్తంమీద సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ కలిసి పోటీ చేయడం ఖాయమనే సంకేతాలు రెండు యూనియన్లలోని కిందిస్థాయి క్యాడర్‌కు చేరగా...వారు కూడా ఈ కలయికపై సానుకూలంగా ఉన్నట్లు తెలిసింది.

కోడ్ ఆఫ్ డిసిప్లేన్‌ను మార్చాలి

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి


గని అధికారికి వినతిపత్రం అందజేస్తున్న రాజారెడ్డి

గోదావరిఖని: సింగరేణిలో కోడ్ ఆఫ్ డిసిప్లేన్‌ను మార్చకుండా గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తే ఒప్పుకునేది లేదని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లు, ఓసీపీలపై కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరంచి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొగ్గు పరిశ్రమలో 2017 జూన్ 18, 19, 20 తేదీల్లో ఇచ్చిన సమ్మె నోటీసు సందర్భంగా చర్చ జరిగిన సమయంలో కేంద్ర ప్రభుత్వం, బొగ్గు పరిశ్రమల యాజమాన్యం రెండు నెలల్లో 10వ వేతన ఒప్పందం చేసుకుంటామని హామీ ఇచ్చిందన్నారు. కానీ వేతన ఒప్పందంపై జరుగుతున్న చర్చల్లో కేంద్ర ప్రభుత్వం, ప్రైవేట్ బోర్డు డైరెక్టర్లు జోక్యం చేసుకొని జీతాలు, అలవెన్స్‌లపై నిరంతరం ఒత్తిడి తీసుకురావడంతో ప్రతిష్టంభన ఏర్పడిందన్నారు. దీనిని నిరసిస్తూ దేశవ్యాప్తంగా బుధవారం నిరసన తెలిపామన్నారు. వేతన ఒప్పందం ఆలస్యంపై కార్మికులలో పెరుగుతున్న అసహనం తీవ్ర పోరాటాలకు దారితీయక ముందే ఒప్పందం పూర్తి చేయాలని కోరారు. అనంతరం గనుల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో ఆర్జీ–1 కార్యదర్శి మెండె శ్రీనివాస్, తోట నరహరిరావు, ఎ.మచ్చయ్య, కె.గంగారావు, కె.రాజ్‌కుమార్, వంగల రాములు, కె.సత్తయ్య, ఎ.మహేష్ పాల్గొన్నారు.



వెండితెర



మంచిర్యాలలో..
శ్రీవెంకటేశ్వర–
జయ జానకి నాయక
ఏషియన్ శ్రీనివాస –
ఫిదా
లక్ష్మి – నేనే రాజు నేనే మంత్రి
మయూరి – నిన్నుకోరి
సీసీసీ...
తిరుమల(స్క్రీన్–1)–
జయ జానకి నాయక
దేవి(స్క్రీన్–2) –
లై

పైపులను తొలగించరూ!

మంచిర్యాలటౌన్: పట్టణంలోని మార్కెట్ రోడ్డులో రోడ్డును తవ్వి పైపులను అలాగే వదిలేశారు. దుకాణాల సముదాయాలు ఉన్న ఈ ప్రాంతంలో నిత్యం రద్దీగా ఉంటోంది. వాహనాలను నిలిపేందుకు సైతం ఇక్కడ స్థలం దొరకడం కష్టం. దీంతో మార్కెట్‌కు వచ్చే వారితో పాటు, దుకాణాల యజమానులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే పైపులను తొలగించి, గుంతను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.



రోడ్డు పక్కనే తవ్వి వదిలేసిన పైపులు

Zone Guide

రేపు సదరం క్యాంపు ఉండదు

మంచిర్యాలటౌన్: ఈ నెల 25 శుక్రవారం మంచిర్యాల ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించే సదరం క్యాంపు నిర్వహించడం లేదని ఆసుపత్రి సూపరిండెంట్ యశ్వంత్‌రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినాయకచవితి పండుగను పురస్కరించుకుని సెలవు ఉన్నందువల్ల క్యాంపు నిర్వహించడం లేదని, తదుపరి క్యాంపు నిర్వహించే తేదీని త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.

26న కబడ్డీ పోటీలు

మంచిర్యాలస్పోర్ట్స్: ఈనెల 26న మంచిర్యాల జిల్లా స్థాయి అండర్–17 విభాగం కబడ్డీ పోటీలను శ్రీరాంపూర్‌లోని విశ్వశాంతి హైస్కూల్‌లో నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఆర్.రాజయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు 26న ఉదయం 9గంటల లోపు పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి రిపోర్టు చేయాలని కోరారు. జనవరి1, 2001 తర్వాత జన్మించిన బాలురు 57 కిలోలు, బాలికలు 53 కిలోల లోపు ఉండాలని, ప్రతి పాఠశాల నుంచి ఏడుగురు విద్యార్థులు మాత్రమే పోటీలో పాల్గొనాల్సి ఉంటుందని వివరించారు. ఆసక్తిగల క్రీడాకారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని ఆయన కోరారు.

25న కవిసమ్మేళనం

మంచిర్యాలటౌన్ : తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈనెల 25న నిర్వహించనున్న కవి సమ్మేళనాన్ని విజయవంతం చేయాని జాగృతి సభ్యులు కోరారు. 25న టీఎన్జీవోస్ ఫంక్షన్‌హాలులో సాయంత్రం 5 గంటలకు కవి సమ్మేళనం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి హాజరవుతారని తెలిపారు. జిల్లా కన్వీనర్ల్ ప్రేంరావు, కోకన్వీనర్ లక్ష్మణ్, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ తిరుమల, యువజన విభాగం జిల్లా కన్వీనర్ హరీష్‌గౌడ్, బెల్లంపల్లి కన్వీనర్ సిడాం శంకర్, మాంతయ్య పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల కమిటీ ఎన్నిక

మంచిర్యాలటౌన్ :మంచిర్యాల మున్సిపాలిటీలోని ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల నూతన కమిటీని బుధవారం సంఘం గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గజెంగి మళి, ఉపాధ్యక్షులుగా ఆవునూరి గురువయ్య, పెరుక రవి, రామకృష్ణ, సెక్రెటరీలుగా ఎండీ సలీమ్, ఎండీ సాదిక్, జాయింట్ సెక్రెటరీలుగా సంకె దిలీప్ కుమార్, సుదమల్ల విక్రమ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఆవునూరి రాయలింగు, ఎస్‌కె. అన్వర్, కార్యదర్శులుగా రావుల సతీశ్, చిలుముల నరేశ్, ముఖ్య సలహాదారులుగా పెరుక ఎల్లయ్య, ఎండీ కబీర్, బంజవరం రవి, బోయిని తిరుపతి, సభ్యులుగా కొండ లింగయ్య, కుర్మిల్ల శేఖర్, పెరుక నరేశ్, జాజి శంకర్, ఎస్‌కె. హైమద్, కానాజి శ్రీనివాస్, ఉస్కమల్ల సంపత్, కుమ్మరి భీమ్‌రాజ్, కొలపూడి ఎడ్వర్డ్, పిట్టల శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు.

పాఠశాలకు భవనం కేటాయించాలి

మంచిర్యాలరూరల్(హాజీపూర్) :రాపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు శాశ్వత భవనం కేటాయించాలని కోరుతూ బుధవారం సర్పంచ్ మేసు యేసు మణి ఆధ్వర్యంలో గ్రామస్తులు జిల్లా ఉప విద్యాధికారి మహ్మద్ అబ్దుల్లా ఘనికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఊట్నూరి రాజనర్సు, అనుమండ్ల శ్రీనివాస్, ఊట్నూరి బాపు, గూడ గట్టయ్య, ఏ.అబ్రహం, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎనగందుల కృష్ణమూర్తి, కార్యదర్శి మోటపలుకుల తిరుపతి పాల్గొన్నారు.

ఖరీఫ్ లోగా గోదాంల నిర్మాణాలు పూర్తి

దండేపల్లి: లక్సెట్టిపేట వ్యవసాయ మార్కెట్ పరిధిలోని దండేపల్లి మండలం లింగాపూర్‌లో నిర్మిస్తున్న సబ్‌యార్డు గోదాంల నిర్మాణం పనులను ఖరీఫ్ లోగా పూర్తి చేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ బియ్యాల తిరుపతి తెలిపారు. వైస్‌ఎంపీపీ ఆకుల రాజేందర్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగయ్య, సర్పంచ్‌లు శ్రీనివాస్, భూమన్న, ఎంపీటీసీ నారాయణ, నాయకులు శివలాల్, సుబాష్, అశోక్, మహేష్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ ఉద్యోగుల సమ్మె

లక్సెట్టిపేట: కేంద్ర ప్రభుత్వం గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులకు వర్తింపజేసే 7వ పే కమీషన్‌ను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అందుకు నిరసనగా మండల కేంద్రంలోని పోస్టల్ ఉద్యోగులు బుధవారం స్థానిక పోస్టాఫీస్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు అన్నం రమేష్, ఉపాధ్యక్షుడు అంకతి మల్లయ్య, సహాయ కార్యదర్శి గుంపుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతులనే ప్రతిష్టించాలి



జన్నారం : ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



దండేపల్లి : ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

దండేపల్లి: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మట్టి వినాయకులనే ప్రతిష్టించాలని కోరుతూ, జైభారత్, ఆధర్యంలో బుధవారం దండేపల్లి లో ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జైభారత్ జిల్లా అధ్యక్షుడు సలీం, పర్యావరణ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు గోళ్ల రాజమల్లు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలతో పర్యావరణానికి హానీ కలుగుతుందని, ప్రతి ఒక్కరు నవరాత్రి ఉత్సవాల్లో మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో జైభారత్, పర్యావరణ పరిరక్షణ సమితీ నాయకులు లతీఫ్, సుద్దాల జ్యోతి, ఏఎంసీ వైస్‌చైర్మన్ శంకర్ రావు, మున్నూరు కాపు సంఘం మండల నాయకులు సగుణాకర్, లింగారెడ్డి, సత్యం, రమేష్, వివిధ పార్టీల నాయకులు ఉదయ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మట్టి వినాయకులనే ప్రతిష్టించాలని కోరుతూ, దండేపల్లి మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. 'మట్టి గణపతి–మహాగణపతి' అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. దండేపల్లి కస్తూర్బా విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేసి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వాటిని ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో దండేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పాండురంగప్పా, జైభారత్, పర్యావరణ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు సలీం, రాజమల్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జన్నారం: మట్టి వినాయకులనే ప్రతిష్టించాలని కోరుతూ బుధవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎంఈవో విజయ్‌కుమార్ ఆదేశాల మేరకు మట్టి విగ్రహాలతో ర్యాలీ చేస్తూ అవగాహన కల్పించారు. మండల కేంద్రంతో పాటు చింతగూడ, కవ్వాల్, కలమడుగు గ్రామాలలో విద్యార్థులు మట్టి వినాయకులతో ర్యాలీ నిర్వహించారు. రంగుల వినాయకులతో వాతవరణంలో కలుషితం అవుతుందని, మట్టి వినాయకులతో ఎలాంటి ముప్పు ఉండదని సూచించారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశం

శ్రీరాంపూర్: నస్పూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. లక్షెట్టిపేట, హాజీపూర్, నస్పూర్, భీమారం, జైపూర్ మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లోని తెలుగు భాషా బోధకులు, 40 మంది పండితులు పాల్గొన్నారు. మాదిరి బోధన కొత్తబాట పాఠంను అతిశయోక్తులతో, లోకోక్తులతో ఉదాహరణలతో పాఠాన్ని బోధించారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్‌లు పులిజాల వేణుగోపాల్‌రావు, తాడోజు సత్యనారాయణ ఉపాధ్యాయులు సుధారాణి, సత్యనారాయణచారి, మహేందర్‌రెడ్డి, సంతోశ్‌కుమార్, నీలాదేవి, రాజేశ్వరీ, సంధ్యారాణి పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి వినూత్న నిరసన

మంచిర్యాలరూరల్(హాజీపూర్) :హాజీపూర్ మండలంలోని రాపల్లి స్టేజీ నుంచి రాపల్లి పునరావాస కాలనీ వరకు మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యంపై బీజేపీ, బీజేవైఎం, హనుమాన్ యూత్ సంయుక్త ఆధ్వర్యంలో యువతీ, యువకులు, విద్యార్థులు వినూత్న నిరసన తెలిపారు. బుధవారం రాపల్లి స్టేజీ వద్ద బురదమయంగా మారిన రహదారిపై విద్యార్థులు, యువతీ, యువకులతో కలిసి వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎనగందుల కృష్ణమూర్తి, బీజేవైఎం నాయకుడు బొలిశెట్టి అశ్విన్‌రెడ్డిలు మాట్లాడారు. నరేశ్, హరీశ్, సంతోశ్, వంశీ, రాకేశ్, యువకులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన సీఐకి సన్మానం

మంచిర్యాలటౌన్ :మంచిర్యాల పట్టణంలో సీఐగా విధులను నిర్వర్తించి ఇటీవలే రామగుండం కమిషనరేట్‌కు బదిలీపై వెళ్లిన సీసుధాకర్‌ను బుధవారం వివేకవర్ధిని డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యం, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి ఉదారి చంద్రమోహన్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదర్శపాఠశాల విద్యార్థులకు ప్లేట్ల వితరణ

దండేపల్లి: మండలంలోని లింగాపూర్ ఆదర్శ పాఠశాలకు వైస్‌ఎంపీపీ ఆకుల రాజేందర్, గూడెం ఎంపీటీసీ ముత్తె నారాయణ, పీఏసీఎస్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్, నాయకుడు నెల్కి సుభాష్ మధ్యాహ్న భోజన పథకం కోసం 500 ప్లేట్లను విరాళంగా అందించారు. లక్సెట్టిపేట ఏఎంసీ చైర్మన్ బియ్యాల తిరుపతి చేతుల మీదుగా బుధవారం విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు భూమన్న, శ్రీనివాస్, నాయకులు లింగన్న, శివలాల్, రవి, రాజన్న, మహేష్, వెంకటేష్, అశోక్, అంజన్న, శ్రీనివాస్, పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చైతన్యస్రవంతి, వైస్ ప్రిన్సిపాల్ నాగవర్మ, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు



మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం –50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరీ 2) జౌల్
3) కిలోకెలరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) $\alpha : \beta : \gamma = 1 : 3 : 2$
2) $\alpha : \beta : \gamma = 3 : 2 : 1$
3) $\alpha : \beta : \gamma = 2 : 3 : 1$
4) $\alpha : \beta : \gamma = 1 : 2 : 3$

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకాదు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరి మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమినియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అథమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ఫ్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్

44. థర్మాస్ ఫ్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అథమ పరావర్తనం
2) అథమ శోషణం, అథమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అథమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంటే ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళలో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 2	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

IBPS RRB Special Reasoning

Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

Person	Instrument	Profession
1) R	Guitar	Professor
2) S	Sitar	Doctor
3) T	Trumpet	Author
4) U	Saxophone	Choreographer

5) None of these

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?
1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.

The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers. Mrs. Reena and her mother-in-law both are Lawyers

Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ

ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ

iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.

iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648 2) δ24688
3) δ26488 4) δ28648
5) δ26848

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression 'A < C ≥ B = D ≤ E' is definitely true?
1) A ≤ D 2) E = C 3) D > C
4) E < B 5) None

24. In which of the following expressions will the expression 'L > P' be definitely false?
1) L > M ≥ N = P
2) P = N ≥ L > M
3) P ≤ M ≤ N < L
4) L > M = N ≥ P
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that 'V > Z' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 2) 3 3) 1
4) 2 5) 5 6) 4

(7-12):

T	V	U	S	R
↑	↑	↑	↑	↑
M	O	P	Q	N

7) 4 8) 5 9) 4
10) 2 11) 2 12) 2

(13-15):



13) 1 14) 3 15) 2 16) 5
17) 4 18) 3 19) 2 20) 1

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.


22) 1; Only I follows.


23) 5; None of the expression follows.

24) 2; P = N ≥ L > M. Hence, P > L is definitely true and L > P is definitely false.


25) 4; V>W≥X > Z. Hence, V > Z

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగుతుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగ వచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకో వచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాలలోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి



దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

మంచిర్యాలస్పోర్ట్స్: గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు హైదరాబాద్‌లోని బీఐఆర్‌ఈడీ–రాజేంద్రనగర్ సంస్థ ఉచిత శిక్షణ ఇవ్వడానికి దరఖాస్తులను ఆహ్వాని స్తున్నట్లు మంచిర్యాల డీవైఎస్‌వో శ్రీకాంత్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల వారు వచ్చేనెల 7వ తేదీలోపు ఠీఠీఠీ. ఛీజీట్ఛ్ఛీ.ౌటజ వెబ్‌సైట్ ద్వారా లేదా బీఐఆర్‌ఈడీ–రాజేంద్రనగర్, హైదరాబాద్‌కు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. టెన్త్, ఇంటర్ చదివి, 19–30 ఏళ్లలోపు వయస్సు ఉన్నవారు అర్హులని తెలిపారు. శిక్షణకు ఎంపికైన వారికి ఉచిత వసతి, భోజనం ఉంటుందని, ఎలక్ట్రిషియన్, పంప్‌ఆపరేటర్, మొబైల్ సర్వీస్, పీసీ హార్డ్‌వేర్, ఆఫీస్‌ఎంఎస్‌లలో శిక్షణ ఇవ్వనున్నట్టు డీవైఎస్‌వో తెలిపారు. ఎంపికైనవారు వచ్చేనెల 12, 13 తేదీల్లో ఉదయం 9 గంటల్లోపు హైదరాబాద్‌లోని తమ సంస్థకు చేరుకోవాలని పేర్కొన్నారు. విద్యార్హతల సర్టిఫికెట్లు, రెండుసెట్ల జిరాక్స్, మూడు ఫొటోలు, ఆధార్‌కార్డు, కులం సర్టిఫికెట్ వెంట తీసుకెళ్లాల్సిందిగా ఆయన కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

మంచిర్యాలసిటీ: మంచిర్యాల జిల్లాలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేయనున్నట్లు మంచిర్యాల డీఈవో డాక్టర్ కె.రవికాంత్‌రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయులు ఈనెల 29 తేదీ సాయంత్రం 5 గంటల్లోపు సంబంధిత మండల విద్యాధికారికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

భవన నిర్మాణ కార్మికులకు వృత్తి నైపుణ్య శిక్షణ

మంచిర్యాలటౌన్: మంచిర్యాల జిల్లాలోని కార్మికశాఖలో నమోదు చేయించుకుని కార్డు కలిగి ఉన్న భవన నిర్మాణ కార్మికులకు వృత్తి నైపుణ్య శిక్షణను ఇవ్వనున్నట్లు న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ రఘునాథ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 15 రోజుల పాటు న్యాక్ ఆధ్వర్యంలో అందించే శిక్షణలో భోజన వసతితో పాటు రోజుకు రూ.300ల స్టైఫండ్, సర్టిఫికెట్‌ను అందజేయనున్నట్లు తెలిపారు. ప్లంబర్, మేషన్ ఎలక్ట్రిషియన్ విభాగాల్లో శిక్షణ ఉంటుందని, ఆసక్తి గల వారు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, భవన నిర్మాణ సంఘం నమోదు కార్డు, నాలుగు పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోలు ఈ నెల 26లోపు సీసీసీలోని న్యాక్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 98660 04325, 94927 43052, 99633 13318 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

శాంతియుతంగా జరుపుకోవాలి

- శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ ఆర్వీ కర్ణన్
- నిబంధనలకు లోబడి వేడుకలు నిర్వహించుకోవాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్


మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్వీ కర్ణన్, చిత్రంలో సీపీ దుగ్గల్


హాజరైన వివిధ సంఘాల నాయకులు

మంచిర్యాలక్రైం: ఈ నెల 25 నుంచి సెప్టెంబర్ 5 వరకు నిర్వహించనున్న గణేష్ నవరాత్రుల ఉత్సావాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరు సహకారించాలని కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ సూచించారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక ఎఫ్‌సీఏ కమిటీ హాల్‌లో శాంతి కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ.. కమిటీ సభ్యులు సూచించిన సమస్యలపై అన్ని శాఖల అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామన్నారు. రామగుండం సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను నిబంధనలకు లోబడి జరుపుకోవాలన్నారు. మంటపాల వద్ద చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడినట్లు పోలీసుల దృష్టికి వస్తే వారిపై చర్యలు తప్పవన్నారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా సౌండ్ సిస్టం వినియోగించాలన్నారు. మంటపాల వద్దకు గుర్తుతెలియని వ్యక్తులు వస్తే, అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు, లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ తొమ్మిది రోజుల పాటు దొంగతనాలు సైతం జరిగేందుకు ఆస్కారం ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇన్‌చార్జి డీఆర్వో ప్రియాంక, డీసీపీ జాన్‌వెస్లీ, మంచిర్యాల, జైపూర్ ఏసీపీలు చెన్నయ్య, కవిత, మున్సిపల్ చైర్‌పర్సన్ వసుంధర, ఇన్‌చార్జి ఆర్డీవో శ్యామలాదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, వీహెచ్‌పీ పట్టణ అధ్యక్షుడు పోటు తిరుపతిరెడ్డి, ముస్లిం కమిటీ అధ్యక్షుడు మీనాజ్, పట్టణ ఇన్‌చార్జి సీఐ ప్రమోద్‌రావు, ఎస్సైలు ఆకుల అశోక్, స్వామి, జిల్లాలోని పోలీస్, ఫైర్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్‌ఐవోఎస్ పరీక్షపై డీఈవో సమీక్ష


డీఆర్పీలు, ఎంసీవోలతో మాట్లాడుతున్న డీఈవో రవికాంత్‌రావు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): సంపూర్ణ అక్ష్యరాస్యత కార్యక్రమంలో భాగంగా ఇటీవల నిర్వహించిన ఎన్‌ఐవోఎస్ అర్హత పరీక్షపై బుధవారం మంచిర్యాల వయోజన విద్యా కార్యాలయంలో డీఈవో డాక్టర్ రవికాంత్‌రావు ఆధ్వర్యంలో సమీక్ష జరిగింది. సమావేశంలో డీఆర్‌పీలు, ఎంసీవోలు పాల్గొన్నారు. 20న నిర్వహించిన ఎన్‌ఐవోఎస్ పరీక్షపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ, ఎన్‌ఐవోఎస్ పరీక్ష అనంతరం మిగిలిన నిరక్ష్యరాస్యులను గుర్తించి వారి పేర్లు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. వయోజన విద్యకు సంబంధించి కేంద్ర స్థాయి కార్యక్రమాలు ప్రతీ గ్రామంలో నిర్వహించేలా చూడాలని తెలిపారు. వయోజన విద్యా కేంద్రాల నిర్వహణ సక్రమంగా నిర్వహిస్తూ నిరక్ష్యరాస్యులను అక్ష్యరాస్యులుగా చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. వయోజన కేంద్రాలకు సరఫరా చేసిన వస్తు సామగ్రి పరిస్థితి తెలుసుకుని నివేదిక అందజేయాలని తెలిపారు. సమావేశం అనంతరం డీఈవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది నిర్మల్‌కు వెళ్తున్న ఫైజల్‌ను వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తంనాయక్, డీఆర్‌పీలు, ఎంసీవోలు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల కోసం రోడ్డెక్కిన విద్యార్థులు

జన్నారం(ఖానాపూర్): జన్నారం మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు రోడ్డెక్కారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. గంటపాటు రాస్తారోకోతో ఇరువైపులా వాహనాలు నిలిచాయి. టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు మద్దతుగా రాస్తారోకోలో కూర్చున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మండలంలో బాలికలు, బాలురు ఆర్థిక స్థోమత లేక, ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక చదువులు మానేస్తున్నారని పేర్కొన్నారు. అధికారులు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జన్నారంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కవ్వాల్ ఎంపీటీసీ రియాజొద్దీన్, కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షుడు పేరం శ్రీనివాస్, టీడీపీ మండల అధ్యక్షుడు తాళ్లపెల్లి రాజేశం, విద్యార్థి సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ పాట్కూరి ప్రశాంత్, ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు నందనకారి మహేశ్, ఎన్ఎస్‌యూఐ నాయకుడు మంద రాజేశ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రాజరావు, నాయకులు మహేశ్, ఇందయ్య తదితరులున్నారు.


రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

గ్రీన్‌కోర్ ఆధ్వర్యంలో హరిత గణపతులు


మట్టి గణపతుల తయారీపై శిక్షణ ఇస్తున్న గుండేటి యోగేశ్వర్

మంచిర్యాలటౌన్: మంచిర్యాల జిల్లా కేంద్రంలో బుధవారం గ్రీన్‌కోర్, విద్యాశాఖ, అటవీశాఖ ఆధ్వర్యంలో మట్టి గణపతుల తయారీపై శిక్షణ ఇచ్చారు. జిల్లా అటవీశాఖ అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ గ్రీన్‌కోర్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను తయారు చేసి, వాటిని ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రత్యేకత ఉందని, మట్టితో తయారు చేసే వినాయకుల ప్రతిమలో మొక్కలు పెరిగేందుకు అవసరమైన విత్తనాలను ఉంచి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వినాయకుడికి పూజల అనంతరం చెట్ల నీడన, ఇంటి సమీపాల్లో నిమజ్జనం చేసినప్పుడు అందులోని విత్తనాలు మొక్కలుగా మారి, చెట్లుగా ఎదుగుతాయన్నారు. అందుకే దీనిని హరిత గణపతి అని పిలుస్తున్నామని పేర్కొన్నారు. మట్టి గణపతుల ఆవశ్యకాన్ని తెలిపేలా చిన్నారులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అటవీశాఖ కార్యాలయంలో మట్టి గణపతుల తయారీ శిక్షణ అందించారు. హరిత గణపతులను ఆకర్షనీయంగా చేసిన విద్యార్థులకు గ్రీన్‌కోర్, కాలుష్య నియంత్రణ మండలి వారిచే ప్రశంస పత్రాలను డీఈవో రవికాంత్ చేతుల మీదుగా అందజేశారు. ఇందులో గ్రీన్‌కోర్ ప్రతినిధి విద్యాసాగర్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఎఫ్ఆర్వో అప్పయ్య, ఎఫ్‌డీవో జె. వెంకటేశ్వర్‌రావు, బీట్ ఆఫీసర్ రేపతి, ప్రధానోపాధ్యాయులు రాజేశం గౌడ్, గ్రీన్‌కోర్ శిక్షకులు గుండేటి యోగేశ్వర్ పాల్గొన్నారు.



ప్రహరీ లేక విద్యార్థులకు పాట్లు



కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల

భీమారం: ఎదురుగా అడవి ఎప్పుడు ఎలాంటి కీటకాలు వస్తాయనేది తెలియని పరిస్థితి నెలకొంది భీమారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం. చుట్టూ ప్రహరీ లేక పోవడంతో రక్షణ కరువైంది. దాదాపు 200 పైగా బాలికలు ఉన్న ఈ పాఠశాలకు రక్షణ కోసం ప్రహరీ నిర్మించాల్సిన అవసరం ఉంది.

వాట్సప్ చేయండి

మీ దృష్టికి వచ్చిన సమస్యలు.. మీ చుట్టూ జరిగే అవినీతి అక్రమాలు.. ఆసక్తికర విశేషాలు ఏవైనా సరే... లక్షలాది మందితో పంచుకోవాలనుకుంటున్నారా? అయితే వాటిని మాకు పంపండి. దీనికోసం మీరు చేయాల్సిందల్లా మీరు గమనించిన అంశాల్ని మీ ఫోన్‌లో బంధించి మాకు వాట్సప్ చేయడమే. ప్రాధాన్యతను బట్టి వాటిని మేం ప్రచురిస్తాం. మరెందుకాలస్యం క్లిక్‌మనిపించండి.. వాట్సప్ చేయండి.

మా ఫోన్‌నంబర్ 8790811433

ఆరుదాటితే ‘అడ్డా’

- అంగన్‌వాడీ ఎదుట ఖాళీ సీసాలు పగుల గొట్టి మందుబాబుల ఆగడాలు
- నడవడానికి చిన్నారులకు ఇబ్బందులు

మందమర్రిరూరల్: ఊరు రామకృష్ణాపూర్ గ్రామం పొలిమేర మందుబాబులకు అడ్డాగా మారింది. రాత్రి 7 అయ్యిందంటే చాలు సిగరెట్ పెట్టెలు, బీరు బాటిళ్లతో 3వ జోన్ నుంచి గ్రామానికి వెళ్లే దారిలో నాలాపై ఉన్న మోరిపై దర్శనం ఇస్తున్నారు. ప్రతిరోజు బైకులు, ఆటోల్లో వచ్చి మద్యం బాటిళ్లు, సిగరెట్ పెట్టెలతో టైంపాస్ చేస్తున్నారు. నాలాపై ఉన్న మోరి దగ్గర వీధి దీపం లేకపోవడం, కొంచెం దూరం వరకు ఇళ్లు లేకుండా నిర్మానుష్యంగా ఉండడంతో ఈ స్థలం మందుబాబులకు అడ్డాగా మారింది. ఎక్కువ శాతం కాలేజీల్లో చదివే విద్యార్థులు, యువకులు మోరి మీద కూర్చొని రాత్రి 12 గంటల వరకు విందులు చేసుకుంటున్నారు. అదే దారివెంట రాత్రి 9గంటల వరకు వివిధ స్థలాల్లో పనిచేసే మహిళలు, ట్యూషన్లకు వెళ్లే విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇలాంటి దారిపై ప్రతిరోజు మందుబాబులు విందులు చేసుకుంటూ జల్సాలు చేస్తున్నారు.

కొరవడిన పోలీసుల పహారా..

మందమర్రి పట్టణంలో ప్రతిరోజు రాత్రుళ్లు పోలీసుల పహారా ఉన్నా, అది కేవలం 3వ జోన్‌లోని లయోలా స్కూల్ వరకు వచ్చి వెళ్తుంటారు. లయోలా స్కూల్ నుంచి గ్రామ పొలిమేర ప్రారంభం అవుతుంది. ఎస్సీ కాలనీ వైపు పోలీసుల పహారా అంతగా లేకపోవడంతో గ్రామంలో ప్రతిరోజు కొన్నిచోట్ల గుడుంబాను తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు సమాచారం.

అంగన్‌వాడీముందు మందుబాటిళ్లు..

మందుబాబుల ఆగడాలు పొలిమేరతో ఆగకుండా నేరుగా గ్రామం నడిబొడ్డులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం వరకు వచ్చాయి. మంగళవారం రాత్రి నలుగురు యువకులు ద్విచక్ర వాహనాలపై వచ్చి అంగన్‌వాడీ భవనం ముందు కూర్చుని బీరుబాటిళ్లతో విందు చేసుకున్నారు. అనంతరం బాటిళ్లను అక్కడే వదిలేసి వెళ్లారు. గ్రామంలోని అంగన్‌వాడీలో విద్యార్థుల పేర్లు నమోదు చేసుకోవడం, అంగన్‌వాడీకి చిన్నారులను తీసుకువచ్చే మహిళలు, పౌష్టికాహారం కోసం అందించే గుడ్లు, మధ్యాహ్న బోజనం చేయడానికి గర్భిణులు, బాలింతలు వస్తుంటారు. ఇంత ప్రాముఖ్యత ఉన్న అంగన్‌వాడీ భవనం ముందు మందుబాబులు విందు చేయడం చర్చానీయాంశం అయ్యింది. దీనిపై గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రుళ్లు గ్రామంలో జనసంచారం తక్కువగా ఉండడంతో మందమర్రి పట్టణంలోని పలు లైన్లలోని యువకులు గ్రామ సమీపంలోని నిర్మాణుష ప్రాంతాల్లో మందుపార్టీలను జరుపుకుంటున్నారని, కొంత మంది యువకులు రాత్రుళ్ల గ్రామంలో బైకులతో స్పీడుగా వెళ్తున్నారని, గ్రామంలో నిర్మానుష్యంగా ఉండే స్థలంలో విందులు చేసుకుంటున్నారని గ్రామస్తులు సాక్షికి తెలిపారు.



అంగన్‌వాడీ కేంద్రం ఎదుట వదిలేసిన బాటిళ్లు

మట్టి గణపతులను పూజించాలి

కోటపల్లి: మట్టితో చేసిన గణపతులను పూజించడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఎంఈవో జగన్ అన్నారు. బుధవారం మండలంలోని మల్లంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించి మట్టి గణపతులపై అవగాహన కల్పించారు. మట్టితో చేసిన గణపతులను పూజించడం వల్ల పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని, మండలంలో వినాయక చవితిని పురస్కరించుకుని మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని కోరారు. అనంతరం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన విగ్రహాలను ప్రతిష్ఠించడం వల్ల భవిష్యత్‌లో చాలా ఇబ్బందులు కల్గుతాయని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో సమగ్ర సర్వే

మందమర్రి: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో సమగ్ర సర్వే నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కళాశాలలోని సమస్యలు, ఇతర వివరాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నగర కార్యదర్శి అజయ్ మాట్లాడుతూ కళాశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కళాశాలల్లో నెలకొన్న సమస్యల్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే తమ ధ్యేయమని, అందుకనే ఈ సర్వే జరుపుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు బచ్చలి శ్రావణ్, జి.స్వామి, వి.శ్రీధర్, సాయిక్రిష్ణ, అభిషేక్ పాల్గొన్నారు.

పోస్టల్ ఉద్యోగుల సమ్మె విజయవంతం

చెన్నూర్: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పోస్టల్ ఉద్యోగులు చేస్తున్న దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం చెన్నూర్ పరిధిలోని పోస్టల్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి మండలాలకు చెందిన బీపీఎంలు సమ్మెలో పాల్గొనడంతో సమ్మె విజయవంతమైంది.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

అభివృద్ధి కోసం పని చేస్తా..

జైపూర్: తన జీవితం ప్రజాసేవకే అంకితమని నిరుపేద ప్రజలకు సేవ చేయడానికి తన ఎమ్మెల్యే పదవిని వినియోగిస్తున్నట్లు చెన్నూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు తెలిపారు. ఉమ్మడి జైపూర్ మండల టీఆర్‌ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి విప్ ఓదెలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి మండల టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తమ ఇబ్బందులను, సలహాలను విప్ ఓదెలు దృష్టికి తీసుకువచ్చారు. సర్పంచులకు, ఎంపీటీసీలకు నిధులు లేక ప్రజల సమస్యలు పరిష్కరించడం లేదని ప్రజాప్రతినిధులు వాపోగా కొత్తగా పార్టీలో చేరినవారికి ప్రాధాన్యత కల్పించడం ముందు నుంచి పార్టీలో పని చేస్తున్నవారు అసమ్మతి నెలకొందని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మెండ హేమలత, జెడ్పీటీసీ జర్పుల రాజ్‌కుమార్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు గోనే నర్సయ్య, మండల అధ్యక్షుడు మంతెన లక్ష్మణ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చల్ల విశ్వంభర్‌రెడ్డి, దాసరి మధునయ్య, స్థానిక సర్పంచ్ భీమిని రాజయ్య, టీఆర్‌ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జిలు చేకుర్తి సత్యనారాయణరెడ్డి, బేతు తిరుపతిరెడ్డి, చెన్నూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్లు రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, కలగూర రాజ్‌కుమార్, జిట్ట దేవయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విప్ ఓదెలు

సొంత నిధులతో రోడ్డు నిర్మాణం

చెన్నూర్: పట్టణంలోని గెర్రెకాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి అన్నారు. గెర్రె కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డు బురదమయంగా ఉందని బయటికి రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు విన్నవించారు. బుధవారం కాలనీ సందర్శించి సొంత ఖర్చులతో యుద్ధప్రాతిపదికన మెటల్ రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మైదం కళావతి, బాపు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణ పనులు పర్యవేక్షిస్తున్న రాజిరెడ్డి

వారసత్వ ఉద్యోగాల కోసం టీఎన్‌టీయూసీ పోరు



మాట్లాడుతున్న సంజయ్‌కుమార్

రామకృష్ణాపూర్: సింగరేణిలో వారసత్వ ఉద్యోగాల కోసం టీడీపీ అనుబంధ టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో రాజీలేని పోరు సాగిస్తామని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.సంజయ్‌కుమార్ అన్నారు. టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియామకమైన సంజయ్‌ని స్థానిక యూనియన్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏర్పాటుచేసిన సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణిలో కార్మికులు అనేక సమస్యల ఎదుర్కొంటున్న గుర్తింపు సంఘం గాని జాతీయ సంఘాలు గాని ఏ మాత్రం పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నాయని అన్నారు. డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరిస్తున్నట్లు ముఖ్యమంత్రే ప్రకటించినా నేటికి అతీగతి లేదని విమర్శించారు. వారసత్వ ఉద్యోగాల బాధ్యత సింగరేణి యాజమాన్యంపై ఉందని అన్నారు. టీడీపీ. టీఎన్‌టీయూసీ నాయకులు గోపురాజం, వెంకటేశ్, రాములు, శేఖర్, ప్రతాప్, సాగర్, అజయ్ పాల్గొన్నారు.



వెండితెర



నక్షత్రం
శ్రీనివాసటాకీస్
11.00,2.00,6.00, 9.00

మట్టి విగ్రహాలే శ్రేయస్కరం



తయారు చేసిన మట్టి విగ్రహాలతో బాలికల పాఠశాల విద్యార్థులు

మందమర్రి: గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపాల్లో మట్టి వినాయకులనే ప్రతిష్టించాలని కోరుతూ పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. బ్యానర్ పట్టుకుని కాలుష్య కారక రసాయనాలు కలిగిన రంగుల్ని, రంగుల విగ్రహాల్ని ఉపయోగరించరాదని నినాదాలు చేశారు.

Zone Guide

సమస్యలు పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ ధర్నా

చెన్నూర్: చెన్నూర్ పట్టణంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. డీఈవో వచ్చి సమస్యల పరిష్కారం కోసం హామీ ఇచ్చే వరకు ధర్నాను విరమించేది లేదని పట్టుబట్టారు. డీఈవోతో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఫోన్‌లో మాట్లాడారు. ఎంఈవోను పంపించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పది రోజుల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. డీఈవో ఆదేశాల మేరకు కస్తూరిబా పాఠశాలకు ఎంఈవో రాధాకృష్ణమూర్తి వచ్చి విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ వెలిగేలా చూడండి

మందమర్రిరూరల్: పట్టణంలోని పాత బస్టాండ్ కూడలి వద్ద ఉన్న సెంట్రల్ లైటింగ్ వెలిగేలా చూడాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యవజన విభాగం మంచిర్యాల జిల్లా ప్రదాన కార్యదర్శి గాదె సాయి కిశోర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లడుతూ రాష్ట్రీయ రహదారి పాత బస్టాండ్ కూడలికి సుమారు కిలోమీటర్ డివైడర్స్ ఉండడం వలన సెంట్రల్ లైటింగ్ వెలగక పోవడంతో రాత్రి పూట ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. కొన్ని రోజుల క్రితం వాహనం అదుపు తప్పి లైటింగ్ పోల్‌కి ఢీకొందన్నారు. ఇదివరకు అధికారుల దృష్టికి సమస్యను తీసుకుపోయినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇకనైనా అధికారులు ప్రాణపాయం జరుగక ముందే స్పందించి లైటింగ్ పోల్‌పై లైటింగ్ వెలిగేలా చూడాలని కోరారు.

రుణాల పంపిణీ ఎప్పుడో?

భీమారం: గత సంవత్సరం రుణాలు మంజూరు అయిన ఇప్పటివరకు రుణాలు ఇవ్వడం లేదని భీమారం మండలంలోని వివిధ గ్రామాల గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద రుణాలు మంజూరు కోసం ఇంటర్వ్యూలు నిర్వహించగా తాము హాజరు కాగా ఎంపిక చేసినట్లు తెలిపారు.అయితే ఎంపికయిన లబ్ధిదారులు బ్యాంకుకు వెళ్లి అడిగితే సబ్సిడీ నిధులు జమ కాలేదని అందుకే రుణాలు ఇవ్వడం లేదని అన్నారు.ఈ విషయంలో అధికారుల దృష్టికి తీసికెళ్లినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఆరోపించారు. రుణాలు ఇంతవరకు పంపిణీ కాకపోయినా తిరిగి కొత్తగా రుణాల మంజూరు కోసం నోటిఫికేషన్ వేశారని వాపోయారు.

'లాభాల వాటా ప్రకటన మోసపూరితం'

మందమర్రి: గని కార్మికుల లాభాల వాటా ప్రకటనలో సింగరేణి యాజమాన్యం మోసపూరితంగా వ్యవహరిస్తున్నదని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలెంద్ర సత్యనారాయణ విమర్శించారు. యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం అన్ని గనులు, డిపార్టుమెంట్లు, కార్యాలయాల్లో గేట్ మీటింగ్‌లు నిర్వహించారు. అనంతరం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెల్ది ప్రభాకర్, బండారి రాజేశం, ఏ.బాలాజీ, కొమురారెడ్డి, రాజు, శర్మ, దేవసాని సాంబయ్య, పున్నం శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సిహెచ్.రాందాసు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై మండిపాటు

మందమర్రిరూరల్: మండల సర్వసభ్య సమావేశం బుధవారం మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో వాడీవేడిగా సాగింది. పొన్నారం జీపీ పరిధిలోని అదిల్‌పేట్ ఎర్ర చెరువు విస్తీర్ణం కోసం కొనుగోలు చేసిన భూమి విషయంలో రూ. 1.20 కోట్ల వరకు గోల్‌మాల్ చోటు చేసుకుందని, స్థానిక శాసన సభ్యుడు, విప్ అండ దండలతో అగ్రవర్ణ అధికార పార్టీ నాయకులు అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. అసలైన రైతులకు నష్ట పరిహారం అందలేదని ఆ విషయాన్ని ప్రజలకు వార్త రాసి బట్ట బయలు చేసిన విలేకరిపై దాడి కూడా జరిగిందన్నారు. సర్పంచ్‌కు బెదిరింపులు వెళ్లాయని మండి పడ్డారు. ఎర్రచెరువు కొనుగోలు భుములపై ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గోపతి రాజయ్య, సభ్యులు పొనుగంటి భానుదాస్, వనం సత్యానారాయణ తదితర ప్రతిపక్ష నాయకులు ఎంపీపీ ద్వారా సభలో డిమాండ్ చేశారు. తహసీల్దార్ అందుబాటులో లేరని తెలపడంతో సభను వాకౌట్ చేశారు. ఎంపీపీ బొలిశెట్టి కనుకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జెడ్పీటీసీ సుదర్శన గౌడ్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంఈవో జాడి పోచయ్య, వ్యవసాయాధికారి సుజాత, డాక్టర్ రవి ఎలక్ట్రికల్ ఏఈ అన్నం రమేశ్, తదితర అధికారులతో పాటు గ్రామ పంచాయతీల సర్పంచులు కమలా మనోహర్ రావు, గోదరి ఉమ, సంజీవరావు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



బయటకు వచ్చిన సభ్యులు

వేతనాలు పెంచాలని కార్మికుల ధర్నా

మందమర్రి: తెలంగాణలోని అన్ని మున్సిపాలిటీ కార్యాలయాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని సీఐటీయూ నాయకులు కాసర్ల రాజలింగు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజలింగు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు కార్మిక మంత్రిని, శాఖ కార్యదర్శిని కలవడానికి జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ వెళితే అనుమతి ఇవ్వలేదని వాపోయారు. ప్రభుత్వం నిర్ణయం వల్ల అన్ని మున్సిపాలిటీల్లో పని చేస్తున్న 35 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీ యూ నాయకులు చెన్న రాజం, సంగి పోషం, పోషు, లక్ష్మి, నారాయణ, గట్టయ్య పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

చెన్నూర్: పట్టణంలోని ఎనగుట్ట (ఎమ్మెల్యే) కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సాద్విక్ జిరాక్స్ సెంటర్ యజమాని వొల్లాల మహేశ్ 30 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పుట్ట శ్రీనివాస్, ఉపాధ్యాయులు సిరంగి పవన్‌కుమార్ పాల్గొన్నారు.



అందజేసిన నోటు పుస్తకాలతో విద్యార్థులు

కార్మికులకు 30 శాతంచెల్లించాలి

జైపూర్: 2016-2017వాస్తవాల లాభాల ప్రకారం కార్మికులకు 30శాతం లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జైపూర్ మండలం ఇందారం1ఏ గని మేనేజర్ ఓదెలుకు వినతి పత్రం అందజేశారు. సమావేశంలో ఏఐటీయూసీ శ్రీరాంపూర్ ఏరియా ట్రేడ్‌మెన్ ఇన్‌చార్జి ఎ.వేణుమాధవ్, నాయకులు మురళి, మధుకర్, పోషం. రాజేంద్రప్రసాద్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ పక్వాడాను పకడ్బందీగా నిర్వహించాలి

మందమర్రి: గనుల్లో, డిపార్టుమెంట్లలో సంక్షేమ కార్యక్రమాలతో పాటు స్వచ్ఛ పక్వాడాను పకడ్బందీగా చేపట్టాలని కార్పొరేట్ జీఎం(వెల్ఫేర్ అండ్ పీఈఆర్) స్పష్టం చేశారు. మందమర్రిలోని ఇల్లందు క్లబ్‌లో బుధవారం మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలకు చెందిన అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రాంతాల్లో సంక్షేమ కార్యక్రమాల్ని కార్మికులకు క్షేత్రస్థాయిలో అందేలా చూడాలన్నారు. స్వచ్ఛ పక్వాడాలో అత్యుత్తమ మార్కులు సాధించి ఏరియాకు ఉత్తమ అవార్డు వచ్చేలా అధికారులు కృషి చేయాలని కోరారు. సమావేశంలో మందమర్రి జీఎం ఎం.రాఘవులు, కార్పొరేట్ పీఎం ఎస్.రమేశ్, డీజీఎం(పర్సనల్) గోవిందరాజు, బెల్లంపల్లి డీజీఎం కిరణ్, డీజీఎం బీఆర్.దీక్షితులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయం చేయాలి

జైపూర్: సమగ్ర సేంద్రియ వ్యవసాయం లాభసాటిదని రైతులు సమగ్ర సేంద్రియ వ్యవసాయం చేయాలని చెన్నూర్ వ్యవసాయశాఖ ఏడీఏ సురేశ్‌కుమార్ తెలిపారు. జైపూర్ మండలం శివ్వారం గ్రామంలో బుధవారం పంట సాగుపై క్షేత్రస్థాయి సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శివ్వారం గ్రామంలో సమగ్ర సేంద్రియ వ్యవసాయం చేస్తున్న తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్ వ్యవసాయక్షేత్రాన్ని పరిశీలించారు. శ్రీనివాస్‌గౌడ్ సాగు చేస్తున్న దేశీయ వరి రకాలైన కాలాభట్టి, దుదేశ్వర్, రాణికంద, రత్నచోది, జీలకర్రసాంబ వంటి రకాలు, పలు పండ్ల సాగులో పాటిస్తున్న సేంద్రియ విధానాలు, పొలం గట్లపై కంది సాగు, దేశీయ కూరగాయల సాగు, జల సంరక్షణ విధానాలను పరిశీలించారు. శ్రీనివాస్‌గౌడ్ పాటిస్తున్న పద్ధతులను అధికారులు అభినందించారు. ఏడీఏతో స్థానిక ఏఈవోలు ముత్యం తిరుపతి, అఖిల్ ఉన్నారు.



రోడ్డుకు మరమ్మతులు చేయించరూ



చెదిరిపోయిన రోడ్డు

బెల్లంపల్లి: బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మూడోవార్డులోని సీసీరోడ్డు కొన్నాళ్ల నుంచి చెదిరి పోయింది. నాలుగేళ్ల నుంచి రోడ్డు అధ్వానంగా ఉన్నా ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించు కోవడం లేదు. ఆ రోడ్డు మీద నుంచి రాకపోకలు సాగిస్తున్న ప్రజలు చెదిరిన రోడ్డుతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9701909596

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- మంచిర్యాల, కుమురంభీం జిల్లాల స్త్రీశిశు, సంక్షేమశాఖ ఆర్గనైజర్ సరోజ
- భీమినిలో మండల సర్వసభ్యసమావేశం



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న అత్తి సరోజ

భీమిని(బెల్లంపల్లి): ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని మంచిర్యాల, కుమురంభీం జిల్లాల స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆర్గనైజర్ అత్తి సరోజ అన్నారు. బుధవారం భీమిని మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ గడ్డం మహేశ్వర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్నివర్గాల ప్రజలకు అందేలా చూడాలన్నారు. గ్రామాల్లో తమను గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉంటూ ముఖ్యంగా మహిళా సర్పంచ్‌లు సేవలు చేయాలని పిలుపు ఇచ్చారు.ఎజెండా ప్రకారం ఆయా శాఖల అధికారులు తమ నివేదికలు చదివి వినిపించగా ప్రజాప్రతినిధులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆశ కార్యకర్తలు గ్రామాల్లో సక్రమంగా పని చేయడం లేదని జజ్జరవెల్లి సర్పంచ్ సంతకాన్ని జజ్జరవెల్లి ఆశ కార్యకర్త ఫోర్జరీ చేస్తున్నారని ఆ గ్రామ సర్పంచ్ నైతం నారాయణ ఆరోపించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు బియ్యం, కోడిగుడ్లను, పప్పులను అమ్ముకుంటున్నారని గ్రామసర్పంచ్ నారాయణ అన్నారు. గ్రామాల్లో విద్యుత్ లైన్లు కిందికి వేలాడుతున్నాయని వాటిని సరి చేయాలని జన్కాపూర్ ఎంపీటీసీ సభ్యుడు మాదవరపు నర్సింగరావు అన్నారు. భీమిని మండల కేంద్రంలో సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు పూర్తయినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు ప్రారంభించడం లేదని వైస్ ఎంపీపీ గడ్డం మహేశ్వర్‌గౌడ్ ఆరోపించారు. మండలంలోని ఎంపీటీసీలకు సంబంధించిన రూ.30 వేల గౌరవ వేతనం తక్కువగా వచ్చాయని ఆరు నెలల క్రితం ఫిర్యాదు చేసినప్పటికీ ఎంపీడీఓ పట్టించుకోవడం లేదని ఎంపీటీసీ సభ్యుడు సభలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో శంకర్ మాట్లాడుతూ నాలుగు రోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. అనంతరం స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి సరోజనను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఎంపీటీసీలు, సభ్యులు సన్మానించారు. ఇటీవల జిల్లా కలెక్టర్‌తో ఉత్తమ కార్యదర్శిగా అవార్డు అందుకున్న జన్కాపూర్ గ్రామ కార్యదర్శి జోసఫ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అల్లి మోహన్, టాక్స్ చైర్మన్ కర్రె శంకర్, ఏఓ విజయ్, ఎంఈఓ మహేశ్వర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పోశన్న, ఏపీఓ స్వాతి, వైద్యుడు అనీస్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విష్ణుప్రియ, పశువైద్యాధికారి హరిక, ఈఓపీఆర్‌డీ శంకర్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ ఎన్నిక

బెల్లంపల్లి: బెల్లంపల్లి ఆల్ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ జాయింట్ యాక్షన్ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా అబ్దుల్ ఖాదర్, ఉపాధ్యక్షులుగా ఖాజా మోహినొద్దీన్, చాంద్‌ఖాన్, కార్యదర్శిగా ఎంఏ.రహమాన్, సహాయ కార్యదర్శులుగా బాబుజానీ, ఎండీ.హబీబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎండీ.ముస్తాఫా, కోశాధికారిగా రసూల్ షరీఫ్, ఐదుగురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు అన్వర్‌ఖాన్, ఉపాధ్యక్షుడు ఎండీ.చాంద్‌పాషా, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండీ.మునీర్, సహాయ కార్యదర్శి ఎండీ.అన్వరొద్దీన్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

బెల్లంపల్లి: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో వర్కర్లు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కె.రాజలింగు, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె.యాకుబ్, కార్యదర్శి వి.లక్ష్మీరాజం, నాయకులు సుమన్, లక్ష్మీనారాయణ, జహంగీర్, జంషీర్ పాల్గొన్నారు.

విద్యార్థుల నీటికష్టాలు తీర్చాలి

బెల్లంపల్లి : బెల్లంపల్లిలోని ప్రభుత్వ సమీకృత బాలికల వసతిగృహం విద్యార్థినీల నీటి కష్టాలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని రాజనర్సు డిమాండ్ చేశారు. బుధవారం బాలికల వసతి గృహాన్ని సందర్శించి బాలికలు నీటి కోసం పడుతున్న ఇబ్బందులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాలమహానాడు పట్టణ అధ్యక్షుడు కాసర్ల యాదగిరి, మహిళ విభాగం పట్టణ అధ్యక్షురాలు ఎం.తిరుమల, నాయకులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

నామమాత్రంగా మండల సమావేశం



నివేదిక చదివి వినిపిస్తున్న డిప్యూటీ రేంజర్

నెన్నెల: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం నామమాత్రంగా సాగింది. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన సమావేశం ఒంటి గంటకు ముగిసింది. మండల సమావేశంలో 24 అంశాలపై చర్చ కొనసాగించాల్సి ఉండగా 18 అంశాలపై చర్చ కొనసాగింది. అధికారులు మొక్కుబడిగా తమ తమ నివేదికలను చదివి వినిపించారు. ఎస్సై భుక్య చందర్ మాట్లాడుతూ వినాయక చవితికి మండపాల నిర్వాహకులు అనుమతి తీసుకోవాలన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ తట్టు వ్యాధి నిరోధక టీకాలను మండలంలో 3 వేల మంది విద్యార్థులకు వేయించామన్నారు. ట్రాన్స్‌కో ఏఈ సదానందం మాట్లాడుతూ దీన్‌దయాల్ పథకం కింద రూ.125కే మీటర్ కోసం 1066 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. జెడ్పీటీసీ కొడిపె భారతి, పీఏసీఎస్ చైర్మన్ ఇందూరి రమేశ్, ఎంపీడీఓ రాధాకృష్ణ, ఏవో వంశీకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సొమ్య, ఏపీఎం విజయలక్ష్మి, డిప్యూటీ రేంజర్ రమాదేవి, కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

'లాభాల వాటాలో అన్యాయం చేయొద్దు'

బెల్లంపల్లి: కార్మికులకు లాభాల వాటాలో అన్యాయం చేయవద్దని ఏఐటీయూసీ బెల్లంపల్లి, గోలేటి బ్రాంచిల ఇన్‌చార్జి చిప్పనర్సయ్య, బ్రాంచి కార్యదర్శి ఎం.వెంకటస్వామి అన్నారు. బుధవారం శాంతిఖని గని వద్ద నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం లాభాల వాటాను సరిగా ప్రకటించలేదన్నారు. గతేడాది 60 మి.ట బొగ్గు ఉత్పత్తి చేస్తే సంస్థకు రూ.1,066 కోట్లు ఆదాయం రాగా ఈసారి 64 మి.ట బొగ్గు ఉత్పత్తికి కేవలం రూ.395.38 కోట్లు లాభాలు వచ్చినట్లు ప్రకటించడం సరికాదన్నారు. అనంతరం గని మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు ఫిట్ సెక్రెటరీ పి.సారయ్య, నాయకులు రత్నం రాజం, ఐలయ్య, పి.మల్లయ్య, య.శంకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

శాంతికమిటీ సమావేశం

బెల్లంపల్లి : మున్సిపల్ కార్యాలయంలో బుధవారం శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వీరన్న మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని, సామరస్య పూర్వకంగా వ్యవహరించాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతారాణి, ఎంపీపీ సుభాష్‌రావు, కమిషనర్ మల్లారెడ్డి, డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, సీఐ, ఎస్సైలు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

వేతనాలు పెంచాలి



భీమిని: కన్నెపల్లి మండలంలోని జెడ్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకురాలిగా పని చేస్తున్నా. చాలీచాలని వేతనంతో పూటగడవడం కష్టంగా ఉంది. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ మాకు వేతనంలో అధిక వ్యత్యాసం ఉంది. అధికారులు స్పందించి మాకు రూ.18 వేల వేతనం అందించాలి.

– గద్దల పద్మ, టేకులపల్లి

విద్యుత్ లైన్ సరి చేయాలి



కన్నెపల్లి మండలంలోని జన్కాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఊర్లోకి వెళ్లే కరెంట్ స్తంభాలు కిందికి వంగి ఉండటంతో వైర్లు కింది కి వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. ఇప్పటికైనా ట్రాన్స్‌కో అధికారులు స్పందించి వైర్లను సరి చేయాలి.

– కోడిపుంజుల శ్రీనివాస్, టేకులపల్లి



నేనే రాజు నేనే మంత్రి
రామకృష్ణ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15
జయ జానకి నాయక
బాలాజీ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15
జయ జానకి నాయక
వెంకటరమణ 70ఎంఎం
(కాగజ్‌నగర్)11.00,2.00,
6.00, 9.00



విద్యార్థుల స్వచ్ఛ పక్వాడ

తాండూర్ : మండలంలోని విద్యాభారతి విద్యాసంస్థల విద్యార్థులు బుధవారం స్వచ్ఛ పక్వాడ నిర్వహించారు. తాండూర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద , హన్మాన్ దేవాలయం ప్రాంగణాల్లో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించారు. అక్కడి నుంచి కిష్టంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించారు. స్వచ్ఛత విషయంలో స్ఫూర్తి కలిగించారు.

Zone Guide

నేడు గురుగుల నిమజ్జనం

బెల్లంపల్లి : పొలాల అమావాస్యను పురస్కరించుకుని కాసిపేట మండల కేంద్రంలో గురువారం గురుగుల (ప్రమిదల) నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ నేతకాని మహార్ కుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం గోపాల్ తెలిపారు. పొలాల అమావాస్య పండుగలో భాగంగా ఆడపడుచులు సాంప్రదాయబద్ధంగా మట్టితో చేసిన గురుగులు చెరువులో నిమజ్జనం చేసి ప్రత్యేక పూజలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, సంఘం రాష్ట్ర అగ్ర నాయకులు గోమాస శ్రీనివాస్, వెంకటేష్ నేత ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

వేమనపల్లి: దస్నాపూర్, ముక్కిడిగూడెం ప్రైమరీ పాఠశాలల్లో వైద్యసిబ్బంది నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సుమారు 74 మందికి ఆల్బెండజోల్ మాత్రలు అందజేసినట్లు హెల్త్ అసిస్టెంట్ లింగన్న తెలిపారు. ఏఎన్‌ఎం మాధవి, అంగన్‌వాడీ కార్యకర్త శైలజ, మమత పాల్గొన్నారు.

టీవీవీ సంతకాల సేకరణ

నెన్నెల: మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని తెలంగాణ విద్యార్థి వేదిక ఆధ్వర్యంలో బుధవారం సంతకాల సేకరణ ప్రారంభించినట్లు టీవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి కున్సోత్ సురేశ్ తెలిపారు. మండల కేంద్రంలో కళాశాల ఏర్పాటు చేస్తే నెన్నెల మండలంతో పాటు కన్నెపల్లి, భీమిని, వేమనపల్లి, మండలాలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీవీవీ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, సహాయ కార్యదర్శి సాయికిరణ్ పాల్గొన్నారు.

గ్రంథాలయం ఏర్పాటుకు వినతి

తాండూర్: మండలంలోని మాదారం టౌన్‌షిప్‌లో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని స్థానిక యువకులు బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు విన్నవించుకున్నారు. బుధవారం మాదారం టౌన్‌షిప్‌కు వచ్చిన ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించి ఆయనకు సమస్యను వివరించారు. ఆయన స్పందిస్తూ వెంటనే సింగరేణి అధికారులతో మాట్లాడతానని, లేనిపక్షంలో మండల అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి, హనీఫ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కాసిపేట : సింగరేణిలో పదో వేతనఒప్పందం సత్వార పరిష్కారం, డిపెండెంటు ఉద్యోగాలు ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం మందమర్రి ఏరియా కాసిపేటగని మేనేజర్ సైదులుకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంకెరవి మాట్లాడుతూ వేతన ఒప్పందం, వారసత్వ ఉద్యోగాల కల్పన, కోడ్‌ఆఫ్‌డిసిప్లేన్ మార్పు చేసిన తర్వాతే సింగరేణిలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

పింఛన్ 50శాతానికి పెంచాలి

బెల్లంపల్లి: సింగరేణి కార్మికులకు పింఛన్‌ను 50 శాతం కు పెంచాలని టీబీజీకేఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఫించన్‌కోసం జాతీయ కార్మిక సంఘాలు కార్మికుల అభిప్రాయాలు తీసుకోకుండానే 7శాతం రికవరికి ఒప్పందం చేసుకోవడం దారుణమన్నారు. నాయకులు నర్సయ్య, జి.రాజలింగు, అనుముల సత్యనారాయణ, కుమారస్వామి, ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోలకు శిక్షణ తరగతులు

బెల్లంపల్లి :బెల్లంపల్లి తహసీల్ కార్యాలయంలో బుధవారం వీఆర్వోలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. భూసర్వేను పురస్కరించుకుని వీఆర్వోలకు ముందస్తుగా శిక్షణ ఇచ్చారు. భూ రికార్డుల నిర్వహణ , పహణీల అమలు ఇతర అంశాల్లో అవగాహన కల్పించారు. భూ సర్వే చేసే తీరు, సమస్యలు ఉత్పత్పన్నమైతే పరిష్కరించే తీరును బెల్లంపల్లి ఆర్డీఓ. వీరన్న వివరించారు. శిక్షణ శిబిరాన్ని డీఆర్వో ప్రియాంక సందర్శించి సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు సురేష్ , సత్యనారాయణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

మట్టివినాయక ప్రతిమలతో విద్యార్థుల ర్యాలీ

కాసిపేట:మండలంలోని లంబాడి తండా జెడ్పీ పాఠశాల, ముత్యంపల్లి జెడ్పీ పాఠశాల విద్యార్థులు బుధవారం మట్టివినాయకుల విగ్రహాలతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మట్టితో చేసిన వినాయక విగ్రహాలనే పూజించాలని, పాస్టర్‌ఆఫ్‌పారిస్ ఇతర రసాయనాలతో చేసిన విగ్రహాలను తెచ్చి పర్యావరణాన్ని చెడగొట్టవద్దని సూచించారు. నేషనల్ గ్రీన్‌కోర్ జిల్లా విద్యాశాఖ అండ్ జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో ముద్రించిన పోస్టర్లను ప్రదర్శించారు. మట్టి గణపతే మహాగణపతి అని, భక్తి సమాజాన్ని బాగుచేయాలి కానీ పర్యావరణానికి చెడు చేయకూడదని సూచించారు. ఈకార్యక్రమంలో కాసిపేట సర్పంచ్ నీలరాంచందర్, ముత్యంపల్లి ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయులు తిరుమలరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ముత్యంపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

బెల్లంపల్లి: బెల్లంపల్లి మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. బుధవారం ఎంపీపీ సుభాష్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింగం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల అధికారులు, సర్పంచ్‌లు కలిసికట్టుగా పనులు చేయాలన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింగం మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు సమన్వయం కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ శాఖల అధికారులు ప్రధానంగా ఏజెండా అంశాల వారీగా నివేదికలను చదివి వినిపించారు. పశువైద్యాధికారి శంకర్‌లింగం, డిస్కం ఏఈ రాజేశ్వర్, సీడీపీవో సింధూరాణి, తాళ్లగురిజాల పీహెచ్‌సీ వైద్యుడు శివ ప్రతాప్ మాట్లాడారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి ఎంపీడీవో వివేక్‌రావు, సభ్యులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శంకర్‌లింగం

మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని ర్యాలీ

బెల్లంపల్లి :వినాయక చవితిని పురస్కరించుకుని మట్టితో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్టించాలని కోరుతూ బుధవారం బెల్లంపల్లిలో జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. పాత బస్టాండ్ జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బజారు ఏరియా మీదుగా కాంటా చౌరస్తా వరకు జనహిత సేవా సమితి సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రదర్శనలో పాల్గొన్నారు. మట్టి విగ్రహాలను చేబూని విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. గురువారం కాంటా చౌరస్తాలో ఉచితంగా మట్టి విగ్రహాలను అందజేయనున్నట్లు తెలిపారు.జనహిత సేవాసమితి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఆడెపు సతీష్, ఉపాధ్యక్షుడు జలపతి, కార్యదర్శులు ఇప్పరవి, కె.విజయ్‌కుమార్ , కోశాధికారి కైలాస్, సభ్యులు శేఖర్, రంజిత్, వెంకటేష్, సురేష్ , రాము తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

మండపాల్లో జాగ్రత్తలు పాటించాలి

రామ్మూర్తి
విద్యుత్ ఏఈ, కాసిపేట
అంశం : వినాయక మండపాలపై



కాసిపేట :చిన్నచిన్న పొరపాట్లతో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని విద్యుత్‌శాఖ ఏఈ రామ్మూర్తి తెలిపారు.

సాక్షి : అక్రమవిద్యుత్ వినియోగంపై చర్యలు ఎలా ఉన్నాయి?

ఏఈ : అక్రమ విద్యుత్ వాడకంను పూర్తిస్థాయిలో అరికడుతున్నాం. తమసిబ్బందితో పాటు విజిలెన్స్ అధికారులు తరచూ దాడులు చేస్తున్నారు.

సాక్షి :వినాయక మండపాలకు చేసే సూచనలు ఏమిటి?

ఏఈ : వినాయక మండపాల్లో చిన్నచిన్న పొరపాట్లు, నిర్లక్ష్యం ప్రాణాల మీదకు తెస్తుంది. వైరు కొండీలు వేయడం లాంటి తప్పులు చేయకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలి.

సాక్షి : రైతులకు సంబంధించిన విద్యుత్ సరఫరా ఎలాఉంది?

ఏఈ :రైతులకు రబీ నుంచి 24గంటల విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం ఆదేశాలు జారిచేయడంతో మండలంలో అన్నీ సిద్ధం చేశాం. ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు ఏబీసీబీలు సిద్ధంచేశాం.

సాక్షి :రైతులకు మీరిచ్చే సలహాలు, సూచనలు ఏమిటి?

ఏఈ : రైతులకు ఎక్కువ ప్రమాదాలు స్టార్టర్ బాక్స్ సమీపంలోనే జరుగుతున్నాయి. బాక్స్ ఇనుపది కావడంతో వైరు ఇన్సూలిన్ తెగిపోయి ప్రమాదం జరుగుతుంది. ప్లాస్టిక్ బాక్సుతో పాటు నాణ్యమైన వైరు ఉపయోగించాలి. వైరు ఇన్సూలేషన్ పోతే గుడ్డ పేగులతో సరిపెడుతుంటారు. టేపు అందుబాటులో ఉంచాలి. జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చు.

గురువారం
ఆగస్టు | 24 | 2017
సాక్షి

కుటుంబమంతా డాక్టర్లే..!

• ప్రతీ గురువారం భైంసాలో ఉచిత సేవలు

• గ్రామాల్లోనూ వైద్య శిబిరాలు

సంతోషంగా ఉంది

ఇద్దరు కొడుకులు, ఇద్దరు కోడళ్లు వైద్యవృత్తిలో కొనసాగడం సంతోషంగా ఉంది. వైద్యవృత్తిలో పేదలకు సేవలు అందించడం ఎంతో సంతృప్తిని ఇస్తోంది. నిర్మల్‌తోపాటు భైంసా పట్టణంలోనూ మా కుటుంబీకులు వైద్య సేవలు అందిస్తున్నారు. దీంతో పాటు ఇద్దరు కొడుకులు, కోడళ్లు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందించదగ్గ విషయం.

– డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, భైంసా



భైంసా(ముధోల్): నిర్మల్‌కు చెందిన డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డికి భైంసా మండలం కామోల్ గ్రామానికి చెందిన అనసూయతో వివాహం జరిగింది. ఈ దంపతులకు శివప్రసాద్‌రెడ్డి, రఘునందన్‌రెడ్డి ఇద్దరు కుమారులు. మల్లికార్జున్‌రెడ్డి నిర్మల్‌లో విజయ నర్సింగ్‌హోంలో హోమియోపతి వైద్యుడిగా సేవలందిస్తున్నాడు. హైస్కూల్ చదువుల్లో ఉండగానే శివప్రసాద్‌రెడ్డి తండ్రిలాగే వైద్య సేవలందించాలని అనుకున్నాడు. తండ్రిని స్ఫూర్తిగా తీసుకుని చదువు కొనసాగించాడు. ఎంసెట్‌లో సీటు సాధించి వైద్యుడిగా సేవలు అందిస్తున్నాడు. రఘునందన్‌రెడ్డి సైతం తండ్రి, అన్నను స్ఫూర్తిగా తీసుకుని వైద్య విద్యను అభ్యసించాడు. ప్రస్తుతం ఆర్థోపెడిక్‌గా సేవలు అందిస్తున్నాడు.



వైద్యులనే భాగస్వాములుగా ఎంచుకుని..

భైంసాలో ఆదర్శ నర్సింగ్‌హోంలో సేవలు అందిస్తున్న డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి వైద్యవృత్తిలో ఉన్న శ్రీజను వివాహం చేసుకున్నాడు. శివప్రసాద్‌రెడ్డి భైంసాలో జనరల్ సర్జన్‌గా సేవలు అందిస్తున్నాడు. ఆయన సతీమణి శ్రీజ గైనకాలజిస్టుగా పనిచేస్తోంది. రఘునందన్‌రెడ్డి ఆర్థోపెడిక్ సేవలందిస్తుండగా ఆయన సతీమణి నళిని అనస్తీషియా వైద్యురాలిగా పనిచేస్తోంది. ఒకే కుటుంబంలో తండ్రి, ఇద్దరు కుమారులు, ఇద్దరు కోడళ్లు వైద్యవృత్తిలో కొనసాగుతున్నారు.

ప్రతీ వారం ఉచిత సేవలు..

డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి సతీమణి అనసూయ రొమ్ముక్యాన్సర్‌తో బాధపడేవారు. అనసూయకు గతంలో గురువారం శస్త్రచికిత్స జరిగింది. రొమ్ముక్యాన్సర్‌తో బాధపడుతున్న అనసూయను చూసి కుటుంబీకులు తీవ్ర ఆవేదనకు లోనయ్యేవారు. ఆపరేషన్ అయ్యాక పెద్ద కుమారుడు డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి ఆయన సతీమణి శ్రీజ ప్రతీ గురువారం ఉచిత సేవలు అందించాలని నిర్ణయించుకున్నారు. భైంసాలోని తమ నర్సింగ్‌హోంలో ప్రతీ గురువారం ఉచిత సేవలు అందిస్తున్నారు. ఇక తమ నర్సింగ్‌హోంకు వచ్చే క్యాన్సర్ బాధితులకు ఎలాంటి రుసుము తీసుకోకుండా వైద్యమందిస్తున్నారు. ఈ ప్రాంతంలో పలు వైద్య శిబిరాలు నిర్వహించి సేవలను విస్తరించారు. తక్కువ కాలంలోనే అందరికీ సేవలు అందిస్తూ ఈ కుటుంబం మెప్పు పొందుతోంది.





ఈ-లర్నింగ్‌పై శిక్షణ ఇస్తున్న జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణరెడ్డి, పాల్గొన్న జిల్లా అధికారులు

సత్వర సేవలకు ఈ-లర్నింగ్

మంచిర్యాలటౌన్: ప్రజలకు సత్వర సేవలు అందించడంతో పాటు, పారదర్శకతతో కూడిన సేవలను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ-లర్నింగ్ విధానంపై ఉమ్మడి జిల్లాలోని అధికారులకు శిక్షణను అందజేసింది. మారుతున్న కాలానికి అనుగుణంగా అధికారులకు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు, నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు వ్యూహరచన, సమస్యల పరిష్కారం, ఒత్తిడిని జయించడం తదితర 15 అంశాలపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ ట్రైనింగ్ పాలసీ కింద దేశంలోని ఆరు రాష్ట్రాలను ఈ శిక్షణకు ఎంపిక చేసింది. పైలెట్ ప్రాజెక్టు కింద తెలంగాణతో పాటు అస్సాం, హర్యానా, మహారాష్ట్ర, తమిళనాడు, వెస్ట్‌బెంగాల్ రాష్ట్రాలను ఎంపిక చేసి, ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగులందరికీ ఈ-లర్నింగ్‌పై శిక్షణ అందించారు. ఇందుకు ముందుగానే జిల్లా నుంచి ముగ్గురు అధికారులకు రాష్ట్రస్థాయిలో ఈ నెల 12, 13 తేదీల్లో శిక్షణ ఇచ్చారు. అనంతరం ఈ నెల 17 నుంచి విడతల వారీగా ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులకు శిక్షణ ఇస్తున్నారు.

• ఇకపై ప్రభుత్వశాఖల ద్వారా మెరుగైన సేవలు • మంచిర్యాలలో 350 మందికి శిక్షణ

15 అంశాలపై..

ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలకు సత్వర సేవలను అందించేందుకు అంశాల్లో శిక్షణ అందజేశారు. లక్ష్య నిర్దేశం, పర్సనల్ ఆర్గనైజింగ్ వ్యాల్యూస్, సమయపాలన, ఒత్తిడిని జయించడం, నాయకత్వం, బృందం ఏర్పాటు, ప్రాబ్లం సాల్వేషన్, డిసిజన్ మేకింగ్, కమ్యూనికేషన్, కాంప్లెక్స్ మేనేజ్‌మెంట్, ఎమోషన్ ఇంటిలిజెన్స్, పర్సనల్, ప్రొఫెషనల్ ఎఫిక్టివ్‌నెస్, మోటివేషన్, రైట్ టూ ఇన్‌ఫర్మేషన్, ఆఫీస్ ప్రొసీజర్స్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ నిర్వహణ అంశాలపై శిక్షణ ఇచ్చారు.

శిక్షణలో మెలకువలు..

ఆధునికత, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రజలకు సత్వర సేవలను అందించేందుకు నేషనల్ ట్రైనింగ్ పాలసీ కింద ఈ-లర్నింగ్ ద్వారా 15 అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఇందులో వివిధ ప్రభుత్వ శాఖల అధిపతులు, ఉద్యోగులు అనుసరించాల్సిన విధానం తదితర అంశాలున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవలి కాలంలో టెక్నాలజీని ఎక్కువగా ఉపయోగిస్తున్నాయి. అన్ని ప్రాంతాల్లో టెక్నాలజీ ద్వారా, ఇతరత్రా సేవలను ప్రజలకు చేరవేసేందుకు పలు కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నాయి. ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు అందించే సేవల్లో పారదర్శకత కోసం, వేగాన్ని పెంచేందుకు ఈ లర్నింగ్ శిక్షణ ఉపయోగపడుతుంది. సత్వర సేవలు, మారుతున్న టెక్నాలజీ నేపథ్యంలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు వ్యూహరచన, ఉద్యోగులకు విధుల్లో ఏర్పడే సమస్యలకు పరిష్కారం, ఒత్తిడిని జయించడం, అధికారి ఏర్పాటు చేసుకున్న బృందాన్ని ఉత్తేజ పరిచేలా శిక్షణలో మెలకువలు నేర్పించారు. ఆయా శాఖలకు సంబంధించిన లావాదేవీల నిర్వహణ వంటి అంశాలను నేర్పించిన అనంతరం శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆన్‌లైన్‌లో అవగాహన పెంచుకునేందుకు ఒక యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌ను సైతం కేటాయించారు.

అన్ని మండలాల అధికారులకు..

మంచిర్యాల జిల్లాలో మొదట 300ల మంది అధికారులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినా ఆ తర్వాత మరో 50 మందిని శిక్షణకు ఎంపిక చేశారు. అన్ని మండలాల్లోని ముఖ్యమైన అధికారులతో పాటు, డీఆర్వోలు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంఈవోలు, ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పలు శాఖల్లోని ద్వితీయశ్రేణి అధికారులకు శిక్షణను అందించారు. వీరు మండల పరిధిలోని సంబంధిత శాఖల్లో పనిచేస్తున్న మిగిలిన ఉద్యోగులకు రెండు రోజుల పాటు ఈ-లర్నింగ్‌పై శిక్షణ ఇవ్వనున్నారు.

అధికారులకు ఉపయోగకరం..



ఈ-లర్నింగ్ విధానం ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగులకు, అధికారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీనివల్ల ఉద్యోగులు ప్రజలకు సత్వర సేవలను అందిస్తారు. పారదర్శకంగా పనిచేసేందుకు వీలుంటుంది. 15 అంశాలపై ఇచ్చిన శిక్షణలో ఉద్యోగులు విధుల్లో చేపట్టాల్సిన అంశాలపై మంచి పట్టు లభిస్తుంది. ఈ-లర్నింగ్ శిక్షణ ప్రతి ఉద్యోగికి అందించేలా జిల్లాలోని 350 మందికి శిక్షణ ఇచ్చాం.

– సత్యనారాయణరెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి

శిక్షణలో మెలకువలు నేర్పించాం



ప్రస్తుతం ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి ఈ-లర్నింగ్ విధానంపై తప్పనిసరిగా అవగాహన ఉండాలి. జిల్లాలోని ముగ్గురికి రాష్ట్ర స్థాయిలో ఈ-లర్నింగ్ విధానంపై శిక్షణ ఇచ్చారు. అందులో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న నేను ఇక్కడ జిల్లాలోని అధికారులకు 17వ తేదీ నుంచి శిక్షణ ఇచ్చాం.

– సునిల్, మంచిర్యాల ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్

సద్వినియోగం చేసుకోవాలి



హైదరాబాద్‌లో జిల్లా నుంచి ఈ-లెర్నింగ్‌పై శిక్షణ తీసుకుని, మన జిల్లాలోని ఉద్యోగులకు ఇవ్వడం జరిగింది. ఉద్యోగుల నుంచి ఈ-లెర్నింగ్ శిక్షణకు మంచి స్పందన లభించింది. 15 అంశాల్లో శిక్షణ పొందిన ఉద్యోగుల పనితీరు మరింత మెరుగుపడేందుకు అవకాశం లభించింది.

– భూమయ్య, స్కూల్ అసిస్టెంట్, ఆకెనపల్లి, బెల్లంపల్లి

టెక్నాలజీ అవసరం తప్పనిసరి..



టెక్నాలజీతో పరుగులు పెట్టే కాలంలో ఉన్నాం. ప్రస్తుతం అందరికీ టెక్నాలజీతో పాటు, ఉద్యోగ విధుల్లో మెలకువలను నేర్చుకోవడం అవసరమే. ఈ-లెర్నింగ్ విధానం వల్ల టెక్నాలజీ విషయంతో పాటు, మరో 12 అంశాల్లో ఇచ్చిన శిక్షణ అందరికీ ఉపయోగకరంగా ఉంది.

– అనిత, డిప్యూటీ డీఎంహెచ్‌వో

మరింత బాధ్యత పెరిగింది



నిత్యం విధుల్లో అలసిపోయే ఉద్యోగులకు, నూతన పద్ధతులు, టెక్నాలజీపై అవగాహన పెంచుకునేందుకు సమయం ఉండదు. ప్రభుత్వం ఈ-లర్నింగ్ విధానంలో 15 అంశాలపై ఇచ్చిన శిక్షణతో ఉద్యోగుల్లో మరింత బాధ్యత పెరిగింది. విధులను నిర్వర్తించడంలో మెలకువలను నేర్చుకునేందుకు అవకాశం లభించింది.

– ప్రత్యూష, ఏఎంవీఐ, మంచిర్యాల

అందరికీ అవసరమే..



వ్యవసాయశాఖలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రస్తుతం ఈ-వ్యవసాయం వంటి అంశాలు, కొత్తగా వచ్చే పద్ధతులను నేర్చుకునేందుకు, తెలుసుకునేందుకు టెక్నాలజీ అవసరం ఎంతో ఉంది. ఈ-లర్నింగ్‌లో టెక్నాలజీకి సంబంధించిన అంశాలే కాకుండా, ఉద్యోగులు చేయాల్సిన విధులు, నేర్చుకోవాల్సిన పలు అంశాలను పొందుపర్చడం వల్ల చాలా ఉపయోగకరంగా ఉంది. ఇవి ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి అవసరమే.

– వీరయ్య, ఏడీఏ, మంచిర్యాల

పనితీరు మెరుగుపడుతుంది



ఈ-లర్నింగ్ విధానంలో ఇచ్చిన శిక్షణలో ఉద్యోగుల్లో ఒత్తిడిని జయించేందుకు, స్కిల్స్ డెవలప్‌మెంట్ చేసుకునేందుకు, కిందిస్థాయి ఉద్యోగులతో ఏవిధంగా పనిచేయించుకోవాలనే అంశాలపై మంచి అవగాహన లభించింది. దీంతో అధికారులు, ఉద్యోగుల పనితీరు మెరుగుపడుతుంది.

– జి. వీరన్న, బెల్లంపల్లి ఆర్డీవో



చెన్నూర్‌లో వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహిస్తున్న రంజిత్, రాజబాబు



జేడీ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న రంజిత్

మనోధైర్యం నూరిపోస్తూ..

• ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత వ్యక్తిత్వ వికాస తరగతులు

• విద్యార్థులు మనో ధైర్యంతో పరీక్షలు రాయడమే వారి లక్ష్యం

• జిల్లా వ్యాప్తంగా తరగతులు..

వాళ్లు హీరోలు కావాలనుకోలేదు.. వెనకుండి హీరోలను నడిపించాలనుకున్నారు. అందుకు పేద ఆణిముత్యాలుండే సర్కారు బడులను ఎంచుకున్నారు. విద్యార్థులకు ఉచితంగా వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహిస్తూ వారిలో మనోధైర్యం నూరిపోస్తున్నారు. 'మాకు ఏం రాదు.. మేం పేదవాళ్లం' అని నిరుత్సాహపడే వారిని ప్రోత్సహిస్తూ 'మేం హీరోలం.. మేం తలచుకుంటే ఏదైనా సాధిస్తాం' అనేలా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపుతున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు పదును పెడుతున్న ఆ యువ కెరటాలపై 'సాక్షి' కథనం..

చెన్నూర్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏదైనా చేయాలనే సంకల్పంతో ముందడుగేశారు పెగుడ రంజిత్, రాంటెంకి రాజబాబు. నిరుపేద కుటుంబాలకు చెందిన ఇద్దరు మిత్రుల లక్ష్యం ఒక్కటైంది. తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చేందుకు వారు బీఈడీ పూర్తి చేశారు. ఉద్యోగం కోసం పోటీపరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఖాళీ సమయంలో నిరుపేద విద్యార్థులకు సేవ చేయాలనే సంకల్పంతో హైదరాబాద్‌లోని 'ఇంపాక్ట్ ఫౌండేషన్'లో వ్యక్తిత్వ వికాసం శిక్షణ కేంద్రంలో చేరారు. శిక్షణ పూర్తి చేసి సర్టిఫికెట్లను పొందారు. అనంతరం 'రే ఆఫ్ నాలెడ్జ్ మోటివేషనల్ క్యాంప్స్' ఆర్కేఎంసీ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది జూలై నుంచి జిల్లా వ్యాప్తంగా ఉచితంగా వ్యక్తిత్వ వికాసం తరగతులను ఏర్పాటు చేసి ప్రశంసలు అందుకుంటున్నారు.

పేద కుటుంబం నుంచి..

చెన్నూర్ మండలం కమ్మరిపల్లి గ్రామానికి చెందిన పెగుడ గట్టయ్య, లక్ష్మీ కుమారుడు రంజిత్, కోటపల్లి మండలం అలుగామ గ్రామానికి చెందిన రాంటెంకి పెద్దరాజం, మల్లక్క దంపతుల కుమారుడు రాంటెంకి రాజబాబు ఇరువురు పేదరికంతోనే చదువులు పూర్తి చేశారు. రంజిత్ తండ్రి గట్టయ్య చిన్నప్పుడే మృతి చెందాడు. తల్లి లక్ష్మీ అన్నీ తానై చదివించింది. రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబాలకు చెందిన రంజిత్, రాజబాపు మంచిర్యాలలో డిగ్రీ చదువుతున్నప్పుడు స్నేహితులయ్యారు. ఆసమయంలోనే విద్యార్థులకు ఏదైనా చేయాలని సంకల్పించుకుని ముందడుగేశారు.

వ్యక్తిత్వ వికాసం..



హైదరాబాద్ ఇంపాక్ట్ ఫౌండేషన్‌లో రాంటెంకి రాజబాబు

ప్రయివేటు విద్యాసంస్థలు వేల రూపాయలు వెచ్చించి ర్యాంకుల కోసం తమ పాఠశాల విద్యార్థులకు మోటివేషనల్ క్లాసులు నిర్వహిస్తున్నాయి. ఈనేపథ్యంలో ప్రభుత్వ విద్యార్థుల సంగతేంటని రంజిత్, రాజబాబు ఆలోచించారు. ఆ ఆలోచన వారిని నిద్రపోనివ్వలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి వారిని అన్ని రంగాల్లో రాణించేలా చేయాలని రంజిత్, రాజబాబు సంకల్పించుకున్నారు. ఇందుకోసం వ్యక్తిత్వ వికాస తరగతుల ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటి వరకు చెన్నూర్, కోటపల్లి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. వార్షిక పరీక్షల నాటికి జిల్లా వ్యాప్తంగా ఉచిత తరగతులు నిర్వహించనున్నట్లు రంజిత్, రాజబాబు పేర్కొంటున్నారు.

మా ఇద్దరి లక్ష్యం ఒక్కటే...



మేం నిరుపేద కుటుంబాల్లో నుంచి వచ్చాం. పేద విద్యార్థులు పడే కష్టాలు మాకు తెలుసు. గవర్నమెంట్ పాఠశాలల విద్యార్థుల్లో మనో వికాసాన్ని నింపడమే మా ఇద్దరి లక్ష్యం. ఎలాంటి రుసుము లేకుండా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వ్యక్తిత్వ వికాస తరగతులను నిర్వహిస్తున్నాం. ఉద్యోగం వచ్చినా.. మా కార్యక్రమాలను కొనసాగిస్తాం. ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వచ్చే నెల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సెషన్స్ ప్రారంభమవుతున్నాయి. సెషన్స్‌కు హాజరవుతూనే జిల్లాలో ఉచిత తరగతులు నిర్వహిస్తాం.

– పెగుడ రంజిత్, రాంటెంకి రాజబాబు, ఆర్కేఎంసీ ఫౌండేషన్ రూపకర్తలు